సూర్య
www.suryaa.com
17వ వసంతంలోకి
గ్రేటర్ హైదరాబాద్
శనివారం 25 నవంబర్ 2023 : పేజీలు 17

# అభివృద్ధి చేసి చూపించాం

## సనత్ నగర్ ఎమ్మెల్యే అభ్యర్థి, మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్



సనత్‌నగర్, మేజర్‌న్యూస్: అభివృద్ధి అంటే ఎలా ఉంటుందో తొమ్మిదిన్నర సంవత్సరాలలో చేసి చూపించామని సనత్ నగర్ ఎమ్మెల్యే అభ్యర్థి, మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ తెలిపారు. శుక్రవారం బన్సీలాల్ పేట డివిజన్ లోని ముస్లిం వక్ఫ్ బోర్డ్, సెంట్రల్ వ్యూ అపార్ట్‌మెంట్, బోయిగూడా, సున్నం బట్టీ, ఫ్లోరా హోటల్, కెటిఆర్ పార్క్ ప్రాంతాలలో నామినేటెడ్ ఎమ్మెల్యే స్టీఫెన్ సన్‌తో కలిసి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ప్రచారం సందర్భంగా మంత్రికి శాలువాలు, పూలమాలలతో సత్కరించి మంగళహారతులు పట్టి ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 50 సంవత్సరాలలో జరగని అభివృద్ధి తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత ముఖ్యమంత్రి కేసీఆర్ మిగతా 2లో

# ఎల్బీనగర్‌లో త్రిముఖ పోరు..!

- పోటాపోటీగా ప్రచారం
- జోరుగా ప్రధాన పార్టీల సభలు, సమావేశాలు, ర్యాలీలు, సమ్మేళనాలు
- కాంగ్రెస్, బీజేపీ, బీఆర్ఎస్ పార్టీల మధ్య ట్రయాంగిల్ ఫైట్
- ప్రచారంలో దూసుకుపోతున్న అభ్యర్థులు

హయత్ నగర్, మేజర్ న్యూస్: ఎల్బీనగర్ లో ఎన్నికల వాతావ రణం హీటెక్కింది. ఆయా పార్టీల నుంచి బలమైన అభ్యర్థులు ఉండడంతో ఇక్కడ ట్రయాంగిల్ ఫైట్ నెలకొన్నది. గెలుపే లక్ష్యంగా కాంగ్రెస్, బీజేపీ, బీఆర్ఎస్ పార్టీల నాయకులు ప్రచారంలో దూసుకుపోతున్నారు. ఆయా పార్టీల మ్యానిఫెస్టోలతో ప్రజల్లోకి వెళ్లి ఓట్లను అభ్యర్థిస్తున్నారు. కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారెంటీలు, బీజేపీ బీసీ క్యాండెట్ సీఎం, బీఆర్ఎస్ సంక్షేమమే లక్ష్యంగా చేసుకుని వెలువరించిన మ్యానిఫెస్టోతో ప్రచారం కొనసాగిస్తున్నారు. జోరుగా సభలు, సమావేశాలు, ర్యాలీలు, సమ్మేళనాలతో అభ్యర్థులు బిజీబీజీ అవుతున్నారు. పగలు ప్రచారంలో బీజీగా ఉన్నా, రాతళ్లు ప్రణాళికలు వేసుకుంటూ ముందుకు సాగుతున్నారు. పోలింగ్కు కేవలం వారం రోజుల సమయం ఉండగా, ప్రచారంలో వేగం పెంచారు. **జోరుగా ప్రచారం..** కాంగ్రెస్, బీజేపీ, బీఆర్ ఎస్ పార్టీల అభ్యర్థులు మధు యాష్కీ గౌడ్, సామ రంగారెడ్డి, దేవిరెడ్డి సుధీర్ రెడ్డి ప్రచారంలో దూసుకుపోతున్నారు. ఇప్పటికే నియోజకవర్గ కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారు. అభ్యర్థులంతా ఉన్న సమయాన్ని ఉపయోగించుకుంటూ ప్రచారాన్ని ముమ్మరం చేశారు. ఇప్పటికే నియోజకవర్గంలో ఓమారు ప్రచారం పూర్తి చేశారు. మిగతా 2లో

# ఆశీర్వదించండి మరింత అభివృద్ధి

## కాంగ్రెస్ మాటలు నమ్మి మోసపోవద్దు : ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు



కూకట్ పల్లి మేజర్ న్యూస్, ప్రజలు ఆశీర్వదించండి మరింత అభివృఎద్ధి చేస్తా... గతంలో చేసిన అభివృఎద్ధి పనులను మర్చిపోవద్దని.. రానున్న ఎన్నికల్లో మీ ఆశీర్వాదంతో గెలిస్తే నియోజక వర్గాన్ని మరింత అభివృఎద్ధి చేస్తానని కూకట్ పల్లి నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి మాధవరం కృఎష్ణారావు పేర్కొన్నారు. శుక్రవారం కూకట్ పల్లి బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి మాధవరం కృఎష్ణారావు, కార్పొరేటర్ పగుడాల శిరీష బాబురావు కలిసి బాలాజీ నగర్ డివిజన్లోని ప్రజా ఆశీర్వాద ర్యాలీలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మిగతా 2లో

## ప్రజలను ఓటు అడిగే హక్కు బిజెపికి మాత్రమే ఉంది

### బీజేపీ అభ్యర్థి కూన శ్రీశైలం గౌడ్



జీడిమెట్ల మేజర్ న్యూస్ : సంక్షేమ కార్యక్రమాలతో ప్రధాని నరేంద్ర మోడీ దేశాన్ని అభివృఎద్ధి పథంలో తీసుకెళ్తున్నారని, ప్రజలను ఓటు అడిగే హక్కు బిజెపికి మాత్రమే ఉందని బీజేపీ అభ్యర్థి కూన శ్రీశైలం గౌడ్ అన్నారు. శుక్రవారం జగద్గిరిగుట్ట డివిజన్ పరిధిలోని బీరప్ప నగర్, ముగ్ధుమ్ నగర్, పొలాలబస్తీ, రింగ్ బస్తీ, శ్రీనివాస్ నగర్, భగత్ సింగ్ మార్గ్, సీసల బస్తీ కుత్బుల్లాపూర్ బీజేపీ అభ్యర్థి కూన శ్రీశైలం గౌడ్ ఎన్నికల ప్రచారం చేపట్టారు. బీజేపీ ప్రచారానికి పెద్ద ఎత్తున ప్రజలు విచ్చేసి, కూన శ్రీశైలం గౌడ్ కి మద్దతుగా నిలిచారు. ఈ సందర్భంగా కూన శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ బీఆర్ఎస్ ఎమ్మెల్యే చేసిన కబ్జా స్థలాలను స్వాధీన పరుచుకొని, ఆ స్థలాలను పేదలకు పంచుతానని అన్నారు. కుత్బుల్లాపూర్‌లో బిఆర్ఎస్ మిగతా 2లో

## ప్రజలు కాంగ్రెస్ వైపు చూస్తున్నారు

### కాంగ్రెస్ అభ్యర్థి జగదీశ్వర్ గౌడ్



శేరిలింగంపల్లి, మేజర్ న్యూస్ : భారీ వర్షం సైతం లెక్క చేయకుండా యువకులు, మహిళలు శేరిలింగంపల్లి కాంగ్రెస్ అభ్యర్థి జగదీశ్వర్ గౌడ్ కి మద్దతుగా నిలబడ్డారు. కాంగ్రెస్ పార్టీకి సంఘీభావం తెలిపారు. భారీ వర్షంలోనూ జగదీశ్వర్ గౌడ్ ప్రచారం నిర్వహించారు. ఇందులో భాగంగానే లింగంపల్లి డివిజన్ లోని పాపిరెడ్డి కాలనీలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో భారీ ఎత్తున బిఆర్ఎస్, బిజెపి పార్టీల నుండి కాంగ్రెస్ పార్టీలోకి చేరారు. ఈ సందర్భంగా భారీ వర్షం కురుస్తున్నప్పటికీ ప్రజలు జగదీశ్వర్ గౌడ్ ని కలవడానికి ఉత్సాహం చూపారు. ఈ సందర్భంగా జగదీశ్వర్ గౌడ్ మాట్లాడుతూ.. బి.ఆర్.ఎస్ ప్రభుత్వానికి నూకలు చెల్లాయని, ప్రజలు కాంగ్రెస్ పార్టీ వైపు చూస్తున్నారని తెలిపారు. శేరిలింగంపల్లిలో కాంగ్రెస్ గెలువు స్పష్టమైందని, మెజారిటీ కోసమే తమ ప్రయత్నమని తెలిపారు. ప్రజలు తనపై చూపిస్తున్న ఈ ప్రేమకు ఎల్లప్పుడు కృఎతజ్ఞుడై ఉంటానని, ఏ సమస్య వచ్చిన తోడుగా ఉండి పరిష్కరిస్తానని తెలిపారు.

# మైనార్టీల సంక్షేమంకు కాంగ్రెస్ కట్టుబడి ఉంది

సనత్‌నగర్, మేజర్‌న్యూస్ : మైనారిటీల సంక్షేమం కోసం కాంగ్రెస్ కట్టుబడి ఉందని పలువురు వక్తలు అన్నారు. సనత్ నగర్ నియోజకవర్గం అల్లావుద్దీన్ కోఠిలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో సభ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా.. మహారాష్ట్ర మాజీ మంత్రి బాబా సిద్ధికి, కర్ణాటక ఎంపీ సయ్యద్ నశీర్ హుస్సేన్, బీహార్ ఎమ్మెల్యే షకీల్ అహ్మద్ హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. వక్ఫ్ భూములకు రక్షణ కల్పిస్తామని చెప్పారు. గతంలో మైనారిటీలకు రిజర్వేషన్లు కల్పించిన ఘనత కూడా కాంగ్రెస్ పార్టీదేనని వారు అన్నారు. మైనారిటీల కోసం అనేక పథకాలను తెచ్చింది కూడా కాంగ్రెస్ పార్టీ మాత్రమేనని తెలిపారు. బీఆర్ఎస్, ఎంఐఎంకు ఓటేస్తే బీజేపీకి ఓటేసినట్లేనని పేర్కొన్నారు. సనత్ నగర్ నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ కోటా నీలిమ గారు మాట్లాడుతూ.. కాంగ్రెస్ అభ్యర్థులకు మద్దతుగా నిలవాలని కోట నీలిమ మైనారిటీ సోదరులను కోరారు. లౌకిక పార్టీకి మద్దతు ఇవ్వాలని కోరారు. దేశంలో ముస్లింల రక్షణకు పాటుపడేది కూడా ఒక్క కాంగ్రెస్ మాత్రమేనని అన్నారు. అందుకోసం కాంగ్రెస్ కు అండగా నిలవాలని, తద్వారా ప్రజాస్వామ్యాన్ని కాపాడాలని కోరారు. పదేళ్ల పాటు అధికారమిచ్చిన పార్టీ ఏం చేయలేదని, కాంగ్రెస్ అధికారంలోకి రాగానే ఇచ్చిన ఆరు గ్యారంటీలను అమలు



చేస్తుందని కోట నీలిమ పేర్కొన్నారు. సమావేశం లో భారీ స్థాయిలో ముస్లిం మైనార్టీలు ఇతర నాయకులు పాల్గొన్నారు.

# ఆశీర్వదించండి మరింత అభివృద్ధి

**మొదటి పేజి తరువాయి :** గత 60 ఏళ్లుగా చేయలేని పనులు తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత చేసి చూపించామని తెలిపారు. ఇప్పుడు ఏదో వచ్చి అది చేస్తాం, ఇది చేస్తామంటే ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరని అన్నారు. కాంగ్రెస్ పాలించే రాష్ట్రాల్లో ఎక్కడైనా 2000 పింఛన్ ఇస్తున్నారా అని ప్రశ్నించారు. అలాగే 24 గంటలు విద్యుత్ ఇస్తున్నారా అని సవాల్ విసిరారు. ఎన్నో అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలతో ముఖ్యమంత్రి కేసీఆర్ తెలంగాణ రాష్ట్రాన్ని దేశంలోనే ప్రథమ స్థానంలో నిలబెట్టారని అని తెలిపారు. అందుకు నిదర్శనమే ఇటీవల జాతీయ స్థాయిలో తెలంగాణ రాష్ట్రానికి వస్తున్న పురస్కారాలు చూసి తెలుసుకోవాలని అన్నారు.. నేడు తెలంగాణ రాష్ట్రం దేశానికే అన్నం పెట్టే స్థితిలోకి చేరుకుందని , ఒకప్పుడు బీడు భూములతో .. ఎండిన చెరువులతో వలస ప్రజలతో తెలంగాణ రాష్ట్రం అల్లాడిపోయేదని అన్నారు. నేడు పచ్చని పంట పొలాలతో నిండుకుండల్లా చెరువులతో కళకళలాడుతున్న తెలంగాణను చూస్తున్నామని అన్నారు. బాలాజీ నగర్ డివిజన్లోని ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలతో ఈ పదేళ్ల కాలంలో ముందుకు వెళ్ళామని తెలిపారు. ఇందుకు నిదర్శనమే చెరువులు సుందరీకరణలో భాగంగా రంగదామును చెరువు అత్యద్భుతంగా తీర్చిదిద్దుకున్నామని అన్నారు. ఇంకా త్వరలోనే మిగతా పనులు కూడా పూర్తి చేసి అన్ని చెరువులను సుందరీకరణ చేస్తామని అన్నారు. మహిళలకు చిన్నారులకు ప్రత్యేకమైన పార్కులు గల్లీ గల్లీకి సిసి రోడ్లతో ఆదర్శ డివిజన్ గా మార్చబోతున్నామని అన్నారు. మళ్ళీ ఇదే అభివృద్ధి కొనసాగాలంటే ముఖ్యమంత్రిగా కేసీఆర్ నే ఉండాలని తనను కారు గుర్తుపై ఓటు వేసి అఖండ మెజార్టీతో గెలిపించాలని కోరారు .. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు ప్రభాకర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలను ఓటు అడిగే హక్కు బిజెపికి మాత్రమే ఉంది

**మొదటి పేజి తరువాయి :**

స్నేహితుల కబ్జాలకు అడ్డు అదుపు లేకుండా పోయిందని, తనను గెలిపిస్తే వాళ్ళ సంగతి తేలుస్తానని హెచ్చరించారు. కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం దేశంలో మూడు కోట్ల ఇల్లు కట్టించిందని, తెలంగాణకు రెండు లక్షల 40 వేల ఇల్లు మంజూరు చేసిందని అన్నారు. కానీ ఈ కెసిఆర్ ప్రభుత్వం ఇంతవరకు ఒక్క ఇల్లు కూడా పేదలకు పంచకుండా ఆ నిధులను కాళేశ్వరం కు దారి మళ్లించిందని అన్నారు. పేదలకు ఇండ్లు, రేషన్ కార్డులు పెన్షన్లు ఇండ్ల పట్టాలు ఇప్పిస్తామని, నిరుద్యోగులకు అండగా ఉంటామని అన్నారు. జగద్గిరిగుట్టకు బస్ డిపోతో పాటు జూనియర్ కాలేజ్ బస్తీ దావఖానలను తీసుకొస్తానని, బస్తీలలో మౌలిక సౌకర్యాలు కల్పన కృషి చేస్తానని తెలిపారు. ఈనెల 30 తేదీన జరిగే ఎన్నికల్లో కమలం పువ్వు గుర్తుకు ఓటేసి తనను ఎమ్మెల్యేగా గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు.

ఈ కార్యక్రమంలో బిజెపి ఓబీసీ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జెకె శేఖర్ యాదవ్, డివిజన్ అధ్యక్షులు పున్నారెడ్డి, నాయకులు మేకల సురేష్ రెడ్డి, అర్కల సుధా, మహేందర్, నరేష్ గౌడ్, వసుంధర, గండి రాజు యాదవ్, సిద్ధిరాంరెడ్డి, మధు, అరుణారెడ్డి, అరుణ్, శ్రవణ్, రాజమణి, గీత, పరశురామ్, ముప్పిడి రవి, స్థానిక బిజెపి, జనసేన నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున ప్రజలు పాల్గొన్నారు.

## ఉచిత ఆయుర్వేద వైద్య శిబిరానికి విశేష స్పందన



వెంగళరావునగర్, మేజర్‌న్యూస్: డివిజన్ పరిధిలోని ప్రభుత్వ ఆయుర్వేద ఆసుపత్రి ఆధ్వర్యంలో జీటీఎస్ కాలనీలోని టీఎస్ సీపీడీసీఎల్ బంజారాహిల్స్ సర్కిల్ సూపరింటెండింగ్ ఇంజనీర్ (ఎస్ఈ–ఆపరేషన్స్) కార్యాలయం ప్రాంగణంలో శుక్రవారం నిర్వహించిన ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది. ఈ శిబిరంలోదీర్ఘకాలిక వ్యాధులైన మధుమేహము, రక్తపోటు, పక్షవాతము, కీళ్లనొప్పులు తదితర సమస్యలతోపాటు అన్ని రకాల ఆరోగ్య సమస్యలకు అనుభవజ్ఞులైన వైద్యులచే పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు అందజేశారు. ఈ శిబిరంలో విద్యుత్ ఉద్యోగులు సుమారు వంద మందికి పైగా పాల్గొని వైద్య పరీక్షలు చేయించుకున్నారు. వీరికి అవసరమైన పరీక్షలు నిర్వహించి ఔషదాలను వైద్యులు అందజేశారు. టీఎస్ సీపీడీసీఎల్ ఎంప్లాయీస్1104 యూనియన్ అధ్యక్షులు సర్వేశ్వర్, ప్రముఖ సంఘసేవకులు ట్రాన్స్‌కో అధికారి కళ్లెం శ్రీనివాస్‌రెడ్డి సహకారంతో నిర్వహించిన ఈ శిబిరాన్ని బంజారాహిల్స్ సర్కిల్ ఎస్ఈ టి.చంద్రశేఖర్, డీఈ వేణుగోపాల్, పబ్లిక్ రిలేషన్స్ అధికారి జిలానీ, ఎస్ఏఓ చంద్రుడు తదితరులు సందర్శించి వైద్యుల సేవలను అభినందించారు. ప్రభుత్వ ఆయుర్వేద ఆసుపత్రి వైద్యులు డాక్టర్ పద్మావతి, డాక్టర్ దశరథ్, డాక్టర్, డాక్టర్ శోభారాణి, డాక్టర్ రమ్యశ్రీ, డాక్టర్ మాధవి, పలువురు హౌజ్ సర్జన్లతోపాటు ఆసుపత్రి సిబ్బంది పేరిందేవి తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మార్పీఎస్ మద్దతు బీజేపీకే

**- ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకుడు మందకృష్ణ మాదిగ**



హయత్ నగర్, మేజర్ న్యూస్: ఎమ్మార్పీఎస్ మద్దతు బీజేపీకి ప్రకటిస్తున్నట్లు ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకుడు మందకృష్ణ మాదిగ చెప్పారు. గురువారం రాత్రి బీజేపీ ఎల్బీనగర్ ఎమ్మెల్యే అభ్యర్థి సామ రంగారెడ్డికి మద్దతుగా హయత్ నగర్ డివిజన్ పరిధిలోని ధనుంజయ ఫంక్షన్ హాల్ లో స్థానిక కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. ఎస్సీ వర్గీకరణ త్వరలోనే చేస్తామని హామీ ఇచ్చిన, ప్రధానమంత్రి నరేంద్ర మోడీకి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. బీఆర్ ఎస్ ప్రభుత్వం పదేండ్లుగా దళితులను మోసం చేస్తూ ఉందని, దళిత ముఖ్యమంత్రిని చేస్తానన్న కేసీఆర్ తన క్యాబినెట్లో ఒక్క దళిత బిడ్డకు కూడా అవకాశం ఇవ్వలేదని గుర్తు చేశారు. దళితులకు మూడు ఎకరాలు ఇస్తానన్న కేసీఆర్, అనేకచోట్ల దళితులకు సంబంధించిన భూమిని అక్రమంగా లాక్కున్నారని ఆరోపించారు. స్వతంత్రం వచ్చి 75 ఏండ్లు గడిచినా ఇంత వరకు ఒక్క బీసీ, దళిత బిడ్డలకు ఏ ఒక పార్టీ సీఎం పదవి ఇవ్వలేదన్నారు. ఈ నెల 30న జరిగే ఎన్నికల్లో బీజేపీ సీఎంగా అభ్యర్థి ఒక బీసీ నాయకుడిని ప్రకటించడం నేను స్వాగతిస్తున్నానని, కావున బీసీ, దళిత అన్నదమ్ముల్లారా ఒకసారి బీజేపీ కమలం నువ్వు గుర్తుకు ఓటెయ్యాలని కోరారు.

# అభివృద్ధి చేసి చూపించాం

**మొదటి పేజి తరువాయి :**

నాయకత్వంలో జరిగిందని అన్నారు. సనత్ నగర్‌లో నా కంటే ముందు గెలిచి ముఖ్యమంత్రి, కేంద్ర మంత్రులుగా ఉండి కూడా ప్రజల సమస్యలను పరిష్కరించలేక పోయారని విమర్శించారు. తాను నిరంతరం ప్రజల మధ్యనే ఉంటూ వారి అవసరాలను తెలుసుకొని అందుకు అనుగుణంగా అభివృద్ధి పనులు చేపట్టినట్లు వివరించారు. 2014 కు ముందు ఎంతో అధ్వాన్నంగా ఉన్న రోడ్లను ఎంతో అభివృద్ధి చేశామని, డ్రైనేజీ వ్యవస్థను మెరుగుపరిచి నిరంతరం రోడ్లపై ప్రవహించే మురుగునీటి సమస్యను పరిష్కరించామని చెప్పారు. ప్రజలు సమస్యలను తన దృష్టికి తీసుకొచ్చిన వెంటనే పరిష్కారానికి చర్యలు తీసుకుంటున్నట్లు వివరించారు. అదేవిధంగా కాలనీలలో పార్కుల నిర్మాణం, ఓపెన్ జిమ్ లను ఏర్పాటు చేసి ప్రజలకు అందుబాటులోకి తెచ్చినట్లు చెప్పారు. బస్తీ, కాలనీ అనే తేడా లేకుండా అన్ని రకాల అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నట్లు చెప్పారు. అదేవిధంగా వృద్ధులు, వితంతువులకు పెన్షన్ లను, కళ్యాణ లక్ష్మి, షాదీముబారక్‌ల క్రింద పేదింటి ఆడపడుచు పెండ్లికి ఒక లక్ష 116 రూపాయలు చొప్పున ఆర్థిక సహాయాన్ని అందిస్తున్న విషయాన్ని గుర్తు చేశారు. సొంత ఇల్లు లేని పేదలకు దేశంలో ఎక్కడా లేని విధంగా అన్ని సౌకర్యాలతో కూడిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను నిర్మించి ఉచితంగా ఇస్తున్నట్లు తెలిపారు. తన వ్యక్తిగతంగా కూడా నియోజకవర్గ ప్రజలకు ఎప్పుడు ఏ అవసరం వచ్చినా తాను అండగా నిలబడుతున్న విషయం అందరికీ తెలిసిందేనని అన్నారు. ఇక ముందు కూడా ఉంటానని హామీ ఇచ్చారు. అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు కొనసాగేందుకు కారు గుర్తుపై ఓటేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. మళ్లీ బిఆర్ఎస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత 400 రూపాయలకు గ్యాస్ సిలెండర్, 15 లక్షల రూపాయల వరకు ఉచిత వైద్యం, రేషన్ ద్వారా సన్న బియ్యం పంపిణీ, మరో లక్ష డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల నిర్మాణం చేపట్టడం జరుగుతుందని వివరించారు. మంత్రి వెంట కార్పొరేటర్ కుర్మ హేమలత, పద్మారావు నగర్ టిఆర్ఎస్ ఇంచార్జి గుర్రం పవన్ కుమార్ గౌడ్, బన్సీలాల్ పేట డివిజన్ అధ్యక్షుడు వెంకటేషన్ రాజు, నాయకులు శ్రీకాంత్ రెడ్డి, ఏసూరి మహేష్, శ్రీనివాస్, అబ్బాస్, రజాక్, కుమార్ యాదవ్, వెంకట్, నర్సింగ రావు, లంక రాజు తదితరులు పాల్గొన్నారు.

# ఎల్బీనగర్‌లో త్రిముఖ పోరు..!

**మొదటి పేజి తరువాయి :**

నియోజకవర్గంలోని ఆయా డివిజన్లలో ప్రచారాలను సింహభాగం పూర్తి చేసిన వారు కాలనీల్లో విరివిగా ప్రచారం చేపడుతున్నారు. షెడ్యూల్ ప్రకారం ప్రజలను కలవడంలో నిమగ్నమయ్యారు. ఏ ఒక్క అవకాశాన్ని చేజార్చుకోకుండా ప్రాధాన్యతగా తీసుకుంటూ ప్రచారాలను చేపడుతున్నారు.

**పగలు ప్రచారం.. రాత్రుళ్లు ప్రణాళికలు :** అసెంబ్లీ ఎన్నికల ఓటింగ్ కు మరో వారం రోజులే సమయం ఉండడంతో ప్రధాన పార్టీలైన కాంగ్రెస్, బీజేపీ, బీఆర్ ఎస్ అభ్యర్థులు సమయాన్ని వృథా చేసుకోవడం లేదు. పగలంతా ప్రచార సభలు, ర్యాలీలు, ఆత్మీయ సమ్మేళనాలు, సమావేశాలు అంటూ మునిగిపోతుండగా, రాత్రుళ్లు ఇండ్లకు, పార్టీ కార్యాలయాలకు చేరుకుని వ్యూహాలు, ప్రణాళికలను రచిస్తున్నారు. రాత్రుళ్లు ఒంటి గంట వరకు ముఖ్య నాయకులతో చర్చలు చేస్తూ కార్యచరణలో మునిగి తేలుతున్నారు. ప్రచారం తీరు, ప్రత్యర్థి పార్టీల విమర్శలను తిప్పికొట్టడం, ప్రత్యర్థుల ఎత్తులకు పైఎత్తులు ఎలా వేయాలన్న అంశాలపై ముఖ్యనేతలతో చర్చలు చేస్తున్నారు.



సికింద్రాబాద్ (మేజర్ న్యూస్):తార్నాక డివిజన్ లాలపేట్, వినోబానగర్, శ్రీ పురి కాలనీ,చంద్రబాబు నాయుడు నగర్ ప్రాంతాల్లో బిజెపి ఎమ్మెల్యే అభ్యర్థి మేకల సారంగా పాణి పాదయాత్ర చేపట్టారు. ఈ పాదయాత్రకు ప్రజల నుంచి అపూర్వ ఆదరణ లభించింది. సికింద్రాబాద్ లో ఈసారి బిజెపి అభ్యర్థి మేకల సారంగా పాణి నీ గెలిపించుకుని తీరుతామని ప్రజలు హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా బీజేపీ ఎమ్మెల్యే అభ్యర్థి మేకల సారంగా పాణి మాట్లాడుతూ.. సికింద్రాబాద్ ప్రజలు మార్పును కోరుకుంటున్నారని,ఈసారి సికింద్రాబాద్ లో బిజెపి జెండా ఎగురవేయడం ఖాయమని తెలిపారు.సికింద్రాబాద్ లో సమస్యలు పేరుకుపోయాయని,సిట్టింగ్ ఎమ్మెల్యే ప్రజా సమస్యలను పరిష్కరించడం లో విఫలం అయ్యాడని పేర్కొన్నారు.ఈకార్యక్రమంలో బీజేపీ నాయకులు రామ్ వర్మ, సుక్క గణేష్, తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తేనే పేదల బతుకుల్లో వెలుగులు

## కాంగ్రెస్ పార్టీ నాయకులు గోపాల్ ముదిరాజ్



కర్మన్ ఘాట్ ,మేజర్ న్యూస్ : కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గోపాల్ ముధిరాజ్, అనసూయ గౌడ్ ల ఆధ్వర్యంలో శుక్రవారం చంపాపేట్ డివిజన్ పరిధిలోని డిఫెన్స్ కాలనీ పార్క్ , లక్ష్మీ గణేష్ నగర్ పార్క్ , ప్రెస్ కాలనీ పార్క్ , సాయిరాం నగర్ పార్క్ లో మార్నింగ్ వాక్ చేస్తూ ఎన్నికల ప్రచారంలో భాగంగా మార్నింగ్ వాకర్స్ మరియూ కాలనీ సభ్యులకు కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి మధు యాష్కీ గౌడ్ ను గెలిపించాలి అని అభ్యర్థించారు.ఇంటింటికి తిరుగుతూ కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టో లో ప్రకటించిన ఆరు గ్యారెంటీలను వివరిస్తూ ముందుకు సాగారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు గోపాల్ ముదిరాజ్, అనసూయ గౌడ్ లు మాట్లాడుతూ ప్రజా వ్యతిరేక విధానాలకు పాల్పడుతున్న అధికార పార్టీకి స్వస్తి పలికే సమయం ఆసన్నమైందనీ అన్నారు .దళితుడిని ముఖ్యమంత్రి చేస్తాననడం, దళితులకు మూడెకరాల భూమి, పేదలకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు వంటి హామీలు ఇచ్చి విస్మరించిన సంగతి అందరికీ తెలుసు. 2004 నుంచి 2014 వరకు సాగిన కాంగ్రెస్ పాలనే బంగారమని, అధికార పార్టీ బంగారు తెలంగాణ పాలన బూటకమని తేలిపోయిందన్నారు. ఏకపక్షపాలనతో ఎల్బీనగర్ ప్రజలు విసుగెత్తిపోయారని, కాంగ్రెస్ పార్టీని బ్రహ్మాండమైన మెజారిటీతో గెలిపించాలని పట్టుదలగా ఉన్నారని ఆయన విశ్వాసం వ్యక్తం చేశారు. తిరిగి కాంగ్రెస్ పాలన వస్తేనే అభివృద్ధి జరుగుతుందనివ్యాఖ్యానించారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే రూ. 500కే గ్యాస్ సిలిండర్, పేదల ఇంటి నిర్మాణానికి రూ.5 లక్షల ఆర్థిక సహాయం, జాబ్ క్యాలెండర్ ప్రకారం ఉద్యోగ నోటిఫికేషన్లు, 18 ఏళ్లు నిండి చదువుకునే యువకులకు ఎలక్ట్రిక్ స్కూటి, రైతుబంధు సాలుకు రూ.15 వేలకు పెంపు, కౌలు రైతులకు కూడా వర్తింపు, రైతన్నలకు ఏకకాలంలో రూ.2 లక్షల రుణమాఫీ, సబ్సిడిపై సకాలంలో విత్తనాలు, ఎరువులు సరఫరా వంటి ఎన్నో ప్రయోజనాలు ప్రజలకు కలుగుతాయన్నారు.

# కారుకు వికాస్ మంచ్ ఫుల్ సపోర్ట్

- లాస్యనందితకు వికాస్ మంచ్ మద్దతు
- బీఆర్ఎస్‌కే ఓటేయాలని పిలుపు
- ఇతర పార్టీలకు తగిన శాస్తి తప్పదని వార్నింగ్



సికింద్రాబాద్ మేజర్ న్యూస్; కంటోన్మెంట్ విలీనం కోసం గళమెత్తిన వికాస్ మంచ్.. బీఆర్ఎస్ కు సంపూర్ణ మద్దతు ప్రకటించింది. కంటోన్మెంట్ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి లాస్యనందిత వెన్నంటి ఉంటామని వికాస్ మంచ్ సభ్యులు స్పష్టం చేశారు. బీఆర్ఎస్ ను గెలిపించుకుందాం, విలీనాన్ని సాధిద్దామంటూ నినదించారు. కంటోన్మెంట్ లో లాస్యనందితను గెలిపించుకోవడమే, దివంగత ఎమ్మెల్యే సాయన్నకు ఇచ్చే నిజమైన నివాళి అని వికాస్ మంచ్ సభ్యులు వెల్లడించారు. కంటోన్మెంట్ నియోజకవర్గంలో బీఆర్ఎస్ కు తప్ప ఇతర పార్టీలకు స్థానం లేదని తేల్చిచెప్పారు. ఈ కార్యక్రమంలో సంకె రవీందర్, ఏబుల్, ప్రభు గుప్తా, దేవేందర్ తదితరులు పాల్గొన్నారు. అంతకుముందు బీఆర్ఎస్ నాయకురాలు నివేదిత పుట్టినరోజు సందర్భంగా బీఆర్ఎస్ నేతలు, వికాస్ మంచ్ సభ్యులంతా ఆమెకు బర్త్ డే శుభాకాంక్షలు తెలిపారు.

## బిజెపి అభ్యర్థికి మద్దతుగా కార్పొరేటర్ చేతన హరీష్ ప్రచారం

ఉప్పల్ మేజర్ న్యూస్ : భారతీయ జనతా పార్టీ ఉప్పల్ నియోజకవర్గం బిజెపి ఎమ్మెల్యే అభ్యర్థి ఎన్ వి ఎస్ ఎస్ ప్రభాకర్ కి మద్దతుగా హబ్సిగూడ డివిజన్ కార్పొరేటర్ కక్కిరేణి చేతన హరీష్ డివిజన్లోని వెంకటరెడ్డి నగర్ వాసవి నగర్ లో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ ప్రతి ఒక్కరిని కలుస్తూ భారతీయ జనతా పార్టీ కమలం వువ్వు గుర్తుపై ఓటు వేసి ప్రభాకర్ ని భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు ఓటర్లు సానుకూలంగా స్పందిస్తే బిజెపి అభ్యర్థికే మా ఓటు వేసి గెలిపిస్తామని వారు తెలపారు ఈ కార్యక్రమంలో డివిజన్ నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## వనరులను సద్వినియోగం చేసుకోవడంలో ప్రభుత్వాలు విఫలం

### మహేశ్వరం, ఎల్బీనగర్ స్వతంత్ర అభ్యర్థి ఈసరి సూర్య ప్రకాష్



హిమాయత్నగర్, మేజర్ న్యూస్ : వనరులను సద్వినియోగం చేసుకోవడంలో ప్రభుత్వాలు విఫలం అవుతున్నాయని మహేశ్వరం, ఎల్బీనగర్ స్వతంత్ర అభ్యర్థి ఈసరి సూర్య ప్రకాష్ రెడ్డి అన్నారు. ఎటువంటి వనరులు లేని చిన్న చిన్న దేశాలు సైతం అభివృద్ధి చెందుతున్నా అన్ని వనరులు, టెక్నాలజీ ఉన్నా భారత దేశం అభివృద్ధి చెందడం లేదని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ మేరకు శుక్రవారం బషీర్ బాగ్ ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ... మహేశ్వరం నుంచి డోలి గుర్తు, ఎల్బీనగర్ నుంచి క్రేన్ గుర్తుతో బరిలో నిలుస్తున్నట్లు తెలిపారు. వృత్తిరీత్యా సివిల్ ఇంజనీర్ అయిన తాను ఎన్నో దేశాలు తిరిగానని, అక్కడ జరుగుతున్న అభివృద్ధిని దగ్గరగా గమనించానని అన్నారు. శక్తి వంతమైన వ్యవస్థ భారత్ లో ఉందని, దేశాన్ని ఎలా అభివృద్ధి చేయాలనే విషయంపై తాను లోతుగా పరిశోధించినట్లు తెలిపారు. తనను గెలిపిస్తే అభివృద్ధికి మారుపేరుగా నియోజకవర్గాన్ని తీర్చి దిద్దుతానని అన్నారు.

# ఎల్బీనగర్‌లో కాంగ్రెస్ గెలవబోతుంది

### -మీ కష్టాలు తీర్చే బాధ్యత నాది -కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి మధు యాష్కిగౌడ్



కర్మన్ ఘాట్, మేజర్ న్యూస్ :చంపాపేట డివిజన్లో సెంట్రింగ్ యూనియన్ కార్యాలయంలో జిట్ట సురేందర్ రెడ్డి , రవీందర్ గౌడ్ ఆధ్వర్యంలో సెంట్రింగ్ మేస్త్రి అసోసియేషన్ గౌరవ అధ్యక్షులు ఆంజనేయులు మరియు 50 మంది సభ్యులు కాంగ్రెస్ పార్టీలో చేరారు . వారిని కండువా కప్పి సాదరంగా ఆహ్వానించిన ఎల్బీనగర్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి మధు యాష్కీ గౌడ్.ఈ సందర్భంగా మధుయాష్కి గౌడ్ మాట్లాడుతూ భవన నిర్మాణ కార్మికుల సమస్యలు వర్ణనాతీతం అన్నారు. అందరికీ గూడు కట్టే మీకే గూడు లేకపోవడం బాధాకరమన్నారు.డబల్ బెడ్ రూమ్ అని చెప్పి కేవలం వాళ్ళ అనుచరులకు మాత్రమే ఇండ్లు ఇచ్చి, ప్రజలకు పంగనామాలు పెడుతున్నారు. ఎల్బీనగర్లో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగరబోతుంది. రానున్న కాంగ్రెస్ ప్రభుత్వంలో మీ కష్టాలను తీర్చే బాధ్యత నాది అని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ఇన్చార్జ్ జక్కిడి ప్రభాకర్ రెడ్డి , రాజశేఖర్ రెడ్డి,డివిజన్ ప్రెసిడెంట్ శ్రీపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## అన్ని వర్గాల మద్దతు కూడా కడుతున్న బిజెపి అభ్యర్థి ప్రభాకర్



ఉప్పల్ మేజర్ న్యూస్ :ఉప్పల్ నియోజకవర్గ బిజెపి అభ్యర్థి ఎన్ఎస్ఎస్ ప్రభాకర్ అన్ని వర్గాల మద్దతును కూడగాడుతూ తన ప్రచారాన్ని జోరు పెంచారు శుక్రవారం నాడుఉప్పల్ నియోజకవర్గం లోని సాయిబాబా కాలనీ, సాయి నగర్, పద్మారావు నగర్, వంపుగూడ, సాకేత్, తదితర కాలనీలలో ఉప్పల్ నియోజకవర్గ బిజెపి అభ్యర్థి డాక్టర్ ఎన్వీఎస్ఎస్ ప్రభాకర్ నాయకులు కార్యకర్తలతో కలిసి పాదయాత్ర చేశారు, ఈ సందర్భంగా ప్రభాకర్ మాట్లాడుతూ నిత్యం ప్రజల్లో ఉండే నాయకుడికే , ప్రజల గురించి అవగాహన ఉంటుందని, ప్రజల కష్ట సుఖాలు తెలుసుకుంటాడని, అటువంటి నాయకుడిని మీరు ఎన్నుకోవాలని ప్రభాకర్ పిలువునిచ్చారు. మౌలిక సదుపాయాలు విషయంలో ప్రస్తుతం అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, ,మహిళా భవన్, లు మంచినీటి మంచినీటి సరఫరా ట్యాంకులు ఇవన్నీ కూడా తాను ఉన్నప్పుడు చేసినవేనని ప్రస్తుతం ఉన్న కార్పొరేటర్ గాని ఎమ్మెల్యే గాని పట్టించుకున్న దాఖలు లేవని అన్నారు. కాంగ్రెస్ ,బిఆర్ఎస్ ఓటు వేస్తే అభివృద్ధి కుంటుపడుతుందని అన్నారు. మీరు అవకాశం ఇస్తే మీ అందరినీ నా గుండెల్లో పెట్టుకొని చూసుకుంటానని అన్నారు. నవంబర్ 30 వ తారీఖు నాడు జరిగే అసెంబ్లీ ఎన్నికల్లో కమలం వువ్వు గుర్తుకు ఓటు వేసి నన్ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ప్రజలను కోరారు.

## ఉప్పల్ బీఆర్ఎస్ అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డికి సంపూర్ణ మద్దతు తెలిపిన ముస్లిం మైనారిటీలు



ఉప్పల్ మేజర్ న్యూస్ : రామంతవూర్ జహంగీర్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ముస్లీం సోదరుల సమావేశంలో ఉప్పల్ బీఆర్ఎస్ అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి కి సంపూర్ణ మద్దతు తెలుపుతూ ఏకగ్రీవ తీర్మానం చేసిన రామంతవూర్ మసీదుల ముస్లీం సోదరులు.శుక్రవారం నాడు రామంతవూర్ జహంగీర్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ముస్లీం సోదరుల సమావేశంలో ఉప్పల్ బీఆర్ఎస్ అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి కి సంపూర్ణ మద్దతు తెలువుతూ ఏకగ్రీవ తీర్మానం చేసిన రామంతవూర్ మసీదుల ముస్లీం సోదరులు. తన దృష్టికి తీసుకొచ్చిన సమస్యలను తప్పకుండా పరిష్కరిస్తానని బండారి లక్ష్మారెడ్డి హామీ ఇచ్చారు. బి ఎల్ ఆర్ ట్రస్ట్ ద్వారా ఎన్నో పేద కుటుంబాలకు సేవ చేసిన బండారి లక్ష్మారెడ్డి కారు గుర్తుకు ఓటు వేసి, ఉప్పల్ నియోజకవర్గం నుండి భారీ మెజారిటీతో గెలిపించి అసెంబ్లీకి పంపిస్తాం అంటూ రామంతావూర్ ముస్లీం సోదరులు అందరూ కలిసి ఏకగ్రీవంగా తీర్మానం చేశారు. ఈ కార్యక్రమంలో కుతుబ్షాహీ, ఉస్మాన్ బిన్ అఫన్, రెహమానియ, మసీదుల కమిటీ సభ్యులు ఇక్రమ్ ఉద్దీన్, అశ్వక్ సహబ్, గౌస్ సహబ్ సర్వార్, ఫారుఖ్ భాయ్, జహంగీర్ ఖాన్, యూసఫ్ భాయ్, మస్తాన్, మజర్, హలీమా, నాగలక్ష్మి, మరియు బీఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

**IN THE COURT OF THE V ADDL. DISTRICT JUDGE: RANGA REDDY DISTRICT : AT: L.B NAGAR**
I.A..No. 220 of 2022
In
A.S. No. 1 of 2014
Between:
Smt.N.Aparna Reddy
....Petitioner/Appellant
And
Rudranki Rajappa and others
...Respondents/Respondents
To,
1. Akula Veeramani W/o Late Akula Chandra Mouli,
2. Akula Mallappa S/o Late Akula Chandra Mouli
3. Akula Shashikala W/o Veerappa D/o Late Akula Chandra Mouli,
4. Akula Shailamma W/o Basappa D/o Late Akula Chandra Mouli,
5. Akula Vijaya Laxmi W/o Chandu D/o Late Akula Chandra Mouli, All are R/o.H.No.1-43, Kandukur Village & Mandal, Ranga Reddy District.

Please take notice that the above mentioned Appeal and I.A.No. 220 of 2022 in A.S.No 1 of 2014 filed by the Petitioner/ Appellant against you, for seeking Legal heir of late Akula Chandra Mouli, and the matter is posted for your appearance on 05-12-2023 at 10-30 A.M. before the above said Court. Therefore you are directed to appear on the said date and time either in person or through authorized Advocate else the matter will be decided as per the material available on recode.
(BY ORDER OF THE COURT)
**D. Mohan Reddy** Advocate
H.No. 17-1-391/S/260, Singareni Colony, Saidabad, Hyderabad.

## కొల్లాపూర్‌లో ప్రశాంత్ కిశోర్‌లాంటి రాక్షసుల పాచికాలపట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి



**-సి.ఆర్. స్వరూపారాణి...**

సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ఃనేడు దేశం యావత్తు త్వరలో జరిగే కొల్లాపూర్ అసెంబ్లీ ఎన్నికలమీద ప్రత్యేక దృష్టిని కేంద్రీకరించారని, ఈ నియోజకవర్గంలో ప్రజాస్వామ్యాన్ని,ఓటు విలువను మంట గలిపేందుకు ప్రశాంత్ కిశోర్‌లాంటి రాక్షసుల పాచికాలపట్ల కొల్లాపూర్‌వాసులు అప్రమత్తంగా ఉండాలని,ఈ నియోజకవర్గంలో దళిత వర్గానికి చెందిన ఇండిపెండెంట్ అభ్యర్థి,నిరుద్యోగ యువతి బర్రెలక్కా అలియాస్ కర్నే శిరీషాను ఓడించేందుకు అధికార ప్రభుత్వ యంత్రాంగం లోపాయిగా కుట్రను పన్నేందుకు తగిన కసరత్తును చేస్తుందని,ఇక్కడి రాజకీయ నాయకుల కుట్ర,కుతంత్రాలకు అంతంపలికే సమయం బర్రెలక్కా ఎన్నికలబరిలోకి దిగడంతో ప్రారంభం అయిందని ఆమె చెప్పారు. ఎన్నికల రోజు రాష్ట్ర ప్రభుత్వ యంత్రాంగం పోలీసు బలగాలను తమకు అనుకూలంగా మార్చుకుని,పోలింగ్ బూత్‌లను తమకు అనుకూలంగా మార్చుకుని,ఓట్లను దండుకునేందుకు ప్రయత్నం చేసేందుకు కుట్ర పన్నుతుందని ఆమె ఆరోపించారు. ప్రశాంత్ కిశోర్‌లాంటి దుర్మార్గుడు తమ స్వార్థంకోసం,డబ్బుకోసం, రాష్ట్ర ప్రజలను ముప్పుతిప్పలకు గురిచేసి,రాష్ట్రాన్ని లూటీచేసిన సి.ఎం. కె.సి.ఆర్.కు మద్దతుగా ఆయనకు ఎన్నికల్లో అక్రమ మార్గంలో ఏవిధంగా గెలిచేందుకుకు తగిన సలహాలు ఇస్తున్నాడని,ఇతడి సలహాలవల్ల ఏమాత్రం బర్రెలక్కాకు కొల్లాపూర్‌లో జరిగే ఎన్నికల్లో అన్యాయం జరిగితే,పి.కె. కిశోర్‌కు,సి.ఎం.కె.సి.ఆర్.కు యావత్తు దేశ ప్రజలనుంచి తీవ్ర వ్యతిరేకతను చవిచూడవల్సి వస్తోందని ఆమె హెచ్చరించారు. బర్రెలక్కా పోరాటం ధర్మ మార్గంలో కొనసాగుతుందని,ఈ ధర్మ పోరాటంలో ఏవరైనా అన్యాయానికి పాల్పడితే,ప్రజల ఉసురు తగిలి,వారి కుటుంబాలు నామ రూపాలు లేకుండా పోతాయని ఆమె శాపనార్థాలు పెట్టారు. కొల్లాపూర్ నియోజకవర్గంలో జరుగుతున్నది అక్షరాల కురుక్షేత్ర యుద్ధంఅని, ఈ యుద్ధంలో ధర్మానికి–న్యాయానికి మధ్యే ప్రధానంగా పోటీ ఉంటుందని, ఈ పోటీలో గెలిచేది ధర్మమేనని ఆమె తేల్చిచెప్పారు. కొల్లాపూర్ ఎన్నికల ఫలితం అన్ని ప్రధాన పార్టీల్లో సునామిని సృష్టించడం ఖాయమని,వచ్చే ఎన్నికల్లో నీతి,నిజాయితీగల వ్యక్తులకే ఓటువేసి ప్రజలు పట్టం కడతారని ఆమె పేర్కొన్నారు. బర్రెలక్కామీద ఏమాత్ర చేయి చేసుకున్న దేశ ప్రజలందరు ఉప్పెనలా కదలివచ్చి,దుర్మార్గుల భరతం పడతారని,కొల్లాపూర్ ఎన్నికల ఫలితాలు అన్ని రాజకీయ పార్టీల నేతలకు తీవ్ర షాక్‌కు గురిచేయడం ఖాయమని ఆమె జోస్యం పలికారు. టి.ఆర్.ఎస్. ప్రభుత్వానికి చెంచాగిరి చేస్తున్న గోరంటి వెంకన్న,బిత్తిరి సత్తి,శివజ్యోతిలు కెసిఆర్‌వద్ద డబ్బులు దండుకుని,టి.ఆర్.ఎస్.ప్రభుత్వం గొప్పతనం గురించి చెక్క భజన చేస్తున్నారని,వీరిని తరిమికొట్టాలని ఆమె పిలుపునిచ్చారు.

## మసీదులో ప్రత్యేక ప్రార్థనలు పాల్గొన్న పరమేశ్వర్ రెడ్డి



ఉప్పల్ మేజర్ న్యూస్ : ఉప్పల్ లోని భరత్ నగర్ లో ఉన్న మజీద్ ఈ కుతుబ్ షాహీ మసీదులో జరుగుతున్న ప్రార్థనల్లో పాల్గొన్న ఉప్పల్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి పరమేశ్వర్ రెడ్డి. ఈ సందర్భంగా ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ అభ్యర్థి పరమేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ ముస్లింలు కాంగ్రెస్ పార్టీకి ఎల్లవేళలా వెన్నుదన్నుగా నిలిచారని, ముస్లిం మైనార్టీ సోదరులకు కాంగ్రెస్ పార్టీతో న్యాయం జరుగుతుందని ఆయన తెలిపారు అందుకోసమే కాంగ్రెస్ పార్టీ వారి కోసం ప్రత్యేకంగా ముస్లిం డిక్లరేషన్ ప్రవేశపెట్టిందని తెలిపారు రేపు 30వ తారీఖున జరిగే ఎన్నికల్లో తమందరు కాంగ్రెస్ పార్టీ చేయ గుర్తుపై ఓటు వేసి తనను భారీ మెజార్టీతో గెలిపించాలని వారిని కోరారు.

## బీజేపీ, కాంగ్రెస్ తోడుదొంగలు : కాలేరు వెంకటేశ్



అంబర్‌పేట, మేజర్‌న్యూస్ః బీజేపీ, కాంగ్రెస్ పార్టీలు తోడు దొంగలని, బీఆర్ఎస్‌తోనే అభివృద్ధి సాధ్యమని ఆ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కాలేరు వెంకటేశ్ అన్నారు. శుక్రవారం అంబర్ పేట బీఆర్ఎస్ ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్, కాచిగూడ లోని బాలప్ప బాడ, చెప్పల్ బజార్ మెయిన్ రోడ్, రాఘవేంద్ర స్వామి ఆలయం వీధి, ఎస్వీ హాస్పిటల్ లేన్ లో డివిజన్ ప్రెసిడెంట్ నేతృత్వంలో పెద్ద ఎత్తున ప్రజలు, కార్యకర్తలు పాల్గొన్న, ఎన్నికల ప్రచార పాద యాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా కాలేరు వెంకటేశ్ మాట్లాడుతూ సీఎం కేసీఆర్ పాలనలో అభివృద్ధి జరిగిందన్నారు. మరోసారి బీఆర్ఎస్ పార్టీని గెలిపించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. అంబర్‌పేటలో బీజేపీ, కాంగ్రెస్ పార్టీల మాయ మాటలను నమ్మొద్దన్నారు. బీఆర్ఎస్‌ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ప్రజలను కోరారు.

## బహుజన వాదమే తన వాదమంటు ప్రచారంలో దూసుకు పోతున్న డా. వీరభోగ వసంత రాయలు

**-యువతకు నైపుణ్య శిక్షణ - ప్రభుత్వ ఉద్యోగాలకు ఉచిత కోచింగ్ -ఉపాధి అవకాశాలు మెరుగు పరుస్తా**

**-సామాజిక సేవకున్ని గెలిపించండి : స్వతంత్ర అభ్యర్థి డా. వీర భోగ వసంత రాయలు**

వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃబహుజన వాదమే తన వాదమంటు ఎల్బీనగర్ నియోజకవర్గంలోని కాలనీలను చుట్టేస్తు ఎన్నికల ప్రచారంలో దూసుకు పోతున్నాడు స్వతంత్ర అభ్యర్థి సామాజిక కార్యకర్త డా. వీరబోగ వసంత రాయలు. సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తు సమాజ హితం కోసం నిరంతరం కృషి చేస్తున్న తనకు సేవకుడిగా ఎల్బీనగర్ ప్రజలకు మరిన్ని సేవలు అందించేందుకు అవకాశాలు కల్పించాలని ఆయన కోరుతున్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా గురువారం ఆయన ఎల్బీనగర్‌లో పారిశుద్య కార్మికులను కలిసి నిత్యంకాలనీలను పరిశుభ్రంగా ఉంచుతూ ప్రజల ఆరోగ్యాలను కాపాడుతున్న పారిశుద్య కార్మికులు నిజమైన దేవుళ్లు అంటు వారికి పాదాభివందనం చేశారు. సామాజిక సేవకున్ని బడుగుల బిడ్డను తన కుట్టు మిషన్ గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. బడుగుత బలహీనవార్గాల ఆశాజ్యోతిగా ఎల్లపుడు ప్రజాసేవకై నేటి యువతకు ఆదర్శంగా, భావి తరాలకు దారి చూపే వ్యక్తిగా ఉంటానని తనకు మద్దతు ప్రకటించి గెలిపించాలన్నారు. నియోజకవర్గంలో ఇండ్లు లేని అర్హులైన ప్రతి ఒక్కరికి ఇండ్లు వచ్చే విధంగా, యువతకు నైపుణ్య శిక్షణ, ప్రభుత్వ ఉద్యోగాలకు ఉచిత కోచింగ్ అందిస్తానని, యువతకు ఉపాధి అవకాశాలు కల్పిస్తనని ఆయన హామీ ఇచ్చారు. నిరంతరం



కాలనీల పరిశుభ్రతలో ఉండే పారిశుద్య కార్మికులకు ఇళ్ల పట్టాలు, ఉచిత కరెంటు, వారి పిల్లలకు బంగారు భవిష్యత్తు అందే విధంగా చూస్తానని హామీ ఇచ్చారు. నియోకవర్గంలోని కాలనీల వాసుల నుంచి తనకు మంచి స్పందన వస్తుందని ప్రజల ఆశీర్వాదంతో తన గెలుపు ఖాయమని ఈ సందర్భంగా డా. వీర బోగ వసంత రాయలు ధీమా వ్యక్తం చేశారు.

## మహేశ్వరం నియోజకవర్గంలో మంత్రి సబితారెడ్డి విజయాన్ని ఎవరూ ఆపలేరు-మహ్మద్ సమీరుద్దీన్



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ఃమహేశ్వరం నియోజకవర్గంనుంచి రాష్ట్ర మంత్రి పి. సబితారెడ్డి విజయంను ఏ శక్తులు ఆపరేరని,సి.ఎం. కె.సి.ఆర్. అన్ని వర్గాల ప్రజలకు సముచిత న్యాయం చేకూర్చడంవల్ల,త్వరలో జరిగే అసెంబ్లీ ఎన్నికల్లో మహేశ్వరంలో బి.ఆర్.ఎస్. పార్టీ తరపున ఎన్నికల్లో పోటీ చేస్తున్న పి. సబితారెడ్డి ఘన విజయం సాధించడం తథ్యమని బి.ఆర్.ఎస్. రాష్ట్ర మైనార్టీ సెల్ సీనియర్ నేత మహ్మద్ సమీరుద్దీన్ జోస్యం పలికారు. శుక్రవారం నగరంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మహ్మద్ సమీరుద్దీన్ మాట్లాడుతూ మహేశ్వరంను ఆదర్శవంతమైన నియోజకవర్గంలో తీర్చిదిద్దిన ఘనత సబితారెడ్డిదేనని,ఇక్కడి నియోజకవర్గం ప్రజలుసైతం ఆమె నాయకత్వాన్ని బలపరుస్తున్నారని,కుల,మతాలకు అతీతంగా అన్ని వర్గాల ప్రజల సమస్యలను తీర్చడంతో,ఈ నియోజకవర్గం ఆదర్శవంతంగా రూపుదిద్దుకుందని ఆయన చెప్పారు. సి.ఎం.కె.సి.ఆర్. ముస్లీం మైనార్టీల సంక్షేమానికి ఏనలేని సేవలు అందిస్తున్నారని,ఈసారి జరిగే ఎన్నికల్లో ముస్లీం మైనార్టీలుసైతం బి.ఆర్.ఎస్.పార్టీ గుర్తు అయిన కారు గుర్తుకు ఓటువేసి గెలిపించాలని ఆయన కోరారు.

భోలక్‌పూర్ డివిజన్‌లో కాంగ్రెస్ పార్టీ ప్రచారం చేసింది.ముస్లీం మైనార్టీలకు అండగా కాంగ్రెస్ నిరంతరం పనిచేస్తుందని ముషీరాబాద్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ఎం.అంజన్‌కుమార్ యాదవ్ పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ శ్రేణులుభోలక్ పూర్,ముషీరాబాద్‌లో ప్రచారంచేసారు.కట్టమైసమ్మ,గాంధీనగర్, భోలక్‌పూర్,సగర్‌తాల్ హాస్పటల్, ఫిష్ మార్కెట్, రాంగనగర్ క్రాస్‌రోడ్స్‌లోప్రచారం చేసారు. –ముషీరాబాద్,మేజర్‌న్యూస్



## కాంగ్రెస్ ప్రభుత్వం రాగానే ఆరు గ్యారంటీలు అమలు





ఖైరతాబాద్ మేజర్ న్యూస్ : ఖైరతాబాద్ నియోజకవర్గంలోని బాలాపూర్ బస్తీ, రామకృష్ణ నగర్, ఆజం బహదూర్ నగర్ లో స్థానిక ఓటర్లను కలిసి తెలంగాణ ప్రత్యేక రాష్ట్రంగా ఏర్పడిన తర్వాత,తెలంగాణ రాష్ట్రంలో కేసీఆర్ కుటుంబ పాలన కొనసాగుతుందని, కాళేశ్వరం ప్రాజెక్టులో కేసీఆర్ రూ.లక్ష కోట్ల అవినీతికి పాల్పడ్డారని ఆరోపించారు. తెలంగాణ రాష్ట్రాన్ని కేసీఆర్ నుంచి విముక్తి చేస్తామని, రాష్ట్రంలో బీఆర్ఎస్, కేంద్రంలో బీజేపీని కూకటివేళ్లతో పెకిలించడమే కాంగ్రెస్ లక్ష్యమని అన్నారు అందుకే కాంగ్రెస్ కి ఓటు వేసి ఖైరతాబాద్ నియోజకవర్గం ఎమ్మెల్యేగా గెలిపించాలని, తన తండ్రి పిజెఆర్ గారి లాగా అందరికీ ఒక కుటుంబ సభ్యురాలుగా అందరికీ ఎల్లవేళలా అందుబాటులో ఉండి సేవ చేస్తానని సంక్షేమ పథకాలు అమలు అయ్యేలా చూస్తానని ఖైరతాబాద్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పి విజయ రెడ్డి తెలియజేశారు నేను కార్పొరేటర్ గా ఉన్నప్పుడే రామకృష్ణ నగర్ బస్తీ వాసులకు పట్టాలు ఇప్పించడం జరిగిందని , కమ్యూనిటీ హాల్ తో పాటు ఇతర సౌకర్యాలు ఏర్పాటు చేయడం జరిగిందని ఎర్రమంజిల్ కోటర్స్ అనుకొని ఉన్నటువంటి ఇండ్లను గతంలో బి ఆర్ఎస్ ప్రభుత్వమే 58 జీవో కిందా రెగ్యులర్ చేసినప్పటికీని బి ఆర్ఎస్ ప్రభుత్వమే అర్ధరాత్రి వచ్చి సామాన్లు బయట వేసి పోలీసుల పహారా తో ఇండ్లను కూల్చి వేయడం జరిగింది, ఇండ్లు రెగ్యులరైజ్ వాళ్లే చేస్తారు ,ఇండ్లలో ఉన్న వారిని రోడ్డుపై వేసి ఇల్లు వాళ్లే కులుస్తారు కాంగ్రెస్ ప్రభుత్వం వస్తే 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్ ఇస్తామని, 200 యూనిట్ల వరకు కరెంటు ఉచితంగా ఇస్తామనిఇండ్లు లేని పేద ప్రజలందరికీ రాజీవ్ గృహకల్ప ద్వారా ఇండ్లు నిర్మిస్తామని,ఎల్లవేళలా మీకు అందుబాటులో ఉండే నాయకులు కావాలా లేక ఎలక్షన్ ల ముందు వచ్చి పోయే నాయకులు కావాలా ఆలోచించాలని, ఎన్నికలు వచ్చాయని ఓట్ల కోసం, మరొకసారి ప్రజలను మోసం చేయడానికి దానం నాగేందర్,బిజెపి వాళ్లు వస్తున్నారు అని వాళ్ల నుంచి ప్రజలు జాగ్రత్తగా ఉండి ఈ విషయాన్ని గమనించి వారికి బుద్ధి చెప్పాలని, పేదలందరికీ కాంగ్రెస్ హాయంలోనే న్యాయం జరిగిందని, విజయ రెడ్డి గుర్తు చేశారు. కార్యక్రమంలో ఖైరతాబాద్ నియోజకవర్గంలోని మాజీ కార్పొరేటర్లు , పలు డివిజన్ల అధ్యక్షులు ,యూత్ కాంగ్రెస్ నాయకులు, ఎన్ ఎస్ యు ఐ నాయకులు కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తలు, బస్తీ వాసులు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# శేరిలింగంపల్లిలో గెలిచి గులాబీ జెండా ఎగురవేస్తాం

## మూడోసారి ఎమ్మెల్యేగా గాంధీని అఖండ మెజారిటీతో గెలిపించుకుంటాం... కార్పొరేటర్ వెంకటేష్ గౌడ్



కూకట్ పల్లి మేజర్ న్యూస్ : శేరిలింగంపల్లి బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి ఆరేకపూడి గాంధీని వచ్చే అసెంబ్లీ ఎన్నికలలో భారీ మెజారిటీతో గెలిపించాలని డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ అన్నారు. శుక్రవారం ఆరేకపూడి గాంధీ సతీమణి శ్యామల దేవితో కలిసి డివిజన్ పరిధిలోని విజయ నగర్ కాలనీ, ఆల్విన్ కాలనీ ఫేస్ 2 కాలనీలలో పాదయాత్ర చేస్తూ ఇంటింటికి వెళ్లి కాలనీ వాసులను ఆప్యాయంగా పలకరిస్తూ కారు గుర్తుకే ఓటు వేయాలని ప్రచారం చేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ రాబోయే ఎన్నికలో బీఆర్ఎస్ పార్టీ విజయమే లక్ష్యంగా ముందుకు వెళుతున్నాం అని అన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో రాష్ట్రంలోని పేదలకు అందుతున్న ప్రభుత్వ సంక్షేమ పథకాలే బీఆర్ఎస్ పార్టీకి శ్రీరామ రక్ష అని తెలియచేసారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఈ తొమ్మిది ఏండ్లలో చేసిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించి ఓట్లు అడుగుతున్నట్లు తెలిపారు. పాదయాత్ర చేస్తూ ఎక్కడికి వెళ్లినా ప్రజలు ఆప్యాయంగా స్వాగతం పలుకుతున్నారని సంతోషం వ్యక్తం చేశారు. సీఎం కేసీఆర్ అమలు చేసిన ఎన్నో సంక్షేమ పథకాలు, అభివృద్ధి పనులను ప్రజలు మరిచిపోలేదని అన్నారు. ఎవరింటికి వెళ్లిన ఆసరా పెన్షన్, కల్యాణ లక్ష్మీ వంటి వాటి గురించే మాట్లాడుతున్నారని అన్నారు. మనందరం బీఆర్ఎస్ పార్టీ విజయం కోసం సమిష్టిగా పనిచేసి గాంధీకి హ్యాట్రిక్ విజయాన్ని అందించాలని కోరారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, మహిళా నాయకురాళ్లు, అనుబంధ మరియు బస్తి కమిటీ సభ్యులు, పార్టీ శ్రేణులు, బస్తి వాసులు, బీఆర్ఎస్ పార్టీ అభిమానులు పాల్గొన్నారు.

# ఉప్పల్ లారీ ఓనర్స్ అసోసియేషన్ సమావేశంలో పాల్గొన్న బండారి లక్ష్మారెడ్డి, రాగిడి

ఉప్పల్ మేజర్ న్యూస్ : ఉప్పల్ లారీ ఓనర్స్ అసోసియేషన్ వారు ఏర్పాటుచేసిన సమావేశం శ్రీకాంత్ గౌడ్ అధ్యక్షతన నిర్వహించినారు ఈ కార్యక్రమనికి ముఖ్య అతిథులుగా ఉప్పల్ నియోజకవర్గం బి ఆర్ ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి , తెలంగాణ రాష్ట్ర బి ఆర్ ఎస్ సీనియర్ నాయకులు రాగిడి లక్ష్మారెడ్డి ఉప్పల్ లారీ ఓనర్స్ అసోసియేషన్ అధ్యక్షులు ప్రతాపరెడ్డి ప్రధాన కార్యదర్శి బాలకిషన్ నాయక్, పసుల ప్రభాకర్ రెడ్డి, గంధం నాగేష్, బాబు యాదవ్, బాలరాజు యాదవ్ పాల్గొన్నారు. సమావేశాన్ని ఉద్దేశించి బండారి లక్ష్మారెడ్డి రాగిడి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ ఉప్పల్ లారీ ఓనర్స్ అసోసియేషన్ వారి మద్దతు కోరడం జరిగింది అందుకుగాను లారీ ఓనర్స్ అసోసియేషన్ సభ్యులు ఏకగ్రీవంగా తీర్మానం చేసి బండారి లక్ష్మారెడ్డి కి తమ సంపూర్ణ మద్దతు తెలియజేశారు. అనంతరం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో బండారి లక్ష్మారెడ్డి నీ, రాగిడిని ఘనంగా సత్కరించడం జరిగింది. లారీ ఓనర్స్ అసోసియేషన్ వారి మద్దతు పట్ల బండారి లక్ష్మారెడ్డి హర్షం వ్యక్తం చేస్తూ నవంబర్ 30 వ తారీఖున



ప్రతి ఒక్కరు తమ యొక్క ఓటు హక్కును వినియోగించుకొని మన గుర్తు కారు గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉప్పల్ లారీ అసోసియేషన్ సభ్యులు టిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రకాష్ జవదేకర్, పవన్ కళ్యాణ్‌లను కలిసిన షేక్ షాజహాన్



హైదరాబాద్, మేజర్ న్యూస్: కేంద్ర మాజీ మంత్రి ప్రకాష్ జవదేకర్, ప్రముఖ సినీ నటుడు జనసేన అధినేత పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ లను బిజెపి మైనారిటీ రాష్ట్ర నాయకులు షేక్షాహాన్ కలిశారు. హైదరాబాదులో జరిగిన సమావేశంలో షేక్ షాజహాన్ వారిద్దరిని కలిసి భారతీయ జనతా పార్టీ జనసేన పార్టీలు సంయుక్తంగా పోటీ చేస్తున్న విషయమై ఆయన వారితో చర్చించారు. ఉమ్మడి అభ్యర్థులను గెలిపించేందుకు తాను ప్రచారంలో పాల్గొంటున్నట్లు వారికి వివరించారు. ఈ సందర్భంగా ఇరువురి నేతలు పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ ప్రకాష్ జగదేకర్ లు బిజెపి మైనార్టీ సెల్ నాయకులు షేక్ షాజహాన్ ను అభినందించారు. కార్యక్రమంలో మేడ్చల్ అర్బన్ జిల్లా బిజెపి అధ్యక్షుడు పి హరీష్ రెడ్డి, నారాయణపేట జిల్లా ఇన్చార్జ్ మాధవరం కాంతారావు, బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు ,మాజీ కార్పొరేటర్ కృష్ణ గౌడ్, మాజీ కౌన్సిలర్ శంకర్ రెడ్డి తదితరులు ఉన్నారు.

# హిందూ ధర్మాన్ని ముందుకు తీసుకుపోవడంలో అయ్యప్ప స్వాములు ముఖ్య పాత్ర పోషిస్తున్నారు

## -హిందూ ధర్మ రక్షకుడు, బీజేపీ రాష్ట్ర స్థాయి నాయకుడు డాక్టర్ చికోటి ప్రవీణ్

హైదరాబాద్, మేజర్ న్యూస్; హిందూ ధర్మాన్ని ముందుకు తీసుకుపోవడంలో అయ్యప్ప స్వాములు, అయ్యప్ప స్వామి వారి భక్తులు ముఖ్య పాత్ర పోషిస్తున్నారని హిందూ ధర్మ రక్షకుడు, బీజేపీ రాష్ట్ర స్థాయి నాయకుడు డాక్టర్ చికోటి ప్రవీణ్ అన్నారు. ప్రస్తుత కాలంలో హిందువులపై దాడులు, ఆలయాలపై దాడులు పెరిగిపోయాయని ఆవేదన వ్యక్తంచేశారు. హిందూ దేవతలను కించపరిచే విధంగా మాట్లాడుతున్నారని మండిపడ్డారు. హిందువులు, హిందూ దేవతలు, ఆలయాలపై దాడులు, కించపర్చే వారికి పూజల ద్వారా సమాధానం చెప్పాలని సూచించారు. హిందూ ధర్మ పరిరక్షణకు ప్రతీ ఒక్క హిందువు పాటుపడాలని కోరారు. ఓపిక ఉన్నంత వరకు హిందువులు శాంతిమూర్తులని..ఓపిక నశిస్తే మాత్రం ఊరుకోమని హెచ్చరించారు. హిందూ దేవతలు దగ్గర కూడా ఆయుధాలు ఉన్నాయని గుర్తు చేశారు. అయ్యప్ప స్వామి వారిపై గతంలో చేసిన అనుచిత వ్యాఖ్యలను ఖండించామన్నారు. అలాంటి వారు చరిత్ర హీనులగా మిగిలిపోతారని ఆగ్రహం వ్యక్తం చేశారు. హిందువులపై దాడులు చేసినా.. హిందూ దేవతలను కించపరిచే విధంగా మాట్లాడినా ..హిందు వులం దరూ ఐకమత్యంతో ఎదుర్కొవాలని కోరారు. తాను ధర్మ పరిరక్షణ అనే ఫౌండేషన్ ను మొదలు పెట్టానని హిందు వులకు ఎలాంటి సాయం కావాలన్నా..గో రక్షణ విషయంలో ఎలాంటి సాయం కావాలన్నా తనను సంప్రదించాలని హిందూ ధర్మ పరిరక్షకుడు, బీజేపీ రాష్ట్ర స్థాయి నాయకుడు డాక్టర్ చికోటి ప్రవీణ్ సూచించారు. మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అల్వాల్ లో కరీంనగర్ వేణుగోపాల్ పుత్రుడు కన్నెస్వామి సాత్విక మణికంఠ నిర్వహించిన అయ్యప్ప స్వామి మహా పడిపూజ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ధర్మ పరిరక్షకుడు, బీజేపీ రాష్ట్ర స్థాయి నాయకుడు డాక్టర్ చికోటి ప్రవీణ్ పాల్గొన్నారు.



# మహీంద్రా యూనివర్శిటీలో 'మహీంద్రా స్పోర్ట్స్ ఫీల్డ్' ప్రారంభం

## భారత్‌లో 'ఎఫ్ఐఎఫ్ఏ క్వాలిటీ' సర్టిఫికెట్ పిచ్‌ను కలిగిన మొదటి విశ్వవిద్యాలయం



హైదరాబాద్, మేజర్ న్యూస్: మహీంద్రా విశ్వవిద్యాలయంలో అత్యాధునిక 'మహీంద్రా స్పోర్ట్స్ ఫీల్డ్'ను మహీంద్రా విశ్వవిద్యాలయం చాన్సలర్ ఆనంద్ మహీంద్రా ప్రారంభించారు. 'ఎఫ్ఐఎఫ్ఏ క్వాలిటీ' సర్టిఫైడ్ పిచ్ను కలిగి ఉన్న మొదటి విశ్వవిద్యాలయం ఇది. రెండు జట్ల మధ్య స్నేహపూర్వక ఫుట్బాల్ మ్యాచ్ను కూడా ప్రారంభించారు. మహీంద్రా విశ్వవిద్యాలయం బోర్డ్ ఆఫ్ మేనేజ్మెంట్ సభ్యులు సీపీ గుర్నానీ, వైస్ చాన్సలర్ డాక్టర్ యాజులు మెదురీ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆనంద్ మహీంద్రా మాట్లాడుతూ విద్యార్థుల ఆల్ రౌండ్ డెవలప్మెంట్ కోసం ఎక్స్ట్రా కరిక్యులర్ యాక్టివిటీస్లో పాల్గొనాలన్నారు. విద్యార్థులకు ప్రపంచ స్థాయి సౌకర్యాలను అందించడంలో యూనివర్శిటీ నిబద్ధతకు నిదర్శనమన్నారు.

# ఎమ్మెల్యేగా మాధవరం కృష్ణారావును ఆశీర్వదించి మరోసారి గెలిపించండి : ఎమ్మెల్యే సతీమణి లక్ష్మీబాయి



కూకట్ పల్లి మేజర్ న్యూస్, కూకట్ పల్లి నియోజకవర్గం మరింత అభివృద్ధి జరగాలంటే మరోసారి ఎమ్మెల్యేగా కృష్ణారావును ఆశీర్వదించి భారీ మెజార్టీతో గెలిపించాలని స్థానిక ఎమ్మెల్యే అభ్యర్థి మాధవరం కృష్ణారావు సతీమణి లక్ష్మీబాయి ప్రజలను విజ్ఞప్తి చేశారు. శుక్రవారం కూకట్ పల్లి బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి మాధవరం కృష్ణారావుకి మద్దతుగా మూసాపేట్ డివిజన్ లో వారి సతీమణి లక్ష్మీబాయి ఇంటింటికి తిరుగుతూ మాధవరం కృష్ణారావు చేసిన అభివృద్ధి బిఆర్ఎస్ పార్టీ సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు .ఈ కార్యక్రమంలో మాజీ కార్పోరేటర్ తూము శ్రావణ్ కుమార్ , మాజీ కౌన్సిలర్ సి.హెచ్.సత్యనారాయణ, డివిజన్ అధ్యక్షులు అంబటి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు .

# స్మశాన వాటిక అభివృద్ధికి ఎదురవుతున్న సమస్యలను త్వరలో పరిష్కరిస్తా

## - మాగంటి గోపీనాథ్



రహ్మత్‌నగర్ , మేజర్ న్యూస్.. డివిజన్ పరిధిలోని హెచ్ఎఫ్‌నగర్‌లో ఉన్న మైనార్టీ స్మశాన వాటిక అభివృద్ధికి ఎదురవుతున్న సమస్యలకు త్వరలో పరిష్కారాం లభించేవిధంగా కృషి చేస్తానని జూబ్లీహిల్స్ నియోజకవర్గం శాసనసభ్యులు, రాబోవు ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీచేస్తున్న మాగంటి గోపీనాథ్ స్థానిక మైనార్టీ సోదరులకు హామీ ఇచ్చారు. సమితీ సభ్యుల విజ్ఞప్తి మేరకు మాగంటి గోపీనాథ్ శుక్రవారం స్మశాన వాటికను సందర్శించి వారు ఎదుర్కొంటున్న సమస్యలపై చర్చించారు. వెనుకాల ఉన్న కాళీ స్థలం ఉపయోగించకోవడానికి అవకాశం కల్పిస్తే కొంత సౌలభంగా ఉంటుందని కమిటీ సభ్యులు , స్థానిక ముస్లీం సోదరులు మాగంటి దృషి కి తీసుకవచ్చారు. ఎన్నికల అనంతరం ప్రభుత్వంతో చర్చించి సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇస్తు కారు గుర్తుపై ఓటు వేసి మూడో సారి ఎమ్మెల్యేగా అవకాశం ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో నేతలు నజీర్, లియాకత్అలీ, అప్పుఖాన్, బషీర్, హబీబ్ఆలం, జహీర్ తదితరులు పాల్గొన్నారు.

# బాబుకు బెయిల్ రావడంతో మొక్కులు తీర్చుకున్న జానీ

- చంద్రబాబును అక్రమంగా జైల్‌లో పెట్టారు
- ధర్మం బాబు వైపే ఉంది
- ఆంధ్రప్రదేశ్‌లో వచ్చేది తెలుగుదేశం ప్రభుత్వం
- పెన్మత్స జానకిరామరాజు (గరగపర్రు జానీ)



హైదరాబాద్, మేజర్ న్యూస్: తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు బెయిల్ రావాలని మొక్కులు తీర్చుకున్నారు పెన్మత్స జానకి రామరాజు (గరగపర్రు జానీ) నారా చంద్రబాబునాయుడు పై ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం పెట్టిన అక్రమ కేసులపై బెయిల్ రావాలని మొక్కులు మొక్కుకున్నారు. ద్వారక తిరుమల వెళ్లి తల నీలాలు, సమర్పించు కుంటమని మొక్కు కున్న హైదరాబాద్ వాసులు,పెనుమత్స. జానకి రామరాజు (గరగపర్రు జానీ)సరిపల్లి.ప్రసాద్ నడేమంపల్లి, వెంకట సత్య సూర్య నారాయణ రాజు ( కోక్ కోల బాల) పృఎథ్విరాజ్ /ఉండి శ్రీను నవంబర్ 2వ తేదీన బయలుదేరి భద్రాచలం మీదుగా శ్రీరాముల వారిని దర్శనం చేసుకొని తరువాత జంగారెడ్డిగూడెం లో గల శ్రీ మద్ది ఆంజనేయస్వామి వారిని దర్శనం చేసుకొని తరువాత అన్నవరం శ్రీ సత్యనరాయణస్వామి వారిని కూడా దర్శనం చేసుకొనీ చటుకునవెనక్కితిరిగి శ్రీ తలువులమ్మ వారిని కూడా దర్శనం చేసుకొని మరల వాడపల్లి శ్రీ వేంకేశ్వరస్వామిని కూడా దర్శనమ్ చేసుకొనిఅటు మీదుగా ద్వారక తిరుమల చేరుకొని తల నీలాలు సమర్పణ కానిచ్చి స్వామి ఆలయ దర్శనం చేసుకొని అటు మీదుగా విజయవాడ శ్రీ కనకదుర్గా అమ్మవారిని దర్శించుకుని ముక్కులు తీర్చుకున్నారు. ఈ సందర్భంగా పెన్మత్స జానకి రామరాజు మాట్లాడుతూ నారా చంద్రబాబు నాయుడు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా పనిచేసి పంచ స్థాయిలోనే పరిపాలన అధ్యక్షతన



గుర్తింపు పొందిన నేత అన్నారు. పనిచేసే ప్రజా హృాఎదయ నేత నారా చంద్రబాబు నాయుడుపై అక్రమంగా కేసులు నమోదు చేసి అరెస్టు చేసి జైలుకు పంపడం దురదృాఎష్టకరమన్నారు భవిష్యత్తులో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రజల నుండి తగిన శాస్తి ఎదుర్కొక తప్పదు అన్నారు.

# కారు గుర్తుకు ఓటు వేసి బిఆర్ఎస్ పార్టీని గెలిపించాలి : ఎమ్మెల్యే కేపీ వివేకానంద

జీడిమెట్ల మేజర్ న్యూస్ : పేదల అభివృాఎద్ధికి సీఎం కేసీఆర్ ఇచ్చిన హామీలను నెరవేర్చడమే కాకుండా అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి పేద ప్రజల అభివృాఎద్ధికి బాటలు వేయడం జరుగుతుందని మరోసారి కారు గుర్తుకు ఓటు వేసి బిఆర్ఎస్ పార్టీని గెలిపించాలని ఎమ్మెల్యే కేపీ వివేకానంద కోరారు. శుక్రవారం కొంపల్లి మున్సిపాలిటీలోని 11వ వార్డ్ గార్డెన్ సొసైటీలో, 16వ వార్డ్ కౌన్సిలర్ చింతల రవీందర్ యాదవ్ ఆధ్వర్యంలో గంగస్థాన్ నందు నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో ఎమ్మెల్యే కేపీ వివేకానంద పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వతంత్ర భారతంలో 75 ఏళ్లలో జాతీయ పార్టీలు చేయలేని అభివృాఎద్ధిని సీఎం కేసీఆర్ తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తొమ్మిదిన్నరెళ్లలో చేసి చూపించాడన్నారు. అభివృాఎద్ధిలో భాగంగానే గడిచిన తొమ్మిదినరేళ్లలో కుత్బుల్లాపూర్ కోట్లాది రూపాయల నిధులతో అభివృాఎద్ధి పనులు, సంక్షేమ



కార్యక్రమాలు చేపట్టామన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడక ముందు మన ప్రాంతాలు ఎట్లుండే, ఇప్పుడు ఎట్లున్నవి అనేది ప్రజలు గమనించి నవంబర్ 30న జరిగే ఎన్నికల్లో అభివృాఎద్ధిని కోరుకునే ప్రతి ఒక్కరు మూడవ నెంబర్ పై ఓటు వేసి ముచ్చటగా మూడవ సారి భారీ మెజార్టీతో హ్యాట్రిక్ విజయాన్ని అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కొంపల్లి మున్సిపల్ చైర్మన్ సన్న శ్రీశైలం యాదవ్, సీనియర్ నాయకులు బూర్గుబావి హనుమంతరావు, కొంపల్లి మున్సిపాలిటీ ఎన్నికల ఇంచార్జ్ దూదిమెట్ల సోమేష్ యాదవ్, మున్సిపల్ కౌన్సిలర్లు, మాజీ ప్రజా ప్రతినిధులు, నాయకులు, బిఆర్ఎస్ కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# గులాబీ జెండా నిరుపేదలకు అండ

## డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్





నిజాంపేట్ మేజర్ న్యూస్ : పేదల జీవితాల్లో బీఆర్ఎస్ పార్టీ వెలుగులు నింపిందని, సీఎం కేసీఆర్ అమలుచేస్తున్న పథకాలు దేశానికే ఆదర్శంగా ఉన్నాయని డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్ పేర్కొన్నారు. శుక్రవారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి ఎమ్మెల్యే కేపీ.వివేకానందకి మద్దతుగా నిజాంపేట్ మునిసిపల్ కార్పొరేషన్ పరిధిలో 191 ఎన్టీఆర్ నగర్ కాలనీలలో 80 గజాలులో నిజాంపేట్ డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్, ఎన్ఎంసి బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రంగరాయ ప్రసాద్ 7వ డివిజన్ స్థానిక కార్పొరేటర్ ప్రణయ ధనరాజ్ యాదవ్ లతో కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గడప గడపకు కాలనీ వాసులతో కలిసి ఈ నెల 30వ నవంబర్ పోలింగ్ తేదీ రోజు ఎలక్ట్రానిక్ వోటింగ్ మిషన్ లో 3వ వరుస సంఖ్య లోని కారు గుర్తుపై మీ అమూల్యమైన ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించగలరని స్థానిక ప్రజలను కోరారు . నియోజకవర్గంలోని కాలనీ సంక్షేమ అభివృాఎద్ధికి ఎమ్మెల్యే కేపీ.వివేకానంద ఎం తగానో తోడ్పాటును అందించారని తెలియజేసారు. ఈ కార్యక్రమంలో 7, 28వ డివిజన్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు మంజునాథ్, రాము యాదవ్, నాయకులు కుమార్ రెడ్డి, శ్రీనివాస్ యాదవ్, 191 ఎన్టీఆర్ నగర్ ప్రెసిడెంట్ కృాఎష్ణ,జనరల్ సెక్రటరీ శ్రీనివాస్ రెడ్డి, పూర్ణ, రాజేష్, శేఖర్ చిన్ను, పాండు, యువకులు మల్లేష్ యాదవ్, మనుష్ యాదవ్, వరుణ్, బన్నీ, లడ్డు, తదితరులు పాల్గొన్నారు.

# పద్మారావుకే ఓయూ విద్యార్థుల మద్దతు



సీతాఫలమండి, మేజర్ న్యూస్: ఉస్మానియా విశ్వవిద్యాలయం విద్యార్థుల వ్యవస్థాపక జాయింట్ యాక్షన్ కమిటీ సికింద్రాబాద్ లో డిప్యూటీ స్పీకర్, బిఆర్ఎస్ అభ్యర్థి తీగుల్ల పద్మారావు గౌడ్ కు తమ సంపూర్ణ మద్దతు ప్రకటించింది. చిలకలగూడాలో శుక్రవారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఓయు జెఏసీ అధ్యక్షుడు డాక్టర్ ఎల్చల దత్తాత్రేయ నేతృత్వంలోని ప్రతినిధుల బృందం సమావేశమైంది. తెలంగాణ ఉద్యమ సమయంలో కూడా పద్మారావు గౌడ్ నిరంతరం శ్రమించి కీలక పాత్రను పోషించడంతో పాటు విద్యార్థులకు వెన్నుదన్నుగా నిలిచారని దత్తాత్రేయ ఈ సందర్భంగా విలేఖరుల సమావేశంలో వివరించారు. ఉద్యమ సందర్భంలో విద్యార్థులకు అండదండగా నిలవడంతో పాటు నిరంతరం తమ శ్రేయస్సుకు పద్మారావు గౌడ్ కృషి చేశారని ప్రశంసించారు. అందుకే ఎన్నికల్లో ఆయనకు బేషరతుగా మద్దతు తెలపాలని నిర్ణయించుకున్నామని, ఆయనకు మద్దతుగా ప్రచారం కూడా చేస్తామని తెలిపారు. జేఏసీ నేతలు పసరకొండ కిషోర్, వెంగోండ్ అనిల్ ప్రజాపతి, మనీష నరదాస్, నవీన్, మహేందర్, నరేష్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పద్మారావు గౌడ్ వారికి కృతజ్ఞతలు తెలిపారు. ఉస్మానియా యూనివర్సిటీ విద్యార్థులు, అధ్యాపకుల ప్రయోజనాలను పరిరక్షించేందుకు తన కృషిని కొనసాగిస్తానని పేర్కొన్నారు.

# ఎమ్మెల్యేగా గాంధీని గెలిపిద్దాం



కూకట్ పల్లి మేజర్ న్యూస్ : శేరిలింగంపల్లి నియోజకవర్గం వివేకానంద నగర్ డివిజన్ పరిధిలో బీఆర్ఎస్ పార్టీ ఎన్నికల ప్రచారంలో భాగంగా రిక్షా పుల్లర్స్ కాలనీ మసీదు దగ్గర గొట్టిముక్కల భాస్కరరావు తో కలిసి బిఆర్ఎస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి ప్రభుత్వ విప్ అరేకపూడి గాంధీ గెలుపుకై మసీదు దగ్గరికి వెళ్లి కరపత్రం అందజేసి కారు గుర్తుపై ఓటు వేయాలని ప్రచారం చేశారు. అదేవిధంగా బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి ప్రభుత్వ విప్ అరేకపూడి గాంధీని గెలిపించాలని ముస్లిం మైనార్టీ సోదరులను మాజీ కార్పొరేటర్ మాధవరం రంగారావు కోరారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులు, మైనార్టీ సెల్ నాయకులు ఉద్యమకారులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# మైనార్టీల సంరక్షకుడికి అండగా ఉందాం

## - బీఆర్ ఎస్ హయత్ నగర్ డివిజన్ నాయకులు



హయత్ నగర్, మేజర్ న్యూస్: ఎల్బీనగర్ నియోజకవర్గ మైనార్టీల సంరక్షకుడి, ఎమ్మెల్యే, బీఆర్ ఎస్ పార్టీ అభ్యర్థి దేవిరెడ్డి సుధీర్రెడ్డికి అండగా ఉందామని బీఆర్ ఎస్ హయత్ నగర్ డివిజన్ వైస్ ప్రెసిడెంట్ ఎం. ఏ.ఖదీర్, ఎం.డి. ఆజాం, మైనార్టీ ప్రధాన కార్యదర్శి ఎం.డి. యూసుఫ్ పిలుపునిచ్చారు. శుక్రవారం వారు మాట్లాడుతూ బీఆర్ ఎస్ పార్టీ మైనార్టీలకు చేస్తున్న సంక్షేమ పథకాలు గుర్తుపెట్టుకొని సుధీర్ రెడ్డి కి ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. బీఆర్ ఎస్ ప్రభుత్వం అమలు చేస్తున్న షాదీ ముబారక్, మైనార్టీ లోన్స్, మైనారిటీ బంధు, రెసిడెన్షియల్ పాఠశాలలు , కాలేజీలు, కంటి వెలుగు, డబుల్ బెడ్ రూమ్స్, పింఛన్లు, హైదరాబాదులో ఫ్రీ తాగునీటి సరఫరా, డబుల్ బెడ్రూమ్స్, ఇంటింటికి నల్లా, కేసీఆర్ కిట్టు, గృాఎహలక్ష్మి, 118 జీవో, 24 గంటల కరెంటు ఇలా ఎన్నో పథకాలు ప్రజా సంక్షేమానికి తీసుకువచ్చిందని వివరించారు. అత్యధిక మెజార్టీతో ఎల్బీనగర్ నియోజకవర్గం పరిధిలో ఉన్నటువంటి ముస్లిం మైనారిటీలు ఏకమై సుధీర్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాన్నారు.

# లాస్యనందితకు టీఎమ్మార్పీఎస్ సంపూర్ణ మద్దతు



▶▶ బీఆర్ఎస్ వెంటే టీఎమ్మార్పీఎస్ ▶▶ మతతత్వ పార్టీ బీజేపీని చిత్తుచిత్తుగా ఓడించాలని పిలుపు

▶▶ నో కాంగ్రెస్, నో బీజేపీ ... ఓన్లీ బీఆర్ఎస్ అంటూ నినాదాలు

సికింద్రాబాద్ మేజర్ న్యూస్; సికింద్రాబాద్ కంటోన్మెంట్ నియోజకవర్గ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి లాస్యనందితకు అన్నివర్గాల నుంచి మద్దతు వెల్లువెత్తుతోంది. సాయన్న బిడ్డకు అండగా ఉంటామంటూ పలు సంఘాలు స్వచ్ఛందంగా ముందుకొచ్చి మద్దతు పలుకుతున్నాయి. తాజాగా టీఎమ్మార్పీఎస్ లాస్యనందితకు సంపూర్ణ మద్దతు ప్రకటించింది. అదే సమయంలో మతతత్వ బీజేపీని చిత్తుచిత్తుగా ఓడించాలని పిలువునిచ్చింది. ఈ మేరకు దివంగత ఎమ్మెల్యే సాయన్న నివాసంలో టీఎమ్మార్పీఎస్ నేతలు మీడియాతో మాట్లాడారు. టీఎమ్మార్పీఎస్ ఫౌండర్ ప్రెసిడెంట్ ఇటుక రాజు మాదిగ మాట్లాడుతూ... దివంగత ఎమ్మెల్యే సాయన్న మచ్చలేని నాయకుడని.. అలాంటి నాయకుడి కూతురైన లాస్యనందితకు అండగా ఉంటామన్నారు. బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి లాస్యనందితను భారీ మెజార్టీతో గెలిపించుకుంటామన్నారు. దళితులకు అన్నివిధాలుగా సీఎం కేసీఆర్ అండగా నిలుస్తున్నారని చెప్పారు. దళిత అభ్యున్నతికి ముఖ్యమంత్రి కేసీఆర్ క్రుషి చేస్తున్నారని ప్రశంసించారు. సంక్షేమ పథకాలతో పాటు దళితబంధు లాంటి గొప్ప పథకాన్ని తీసుకొచ్చారని గుర్తుచేశారు. అందుకే మాదిగలు, మాదిగ ఉప కులాలన్నీ బీఆర్ఎస్ వెంటే ఉంటాయని స్పష్టం చేశారు. ఎస్సీ వర్గీకరణ పేరుతో కాలయాపన చేస్తున్న మోదీసర్కారుకు మందక్రిష్ణ మాదిగ మద్దతు నివ్వడంపై ఇటుక రాజు మాదిగ మండిపడ్డారు. బీజేపీ పాలిత రాష్ట్రాల్లో దళితులపై అత్యాచారాలు జరుగుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. దళితులతో పాటు క్రిస్టియన్లు, మైనార్టీలపై కక్ష గట్టారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కేంద్రమంత్రి కిషన్ రెడ్డి, మందక్రిష్ణ కుమ్మక్కై.. దళితులకు తీరని ద్రోహం చేస్తున్నారని దుయ్యబట్టారు. మతతత్వ పార్టీ అయిన బీజేపీతో పాటు దశాబ్దాలుగా దళితులను పట్టించుకోని కాంగ్రెస్ కు కూడా తగిన బుద్ధి చెప్పాలని పిలువునిచ్చారు. ఈ సందర్భంగా టీఎమ్మార్పీఎస్ నాయకులంతా కారు గుర్తుకే మన ఓటు అంటూ నినదించారు. బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి లాస్యనందితను భారీ మెజార్టీతో గెలిపించుకుంటామని ప్రతినబూనారు. నో కాంగ్రెస్, నో బీజేపీ.. వన్ అండ్ ఓన్లీ బీఆర్ఎస్ అంటూ నినాదాలు చేశారు. ఈ ప్రెస్ మీట్ లో టీఎంహెచ్పీ రాష్ట్ర నాయకులు ఎల్. పెద్దరాజు, శివకుమార్, తరుణ్, ఇటుక గోపి, రామారావు, జాన్సన్, ధీరజ్, గిరి, వెంకట్, శ్రీనివాస్, జాన్, శివకుమార్, నాగేశ్, వినోద్ తదితరులు పాల్గొన్నారు.

# చేనేతను మరింత ఆదరించాలి : బినా

**కళింగ కల్చరల్ హాలులో చేనేత మరియు పట్టు ఉత్పత్తుల -ప్రదర్శన షురూ !**



హైదరాబాద్, మేజర్ న్యూస్: గ్రామీణ హస్తకళా వికాస్ సమితి నేతృత్వంలో బంజారాహిల్స్ రోడ్ నెంబర్ 12 లో ని కళింగ కల్చరల్ హాలులో ఏర్పాటైన హ్యాండ్ టూ హ్యాండ్ – సాంప్రదాయ చేనేత పట్టు ఉత్పత్తుల వస్త్ర ప్రదర్శన నగర సామాజిక వేత్త బినా మెహతా శుక్రవారం నాడు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ భారతీయ సంస్కృతి లో సిల్క్, హ్యాండ్ లూమ్ వస్త్రో ఉత్పత్తులకు ఎంతో ప్రత్యేకత ఉందనీ, నేటికి వాటిపై వన్నె తగ్గలేదన్నారు. నేటి తరం యువతలో కూడా హ్యాండ్ లూమ్ ఉత్పత్తులను ఎంతో ఆదరిస్తున్నారని అన్నారు. నిర్వాహకులు జయెష్ మాట్లాడుతూ, ఈ నెల 29 వ తేది వరకు కొనసాగుతున్న ప్రదర్శన లో దేశం లోని 14 నగరాల నుండి చేనేత కారులు , చేతి పని బృఎందాలు తమ సిల్క్ హ్యాండ్ లూమ్ చీరలు, డ్రెస్ మెటిరియల్ వంటి 50 వేల రకాల వస్త్రో ఉత్పత్తులను అందుబాటులో ఉంచారని వివరించారు.

# అభివృద్ధిని ప్రోత్సహించండి-నన్ను గెలిపించండి

▶▶ హద్దులు తెలవని నాయకులకు అభివృద్ధి ఎలా సాధ్యం ▶▶ ఎల్.బి.నగర్ భారాస పార్టీ అభ్యర్థి దేవిరెడ్డి సుధీర్ రెడ్డి



కర్మన్ ఘాట్ ,మేజర్ న్యూస్ :లింగోజిగూడా విడివిజన్ మాజీ కార్పొరేటర్ ముద్రబోయిన శ్రీనివాసరావు ఆధ్వర్యంలో డివిజన్ పరిధిలోని ఎల్.బి.నగర్ ఓల్డ్ విలేజ్ మరియు మసీదు గల్లీ నందు ఎల్.బి.నగర్ భారాస పార్టీ అభ్యర్థి,శాసనసభ్యులు దేవిరెడ్డి సుధీర్ రెడ్డితో కలసి పాదయాత్ర కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ముద్రబోయిన శ్రీనివాసరావు మాట్లాడుతూ శాసనసభ్యులు దేవిరెడ్డి సుధీర్ రెడ్డి సహకారం వల్ల ఇట్టి డివిజన్ను అన్ని విధాలుగా అభివృఎద్ధి చేయడం జరిగిందని తెలిపారు.నియోజకవర్గం మరింత అభివృఎద్ధి చెందాలంటే కారు గుర్తుకు ఓటు వేసి సుధీర్ రెడ్డి ని గెలిపించాలని కోరారు.అనంతరం సుధీర్ రెడ్డి మాట్లాడుతూ..గత నాలుగున్నర సంవత్సరాలుగా నియోజకవర్గం మొత్తం కాలికి బలపం కట్టుకుని తిరుగుతున్నానని సుధీర్ రెడ్డి తెలిపారు.తాను చేసిన అభివృఎద్ధి చూసి మరల గెలిపిస్తే చేయబోయే కార్యక్రమాలు గురించి వివరాలతో సహా తెలియచేశారు.ఎప్పుడు నియోజవర్గం చూడని ఎటువంటి ప్రజాహిత పనులు చేయని వారికి ప్రజలు తిరస్కరిస్తారని,ఓటు వేయగూడదని విజ్ఞప్తి చేశారు.అన్ని కాలనీలకు మౌలిక వసతులు ఏర్పరచి కాలనీవాసులకు సుఖమయ జీవితాలకు కావాల్సిన హంగులతో అభివృఎద్ధి చేశానని చెప్పుకొచ్చారు.రాష్ట్రంలో ఎల్.బి.నగర్ అతి పెద్ద నియోజకవర్గం కావడంతో ముఖ్యమంత్రి తో మాట్లాడి తానిచ్చిన గ్యారంటీలన్నిటిని పూర్తిచేశానని చెప్పారు.నియోజకవర్గ హద్దులు గూడా తెలియని పార్టీ అభ్యర్థులు రాజకీయ వునరావాసం కోసం కాలనీల చుట్టూ చక్కర్లు కొడుతూ ఓటర్లను వారి గెలువు కోసం ప్రాధేయపడటం నిజంగా హాస్యాస్పదం,దురదృఎష్టం.అన్ని విధాలా నియోజకవర్గన్నీ అభివృఎద్ధి చేసిన తనను నియోజకవర్గ ప్రజలే గెలిపించుకుంటారని తెలియచేశారు.అభ్యర్థుల గుణ గణాలను గుర్తించి ఓటేయాలని కోరారు.

# బిఆర్ఎస్ అభ్యర్థి పద్మారావుకు మద్దతుగా ఎన్నికల ప్రచారంలో సీతాఫల్‌మండి : కార్పొరేటర్ సామల హేమ



సీతాఫలమండి, మేజర్ న్యూస్: సికింద్రాబాద్ ఎమ్మెల్యే అభ్యర్థి పద్మారావు గౌడ్ తరుపున కార్పొరేటర్ సామల హేమ చిలకలగూడా కింది బస్తీ ప్రాంతంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ప్రజల్లో మంచి ఆదరణ లభిస్తోందని పద్మారావు హ్యాట్రిక్ కొట్టడం ఖాయం అని తెలిపారు. కేసీఆర్ మూడవసారి ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేయబోతున్నారని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు రూపేష్, వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

# శ్రీవేంకటేశ్వర వేదాంతవర్ధినీ సంస్కృత కళాశాలలో ఘనంగా క్షీరాబ్ది ద్వాదశి పూజలు



కూకట్ పల్లి మేజర్ న్యూస్: క్షీరాబ్ది ద్వాదశి (చిలుకు ద్వాదశి)ని పురస్కరించుకొని న్యూ బోయినపల్లిలోని పాత విమానాశ్రయం సమీపంలోని శ్రీ వేంకటేశ్వర వేదాంతవర్ధినీ సంస్కృఎత కళాశాల, పాఠశాలలో ప్రధానాచార్యులు డాక్టర్ భానోత్ సురేంద్ర ఆధ్వర్యంలో శుక్రవారం తిరుపతి నుండి విచ్చేసిన వేదపండితుల మంత్రోచ్ఛారణల మధ్య మహన్యాస పూర్వక రుద్రాభిషేకం, రుద్రహోమం, తులసీదామోదర కళ్యాణం, సత్యనారాయణ స్వామివారి వ్రతం తదితర పూజ కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు. ప్రాంగణం మొత్తం పూజా కార్యక్రమాలు, భక్తి, భజన పాటలతో సందడి నెలకొంది. పూజ కార్యక్రమం అనంతరం భక్తులందరూ తీర్థప్రసాదాలు స్వీకరించి స్వామివారి ఆశీస్సులు పొందారు. అనంతరం వన భోజనాల కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి పూర్వ ప్రధానాచార్యులు డాక్టర్ విద్యారణ్య స్వామి, దీనబందు కాలనీ అధ్యక్షుడు మహేందర్ నాయక్, అధ్యాపకులు, ఉపాధ్యాయులు, కార్యాలయ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

# తెలంగాణ రాజ్యసమితి ఎన్నికల మ్యానిఫెస్టో విడుదల



హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ :ప్రజల సంక్షేమమే ధ్యేయంగా తెలంగాణ రాజ్యసమితి 9 అంశాలతో కూడా మేనిఫెస్టోను బషీర్బాగ్ ప్రెస్ క్లబ్ లో విడుదల చేశారు. శుక్రవారం జరిగిన ఈ కార్యక్రమంలో ఎల్బీనగర్ అభ్యర్థి లింగస్వామి రూపాల, మల్కాజ్గిరి అభ్యర్థి కొండపాక కనకయ్య మాట్లాడుతూ.. తమ పార్టీ తరువున తెలంగాణలోని 21 అసెంబ్లీ స్థానాలకు అభ్యర్థులను బరిలో నిలిపామని తెలిపారు. 9 ప్రధాన అంశాలతో కూడిన తమ మేనిఫెస్టో తెలంగాణ సమాజంలో మార్పు తీసుకువస్తుందని నొక్కి చెప్పారు. తమ అభ్యర్థులను గెలిపిస్తే పట్టణ ప్రాంతాల్లో ఇండ్ల నిర్మాణం కొరకు ఆరు లక్షల రూపాయలు, ఒకటి నుంచి మూడు ఎకరాల వరకు ఉన్న రైతులకు క్రెడిట్ కార్డు సౌకర్యం రూ.3 లక్షల వరకు కల్పిస్తామని చెప్పారు. 45 సంవత్సరాల నుండి 60 సంవత్సరాల వరకు ఉన్న రైతులందరికీ నెలకు రూ.5000 రూపాయలు చొప్పున పెన్షన్, గ్రామీణ ప్రాంతాల్లో ఇండ్ల నిర్మాణానికి ఐదు లక్షల రూపాయలు, నిరుద్యోగులకు ప్రతి ఆరు నెలలకు ఒకసారి పబ్లిక్ సర్వీస్ కమిషన్, ప్రైవేట్ సెక్టార్ ద్వారా ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించడం ,ప్రతి నియోజకవర్గ కేంద్రంలో నిరుద్యోగులకు ఉచిత కోచింగ్ సెంటర్ల ఏర్పాటు, కుటుంబములోని సభ్యులందరికీ 10 లక్షల ఆరోగ్య భీమా, కులవృఎత్తులకు చెందిన ప్రతి కుటుంబములోని ఒకరకు రూ. 1,50,000 వడ్డీ లేని రుణాలు, రైతులకు రెండు లక్షల వరకు రుణమాఫీ కల్పిస్తామని ఈ సందర్భంగా వెల్లడించారు. తమ ఇరువురికి ఎలక్షన్ కమిషన్ కేటాయించిన గ్యాస్ సిలిండర్ గుర్తుపై ఓటు వేసి తమను గెలిపించాలని ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో భూపాల సంతోష్ కుమార్, రాస మల్ల సంతోష్ కుమార్, అనిమల లత ,గరికపాటి అంజలి, పాలకూర శిరీష, మనోజ్ కుమార్ శర్మ, రూపాల శ్రీకాంత్ ,అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# మంగళ హారతులతో, విజయ తిలకం దిద్దిన హిమాయత్ నగర్ ఓటర్లు



హిమాయత్ నగర్ , మేజర్ న్యూస్ : బీఆర్ఎస్ అభ్యర్థి దానం నాగేందర్ శుక్రవారం చంద్రన్న గారి బస్తి ,ఓల్డ్ కమేలా,సంజయ్ గాంధీ కాలనీలలో స్థానిక కార్పొరేటర్ గడ్డం మహాలక్ష్మి రామన్ గౌడ్ ఆధ్వర్యంలో పాదయాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళలు తమ బస్తీలోకి చేరుకున్న దానం నాగేందర్ కు మంగళ హారతులు పట్టి, విజయ తిలకం దిద్ది బి. ఆర్ .ఎస్ .కు జై కొట్టారు. తామంతా బస్తీల ఆత్మబంధువు దానం నాగేందర్ వెంటే నిలుస్తామని, కారు గుర్తుకు ఓటేసి అఖండ మెజారిటీతో గెలిపిస్తామని గొంతెత్తి చాటారు. దానం నాగేందర్ మాట్లాడుతూ కెసిఆర్ వేసిన ప్రగతి బాటలు మన భవిష్యత్ తరాలకు అందాలంటే మరో మారు కెసిఆర్ ను అధికారంలోకి తీసుకువచ్చే విధంగా ఓటర్లు ఆశీర్వదించాలని విజ్ఞప్తి చేశారు. సాధించుకున్న తెలంగాణను అవకాశవాదుల పాలు కాకుండా కాపాడుకోవాల్సిన సమయం ఆసన్నమైనదని వెల్లడించారు. పూటకు ఒక పార్టీ మారే నేతలను నమ్మి నోటి కాడి కూడును నేలపాలు చేసుకోవద్దని విజ్ఞప్తి చేశారు. కార్పొరేటర్ గడ్డం మహాలక్ష్మి ఆధ్వర్యంలో డివిజన్ ను అభివృద్ధి పథంలో పరుగులు పెట్టిస్తానని వివరించారు. ఈ డివిజన్లో ప్రజలను కంటికి రెప్పలా కాపాడుకునే సీనియర్ నాయకులు రామన్ గౌడ్ ఉండడం ,ప్రజల అదృష్టమని తెలిపారు. తనను మరో మారు గెలిపిస్తే హిమాయత్ నగర్ ను అభివృద్ధికి చిరునామాగా మారుస్తానని చెప్పారు. కార్పొరేటర్ ఆధ్వర్యంలో తన వెంట నడుస్తున్న ప్రజానీకం ఉత్సాహం చూస్తుంటే బీఆర్ఎస్ విజయం ఖాయమని అర్థమవుతుందని తెలిపారు. సమస్యలు లేని నియోజకవర్గంగా ఖైరతాబాద్ ను తీర్చిదిద్దుతానని అన్నారు. తాను ఖైరతాబాద్ ను మతసామరస్యానికి ప్రతీకగా నిలబెట్టానని పేర్కొన్నారు. సర్వ మతాలకు సమ ప్రాధాన్యత నిస్తూ అభివృద్ధి ఫలాలను అందరకు అందేలా పనిచేస్తున్నానని తెలిపారు .పార్టీలకు అతీతంగా ప్రతి బస్తీలో తనను ఆదరిస్తున్నందుకు సంతోషంగా ఉందని వెల్లడించారు. టిఆర్ఎస్ ప్రభుత్వాన్ని ఆశీర్వదిస్తే మరిన్ని పథకాలతో ప్రజల జీవన స్థాయిని పెంచేందుకు అహర్నిశలు కృషి చేస్తామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ కార్యకర్తలు, మహిళలు ,అభిమానులు, ఆత్మీయులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ప్రగతి కావాలంటే బిఆర్ఎస్ ఆశీర్విదిచండి : ప్రభుత్వ విప్ ఆరెకపూడి గాంధీ



కూకట్ పల్లి మేజర్ న్యూస్ : శేరిలింగంపల్లి నియోజకవర్గం వివేకానంద నగర్ , కూకట్ పల్లి డివిజన్ పరిధిలోని బాలకృష్ణ నగర్, రామారావు నగర్, పాపరాయుడు నగర్ కాలనీ వాసులతో జరిగిన ఆత్మీయ సమావేశంలో కార్పొరేటర్ జూపల్లి సత్యనారాయణ, మాజీ కార్పొరేటర్ మాధవరం రంగరావు తో కలిసి బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి, ప్రభుత్వ విప్ అరెకపూడి గాంధీ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కాలనీ వాసులు మాట్లాడుతూ రాబోయే ఎన్నికల్లో మా పూర్తి స్థాయి మద్దతు ప్రభుత్వ విప్ గాంధీకే ఉంటుంది అని అన్నారు. వారికి అన్ని విధాలుగా అండగా ఉండి అఖండ మెజారిటీతో గెలిపించుకుంటాం అని, ముఖ్యమంత్రి కేసీఆర్ కి కానుకగా ఇస్తాం అని ముక్తకంఠంతో పిలుపునిచ్చారు. మేము అంతా ఐక్యం గా ఉండి బీఆర్ఎస్ పార్టీ విధివిధానాలకు కట్టుబడి ఉంటాం అని తెలిపారు. బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి ఆరెకపూడి గాంధీ గెలువు కోసం కృషి చేస్తాం అని తెలిపారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ గాంధీ మాట్లాడుతూ రాబోయే ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటు వేసి అఖండ మెజారిటీతో గెలిపించవల్సిందిగా కోరారు.ముఖ్యమంత్రి కేసీఆర్, మంత్రి కేటీఆర్ సహకారంతో అభివృద్ధి, సంక్షేమం అనే నినాదంతో 9 వేల కోట్ల రూపాయల నిధులతో శేరిలింగంపల్లి నియోజకవర్గం ను అభివృద్ధి చేశామని తెలిపారు. కల్యాణ లక్ష్మి , షాదీ ముబారక్ షాదీ ముబారక్ ద్వారా పేదింటి ఆడపిల్లకు 1 ,00 ,116 రూపాయలు ఇవ్వడం జరుగుతుందని అన్నారు. ఆసరా పింఛన్లు , ఒంటరిమహిళా పింఛన్లు, కెసిఆర్ కిట్,కంటి వెలుగు ,రైతు బంధు , రైతులకు 24 గంటల ఉచిత విద్యుత్తు,మిషన్ భగీరథ, మిషన్ కాకతీయ,,మైనార్టీ రెసిడెన్షియల్ పాఠశాలలు వంటి అనేక గొప్పసంక్షేమ పథకాలు ప్రవేశ పెట్టిన ఘనత ముఖ్యమంత్రి కెసిఆర్ ని ప్రభుత్వ విప్ గాంధీ తెలియజేసారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, బీఆర్ఎస్ పార్టీ అనుబంధ సంఘాల ప్రతినిధులు, శ్రేయభిలాషులు ,అభిమానులు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ఆరు గ్యారెంటీలతో అన్ని వర్గాలకు భరోసా : నర్సారెడ్డి భూపతి రెడ్డి



దుండిగల్ మేజర్ న్యూస్ : కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారెంటీలతో అన్ని వర్గాలకు భరోసా కనిపిస్తోందని, ఈనెల 30న జరగనున్న అసెంబ్లీ ఎన్నికలలో హస్తం గుర్తుపై ఓటు వేసి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కోలన్ హనుమంత్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని నర్సారెడ్డి భూపతి రెడ్డి ఓటర్లను విజ్ఞప్తి చేశారు. శుక్రవారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కోలన్ హనుమంత్ రెడ్డికి మద్దతుగా కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో 127 డివిజన్ రంగారెడ్డి నగర్, నెహ్రూ నగర్, సంజీవ గాంధీ నగర్, గుబుర గుట్ట, ధావద్ బస్తిలో టిపిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నర్సారెడ్డి భూపతి రెడ్డి ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మల్కాజిగిరి పార్లమెంటు మాజీ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు శ్యామ్ గౌడ్, దుండిగల్ మున్సిపాలిటీ అధ్యక్షులు నవీన్ రెడ్డి, 127 డివిజన్ ప్రెసిడెంట్ శివ కుమార్,127 మైనారిటీ ప్రెసిడెంట్ జలీల్ ఖాన్, జిల్లా యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి మాదిరెడ్డి అరుణ్ రెడ్డి, కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

# మోతుల్ 'నెక్స్ట్ లెవెల్ థ్రిల్' పేరుతో తన ప్రచారాన్ని ప్రారంభించింది




హైదరాబాద్,మేజర్ న్యూస్ : సింథటిక్ ప్రీమియం ఇంజిన్ ఆయిల్స్ బ్రాండ్ మోతుల్ 'నెక్స్ట లెవెల్ థ్రిల్' పేరుతో తన ప్రచారాన్ని ప్రారంభించింది, ఇది రైడింగ్ స్ఫూర్తిని జరుపుకుంటుంది. ద్విచక్ర వాహనాల కోసం మోతుల్ సింథటిక్ ప్రీమియం ఇంజిన్ ఆయిల్ చుట్టూ ఈ ప్రచారం కేంద్రీకృతమై ఉంది. ఈ ప్రచారాన్ని వుండర్మాన్ థాంప్సన్ రూపొందించారు.బ్రాండ్ ఫిల్మ్ వివిధ రకాలైన బైకర్లను అనుసరిస్తుంది – ఒంటరిగా ప్రయాణించే వారికి కలిసి రైడ్ చేయడానికి ఇష్టపడే వారికి; వేగం కోసం రైడ్ చేసే వారు మరియు ఎక్కడికైనా వెళ్లడానికి తొందరపడని వారు; అడవిలో ప్రయాణించేవారు నగర వీధులను మచ్చిక చేసుకోవడానికి ప్రయత్నించేవారు; కొత్త రోడ్లను కనుగొనే వారు మరియు రోడ్డుపై ప్రయాణించే వారు. అవన్నీ చాలా భిన్నంగా ఉంటాయి, కానీ ఒక సాధారణ విషయం ఉంది, వారు తమ బైక్లకు శక్తినివ్వడానికి ఉపయోగించే ఇంజిన్ ఆయిల్.మోతుల్ ఇండియా సౌత్ ఆసియా డైరెక్టర్–మార్కెటింగ్ బిజినెస్ డెవలప్మెంట్ ప్రీతం గోస్వామి మాట్లాడుతూ, మోతుల్లో, అందరికంటే ఎక్కువగా, రైడర్లు వైవిధ్యంగా మరియు ప్రత్యేకంగా ఉంటారని మేము అర్థం చేసుకున్నాము, ప్రతి ఒక్కరూ తమదైన థ్రిల్ను కోరుకుంటారు. 'నెక్స్ట లెవల్ థ్రిల్' అనేది రైడింగ్ పట్ల ఉన్న అచంచలమైన అభిరుచికి మరియు వారి బైక్లకు శక్తిని అందించడంలో మోతుల్ ఇంజన్ ఆయిల్ యొక్క నైపుణ్యానికి మధ్య అనుసంధానించే లింక్. మోతుల్ ఇండియా దాని సాంకేతిక నైపుణ్యం మరియు ప్రీమియం నాణ్యత హామీకి నిబద్ధత కారణంగా రైడింగ్ కమ్యూనిటీలో గొప్ప ప్రాముఖ్యతను కలిగి ఉందని అన్నారు.

# పద్మారావుకు ఎంఆర్పిఎస్ నేతల మద్దతు




సీతాఫలమండి, మేజర్ న్యూస్: ఎంఆర్పిఎస్ నేత జోగు దశరద్ నేతృత్వంలోని బృందం సికింద్రాబాద్లో బీఆర్ఎస్ అభ్యర్థి పద్మారావు గౌడ్ కు తమ మద్దతును ప్రకటించింది. చిలకలగూడాలో పద్మారావు గౌడ్ దశరద్ నేతృత్వంలోని బృందం సమావేశమై తమ పూర్తి మద్దతును బేషరతుగా అందించాలని నిర్ణయించినట్లు పేర్కొన్నారు.

# దీపక్‌రెడ్డిని సన్మానించిన ఆలయ కమిటీ సభ్యులు



వెంగళరావునగర్, మేజర్‌న్యూస్: జూబ్లీహిల్స్ అసెంబ్లీ పరిధిలోని వెంకటగిరిలో నూతనంగా పునః ప్రతిష్టించిన శ్రీ వీరాంజనేయ దేవాలయంలో నియోజకవర్గ బీజేపీ అభ్యర్థి లంకల దీపక్‌రెడ్డిని ఆలయ కమిటీ సభ్యులు శుక్రవారం ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు కె.సుదర్శన్‌రావు, ఎం.నర్సింగ్‌రావు, ఎ.శ్రీశైలం యాదవ్, బాల్‌రాజు, బరిగెల జ్ఞానేశ్వర్, పులిరామ్, వీరభద్రచారి, బడుగు సతీష్, సీకే వేణు, రామాంజనేయులు, నారాయణ, టీవీ కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికల ప్రచారంలో పద్మారావుకు మద్దతుగా బిఆర్ఎస్ నాయకులు తీగుల్ల కిషోర్ గౌడ్, కార్పొరేటర్ సునీతా

సీతాఫలమండి, మేజర్ న్యూస్: సికింద్రాబాద్ బిఆర్ఎస్ అభ్యర్థి తీగుల్ల పద్మారావు గౌడ్ మద్దతుగా గురువారం విజయపురి కాలనీలో జరిగిన ఎన్నికల ప్రచార పాదయాత్రలో డివిజన్ ఇంచార్జి నాయకులు తీగుల్ల కిషోర్ గౌడ్‌తో పాటు కార్పొరేటర్ సునీతా ఆధ్వర్యంలో జరిగిన ఎన్నికల ప్రచార పాదయాత్రలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు కార్యకర్తలు బూత్ కమిటీ సభ్యులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



ఉప్పల్ బీఆర్ఎస్ అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి కి సంపూర్ణ మద్దతు తెలుపుతూ డివిజన్ అధ్యక్షులు కాసం మహిపాల్ రెడ్డి గారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఏకగ్రీవ తీర్మానం చేసిన ఈసీఐఎల్ వీరశైవ సమాజము. రాష్ట్ర గౌరవ ముఖ్యమంత్రి కేసీఆర్ వీరశైవ లింగాయత్ లింగబలిజెలను బీసీ–డి గా గుర్తించి ఓబీసీ కై పార్లమెంటుకు పంపిన మా శ్రేయోభిలాషి అని వీరశైవ సమాజము పేర్కొన్నారు. రాష్ట్రంలో ఎన్నో సంక్షేమ పథకాలకు రూపకల్పన చేసి, వాటిని విజయవంతంగా అమలు చేస్తూ, పేదప్రజలకు అండగా నిలిచిన కేసీఆర్ గారిని మూడవసారి ముఖ్యమంత్రిని చేస్తాం అంటూ, ఉప్పల్ నియోజకవర్గంలో బిఆర్ఎస్ పార్టీ గెలువుకు తమ సంపూర్ణ మద్దతు తెలిపారు. తమకు ఏ అవసరం వచ్చినా ఆదుకునే గొప్ప మనసున్న నాయకుడు, ట్రస్ట్ ద్వారా ఎన్నో కుటుంబాలకు సేవ చేసిన బండారి లక్ష్మారెడ్డి గారి కారు గుర్తుకు ఓటు వేసి, ఉప్పల్ నియోజకవర్గం నుండి భారీ మెజారిటీతో గెలిపించి అసెంబ్లీకి పంపిస్తాం అంటూ ఏకగ్రీవంగా తీర్మానం చేశారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు దేశాయి బండె గౌడ, సెక్రటరీ వి.బాలరాజు, కోశాధికారి వై. రవి, సలహాదారు వై. విశ్వనాథం, గంగా ఈశ్వరయ్య మరియు వీరశైవ సమాజము సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# విజెఐఎంలో ఘనంగా స్నాతకోత్సవ వేడుకలు




నిజాంపేట్ మేజర్ న్యూస్ : విజ్ఞాన జ్యోతి ఇనిస్ట్యూ ట్ ఆఫ్ మేనేజ్మెంట్ తమ 29వ స్నాతకోత్సవ వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి డిఫెన్స్ రీసెర్చ్ అండ్ డెవలప్మెంట్ ఆర్గనైజేషన్ కు చెందిన శాస్త్రవేత్త డైరెక్టర్ జనరల్ ( మిస్సైల్, స్ట్రాటజిక్ సిస్టమ్స్) యు. రాజబాబు ముఖ్యఅతిథిగా విచ్చేసి విద్యార్థులను ఉద్దేశించి కీలక ఉపన్యాసం చేశారు. విద్యార్థులు తమ పూర్తిస్థాయి ప్రతిభ పాటవాలను వినియోగించుకొని అభివృఎద్ధిలోకి రావాలని సూచించారు. ఈ పోటీ ప్రపంచంలో విద్యార్థులు ఎన్నో సభాలను ఎదుర్కోవాల్సి ఉంటుందని దానికి పూర్తిస్థాయిలో సంసిద్ధులై ఉండాలని తెలిపారు. దగ్గుపాటి సురేష్ బాబు స్నాతకోత్సవానికి విచ్చేసిన అతిథులకు స్వాగతం పలుకుతూ, బిజినెస్ మేనేజ్మెంట్ విద్యను పూర్తి చేసుకున్న విద్యార్థులకు శుభాకాంక్షలు తెలియజేశారు. కళాశాల విద్య తరువాత విద్యార్థులు ఆనందించే క్షణం పట్టాలు



అందుకున్న రోజు అన్ని గుర్తు చేశారు. తాను కూడా ఇటువంటి క్షణాలను అమెరికా దేశంలోనే మిచిగాన్ యూనివర్సిటీ మంచి పట్టా అందుకున్నప్పుడు కలిగిన ఆనందాన్ని మరువలెనని విద్యార్థులకు తెలిపారు. విశిష్ట అతిథి ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ మేనేజ్మెంట్ అహ్మదాబాద్ కు చెందిన ప్రొఫెసర్ విశాల్ గుప్తా మాట్లాడుతూ బిజినెస్ మేనేజ్మెంట్ అభ్యసిస్తున్న విద్యార్థులకు అనేక రంగాలలో అవకాశాలు ఉన్నాయన్నారు. విద్యార్థులు కష్టపడే తత్వాన్ని అలవర్చు కోవాలని, కొత్త అవకాశాలను అందువు చ్చుకోవాలని సూచించారు. విజెఐఎం డైరెక్టర్ ప్రొఫెసర్ పి శ్రీనివాస్ సుబ్బారావు తన ప్రసంగంలో విజెఐఎం కళాశాల సాధించిన ప్రగతిని వివరించారు. విజెఐఎం అత్యుత్తమ ప్రమాణాలతో కూడిన విద్యను అందిస్తోందని అన్నారు. విజెఐఎంలో అధ్యాపకులకు, విద్యార్థు లకు తరచుగా సెమినార్లు, వర్క్ షాప్ లు నిర్వహిస్తూ వారిలో ఉన్న ప్రతిభను మరింత మెరుగుపరిచేదిశగా ముందుకు సాగుతున్నట్లు తెలిపారు. విజెఐఎం బ్యాంగ్ కోక్ కు చెందిన ఆసియన్ ఇనిస్ట్యూట్ ఆఫ్ టెక్నాలజీతో ఒక అవగాహన ఒప్పందం కుదురుచుకుందని, అలాగే హార్వర్డ్ బిజినెస్ పబ్లిషింగ్ తో కూడా ఒప్పందం చేసుకుందని తెలి పారు. విద్యార్థులు సమాజ హితువు కోసం పనిచే యాలని సూచించారు. ఈ కార్యక్రమంలో విజ్ఞాన జ్యోతి జనరల్ సెక్రెటరీ జె.ఎస్.రావు, ఛైర్మన్ విజెఐఎం హరిచంద్ర ప్రసాద్, విజ్ఞాన జ్యోతి మేనేజ్మెంట్ సభ్యులు పాల్గొన్నారు.

# సీఎం కేసీఆర్‌తోనే తెలంగాణ అభివృద్ధి

కాప్రా, మేజర్‌న్యూస్ : అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో మాజీ కార్పొరేటర్లు పావని మణిపాల్ రెడ్డి, కొత్త రామారావు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశంలో పల్లె ప్యారడైజ్ ఫైవ్ ఎలమెంట్స్ అపార్ట్మెంట్స్ కాప్రా వాసులు ఉప్పల్ బీఆర్ఎస్ అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి గారికి సంపూర్ణ మద్దతు తెలుపుతూ ఏకగ్రీవ తీర్మానం చేశారు. రాష్ట్ర గౌరవ ముఖ్యమంత్రి కేసీఆర మన రాష్ట్రాన్ని దేశంలోనే నెంబర్ వన్ స్థానంలో నిలబెట్టి రాష్ట్ర ప్రజలకు సుపరిపాలన అందిస్తూ ఎన్నో నూతన సంక్షేమ పథకాలకు శ్రీకారం చుట్టి సామాన్యుడికి సంక్షేమ పథకాలు చేరేలా పరిపాలన చేస్తున్నారని అభిప్రాయపడ్డారు. హైదరాబాద్ నగర అభివృఎద్ధికి అహర్నిశలు కృఎషి చేస్తూ ఎనలేని ప్రజాదరణ కూడగట్టుకున్న కేసీఆర్ గారిని మూడవసారి ముఖ్యమంత్రిని చేస్తాం అంటూ, ఉప్పల్ నియోజకవర్గంలో బీఆర్ఎస్ పార్టీ గెలువుకు తమ సంపూర్ణ కృఎషీ మద్దతు ఉంటుందని తెలిపారు. తమకు ఏ అవసరం వచ్చినా పిలుపుమేరలో అందుబాటులో ఉండే నాయకుడు, ట్రస్ట్ ద్వారా ఎన్నో కుటుంబాలకు సేవ చేసిన బండారి లక్ష్మారెడ్డి



గారి కారు గుర్తుకు ఓటు వేసి, ఉప్పల్ నియోజకవర్గం నుండి భారీ మెజారిటీతో గెలిపించి అసెంబ్లీకి పంపిస్తాం అంటూ ఏకగ్రీవంగా తీర్మానం చేశారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు కాసం మహిపాల్ రెడ్డి, మల్లేష్, శ్రీధర్ రెడ్డి, రాజు, గోపాల్ రెడ్డి, రంగారెడ్డి, నవీన్ రెడ్డి, ప్రభ కుమార్, ధన్ సాగర్ రెడ్డి, శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

## బాలింగ్ గౌతమ్ గౌడ్ ఆధ్వర్యంలో గులాబీ గూటికి బీజేపీ,కాంగ్రెస్ నేతలు



హఫీజ్ పెట్,మేజర్ న్యూస్ : హఫీజ్పేట్ డివిజన్ సాయి నగర్ యూత్ కాలనీకి చెందిన సాయి నగర్,యూత్ కాలనీలకి చెందిన కాంగ్రెస్ మరియు బిజెపి పార్టీ లకి చెందిన పలువురు నాయకులు, కార్యకర్తలు డివిజన్ బీఆర్ఎస్ అధ్య శేరిలింగంపల్లిని అన్ని విధాల తీర్చిదిద్దిన ఘనత గాంధీకే దక్కుతుందని మియాపూర్ డివిజన్ కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్ అన్నారు. శుక్రవారం ఆయన డివిజన్ పరిధిలోని ఎఫ్ సి ఐ కాలనీలో ఇంటింటి ప్రచారం నిర్వహిం చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలో ప్రజలు సుఖవంతమైన ప్రయాణాన్ని చేసేందుకు బస్తీలో, కాలనీలో మెరుగైన సీసీ రోడ్లు, డ్రైనేజీ వ్యవస్థను అన్ని విధాల అభివృఎద్ధి చేయడం జరిగిందని, ప్రజల సంక్షేమానికి నిరతంరం కృఎషి చేస్తు, ప్రజల సమస్యలను పరిష్కరించేందుకు అహర్నిశలు శ్రమిస్తున్న నాయకుడు గాంధీ అని అన్నారు. భారీ మెజార్టీతో శేరిలింగంపల్లిలో బీఆర్ఎస్ జెండా ఎగురవేసి ముఖ్యమంత్రి కేసీఆర్కు కానుకగా అందిస్తామని అన్నారు. క్షులు బాలింగ్ గౌతమ్ గౌడ్ ఆధ్వర్యంలో విప్ గాంధీ సమక్షంలో బీఆర్ఎస్లో చేరారు. ఈ మేరకు వారికి గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. గాంధీ మాట్లాడుతూ సబ్బం డ వర్ణాలు బీఆర్ఎస్ వైపే ఉన్నారని, వారి ఆశీర్వాదం తో హ్యాట్రిక్ విజయం తథ్యమన్నారు. ప్రజా సంక్షేమం కోసం చిత్తశుద్ధితో కృఎషి చేసిన ఏకైక సీఎం కేసీఆర్ అని, రాబోయే రోజులలో మరిన్ని సంక్షేమ పథకాలు ప్రజలందరికి చేరనున్నాయని గాంధీ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ లో చేరిన ముఖ్య నాయకులు ఇమ్రాన్, ఆయుబ్, నవీద్, ఇలియాస్, రహీం, అరిఫ్, ఆసీఫ్, సీను, దాసు, కృఎప, హమీద్,కాజా మియా,రఫిక్, జావీద్, గిరి, సురేష్, సురేష్ నాయక్,సద్దాం మరియు వారి అనుచలు తదితరులు చేరారు.



## ఎ.ఎస్ రావ్ నగర్ డివిజన్‌లో గడప గడపకు కాంగ్రెస్



కాప్రా, మేజర్‌న్యూస్ : ఎ.ఎస్ రావ్ నగర్ డివిజన్ లో కాంగ్రెస్ పార్టీ గడప గడపకు కాంగ్రెస్ పార్టీ ప్రచారం నిర్వహించింది. ఉప్పల్ కార్పొరేటర్ రజితక్క కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి పరమేశ్వర్ రెడ్డి విజయం కోసం ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## శేరిలింగంపల్లిని అన్ని విధాల తీర్చిదిద్దిన ఘనత గాంధీకే దక్కుతుంది : ఉప్పలపాటి శ్రీకాంత్



మియాపూర్,మేజర్ న్యూస్ : శేరిలింగంపల్లిని అన్ని విధాల తీర్చిదిద్దిన ఘనత గాంధీకే దక్కుతుందని మియాపూర్ డివిజన్ కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్ అన్నారు. శుక్రవారం ఆయన డివిజన్ పరిధిలోని ఎఫ్ సి ఐ కాలనీలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలో ప్రజలు సుఖవంతమైన ప్రయాణాన్ని చేసేందుకు బస్తీలో, కాలనీలో మెరుగైన సీసీ రోడ్లు, డ్రైనేజీ వ్యవస్థను అన్ని విధాల అభివృఎద్ధి చేయడం జరిగిందని, ప్రజల సంక్షేమానికి నిరతంరం కృఎషి చేస్తు, ప్రజల సమస్యలను పరిష్కరించేందుకు అహర్నిశలు శ్రమిస్తున్న నాయకుడు గాంధీ అని అన్నారు. భారీ మెజార్టీతో శేరిలింగంపల్లిలో బీఆర్ఎస్ జెండా ఎగురవేసి ముఖ్యమంత్రి కేసీఆర్కు కానుకగా అందిస్తామని అన్నారు.




కాప్రా, మేజర్‌న్యూస్ : కుషాయిగూడ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు బీఆర్ఎస్ నాయకులు సింగిరెడ్డి సోమశేఖర రెడ్డి, ప్రధాన కార్యదర్శి పానగట్ల చక్రపాణి గౌడ్ గార్ల ఆధ్వర్యంలో భజన్ మందిర్ లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఉప్పల్ బీఆర్ఎస్ అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి గారికి సంపూర్ణ మద్దతు తెలుపుతూ ఏకగ్రీవ తీర్మానం చేసిన కుషాయిగూడ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రతినిధులు. సమావేశంలో కుషాయిగూడలో ఉన్నటువంటి అనేక సమస్యలను వారి దృఎష్టికి తీసుకరావడం తన దృఎష్టికి తీసుకొచ్చిన సమస్యలను తప్పకుండా పరిష్కరిస్తానని బండారి లక్ష్మారెడ్డి గారు హామీ ఇచ్చారు. ట్రస్ట్ ద్వారా ఎన్నో పేద కుటుంబాలకు సేవ చేసిన బండారి లక్ష్మారెడ్డి గారి కారు గుర్తుకు ఓటు వేసి, ఉప్పల్ నియోజకవర్గం నుండి భారీ మెజారిటీతో గెలిపించి అసెంబ్లీకి పంపిస్తాం అంటూ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్ష కార్యవర్గమంతా కలిసి ఏకగ్రీవంగా తీర్మానం చేశారు. ఈ కార్యక్రమంలో పండాల శివకుమార్ గౌడ్, చిత్తుల కిషోర్ గౌడ్ , వాసుదేవ ముదిరాజ్, పంజాల బాబు, చల్లా వెంకటేష్, బాలనర్సింహా, కూరెల్లి రఘు, వర్రపసాద్, అనిల్ గుప్తా, జి. కృఎష్ణ కుమార్, నర్సింగ్ రావు, చల్లా వీరేశం, బ్యాటరీ గోపాల్, దినేష్, కార్తీక్, బుడంపల్లి వెంకటేష్, సారా అనిల్ తదితరులు పాల్గొన్నారు.

# శేరిలింగంపల్లి అభివృద్ధి కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యం

- రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని ప్రజలందరూ ఆశీర్వదించండి
- అభివృద్ధి చేసేందుకు అవకాశం కల్పించడి
- కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే ఆరు గ్యారెంటీ పథకాలు అమలు చేస్తాం
- కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి జగదీశ్వర్ గౌడ్



కూకట్ పల్లి మేజర్ న్యూస్, శేరిలింగంపల్లి నియోజకవర్గం అభివృాఎద్ధి కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమవుతుందని ఈ ప్రాంతాన్ని అభివృాఎద్ధి చేసేందుకు ఒక్క అవకాశం కల్పించాలని కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి వి జగదీశ్వర్ గౌడ్ తెలిపారు. వివేకానంద నగర్ డివిజన్లో ప్రచారం లో టిడిపి నాయకులు తో కలిసి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. వివేకానంద నగర్ లోని వెంకటేశ్వర స్వామి ఆలయం, సుమిత్ర నగర్ అమ్మవారి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి ప్రచారంను ప్రారంభించారు. ప్రచారంలో సీనియర్ నాయకులు ముక్క రూపానందరెడ్డిని జగదీశ్వర్ గౌడ్ మర్యాదపూర్వకంగా కలిసి తనకు మద్దతు తెలపాలని కోరారు. అనంతరం డివిజన్లో ఇంటింటికి తిరుగుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే ఆరు గ్యారెంటీ పథకాలను వందరోజుల్లో అమలు చేస్తుందని ప్రజలకు వివరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ శేరిలింగంపల్లి నియోజకవర్గ అభివృాఎద్ధికి ఆమడ దూరంలో ఉందని అన్నారు. గతంలో కాంగ్రెస్ పార్టీ హాయంలో జరిగిన అభివృాఎద్ధి తప్ప ఎలాంటి అభివృాఎద్ధికి నోచుకోలేదన్నారు. మహాలక్ష్మి పథకం ద్వారా ప్రతీ నెలా మహిళలకు రూ. 2500 అందిస్తామని చెప్పారు. అంతేకాకుండా ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పిస్తామని చెప్పారు. రూ.500 లకే గ్యాస్ సిలిండర్ అందజేస్తామన్నారు. గృాఎహ జ్యోతి ద్వారా ప్రతీ ఇంటికి 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ అందిస్తామని చెప్పారు. తెలంగాణలో కాంగ్రెస్ అధికారంలోకి రావడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. ఈనెల 30న జరిగే సార్వత్రిక ఎన్నికల్లో చేతి గుర్తుకు ఓటు వేసి నన్ను గెలిపించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు, టీడిపి సీనియర్ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ఎంఐఎం పార్టీకి ఓటమి భయం పట్టుకుంది



హైదరాబాద్ మేజర్ న్యూస్ :: – పోలీసులు ఎంఐఎం తొత్తులుగా మారారు – ఓల్డ్ మలక్పేట్ లో కాంగ్రెస్ అభ్యర్థి షేక్ అక్బర్ పాదయాత్ర ఎంఐఎం పార్టీ కి ఓటమి భయం పట్టుకుందని, దాంతోనే పోలీసులను అడ్డం పెట్టి గెలివాలనే కుట్ర చేస్తున్న రని మలక్పేట్ కాంగ్రెస్ అభ్యర్థి షేక్ అక్బర్ ఆరోపించారు. శుక్రవారం ఓల్డ్ మలక్ పేట్ డివిజన్ లోని శంకర్ నగర్, రానిబాగ్, రేస్ కోర్స్ రోడ్డు, దోబీగల్లీ, పక్కిర్ గల్లీ, విజయ్ నగర్, చీమెనేనే బడా, ఓల్డ్ పోస్ట్ ఆఫీస్ ప్రాంతాలలో పాదయాత్ర నిర్వహించారు. డివిజన్ లో కొత్త రోడ్లు కూడా వేయలేని పరిస్థితులలో ఎంఐఎం ఎమ్ ఎల్ ఏ వున్నారని, ఎంఐఎం పార్టీకి పేదల ఓట్లు కావాలి కాని వాళ్ళ అభివృాఎద్ధి మాత్రం వద్దని అనుకుంటూ తమను పట్టించుకోవడం లేదని ప్రజలు అక్బర్ వద్ద ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా అక్బర్ మాట్లాడుతూ పేద విద్యార్థులు చదుకోవడానికి స్కూల్ లేదు, వర్ష కాలంలో ఎప్పుడు వర్షం నీరు ఇళ్ల లోకి వస్తుందోనని ప్రజలు ఆందోళన లో వున్నారని అన్నారు. కాంగ్రెస్ పార్టీ కి ప్రజల నుంచి వస్తున్న స్పందన చూసి ఎంఐఎం ఎమ్మెల్యే తట్టుకోలేక తమ ప్రచారానికి అడ్డంకులు సృాఎష్టిస్తున్నారని అన్నారు. ఎన్ని అడ్డంకులు సృాఎష్టించినా మలక్ పేట్ లో గెలిచేది కాంగ్రెస్ పార్టీ అని అన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ ప్రెసిడెంట్ షెకిల్, నాయకులు రాజశేఖర్ రెడ్డి, బాబు శ్రీను, జాఫర్, రాధిక తదితరులు పాల్గొన్నారు. పాదయాత్ర అనంతరం అక్కబార్బాగ్ లోని మజీద్ లో ప్రార్ధనలు చేశారు. **అక్బర్బాగ్ లో ఉద్రిక్తత..** ఎమ్ఐఎమ్ కార్యకర్తలుగా వారికి తొత్తులుగా పోలీసులు మారిపోయారని కాంగ్రెస్ అభ్యర్థి షేక్ అక్బర్ ఆరోపించారు. శుక్రవారం అక్బర్బాగ్ లో మజీద్ కు ప్రార్ధనలు ముగించుకొని బయటకు వచ్చామని రోడ్డు పై ఉండగా ప్రార్థనల నుంచి బయటకు వస్తున్న వారిని పలకరిస్తున్నామన్నారు. ఇంతలో చాధర్ఘాట్ ఇన్స్పెక్టర్ ప్రకాష్ రెడ్డి తన బృాఎందం తో వచ్చి తమ పై దురుసుగా మాట్లాడరని ఆరోపించారు. మజీద్ లో ఇమామ్ ఎంఐఎం ప్రచారం చేయగా, రోడ్డు పై మేము ఉన్న చోట ఎంఐఎం ప్రచారం జరువుతుందని, వాళ్లను నిలువరించాల్సిన పోలీసులు ఎంఐఎం ప్రచారం చేసే వాళ్ళ ను ప్రోత్సహిస్తూ మా పై దుర్సుగా మాట్లాడుతూ అక్కడి నుంచి వెళ్లి పోవాలంటూ హుకుం జారీ చేస్తూ, మా పై దాడి కి యత్నించ్చారని ఆరోపించారు. ఇన్స్పెక్టర్ పై చర్యలు తీసుకోవాలని హైదరాబాద్ సీపీ, ఎన్నికల అధికారులకు పిర్యాదు చేశామన్నారు.

# జూబ్లీహిల్స్‌లో కాంగ్రెస్ అభ్యర్థి అజహరుద్దీన్‌ని గెలిపించండి

### శ్రీకృాఎష్ణ నగర్ లో ప్రచారం నిర్వహించిన జూబ్లీహిల్స్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి నవీన్ యాదవ్

జూబ్లీహిల్స్, మేజర్ న్యూస్: జూబ్లీహిల్స్ లో కాంగ్రెస్ అభ్యర్థి అజహరుద్దీన్ ని గెలిపించాలని, జూబ్లీహిల్స్ నియోజకవర్గం లో కాంగ్రెస్ పార్టీ ని గెలిపించాలని జూబ్లీహిల్స్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి నవీన్ యాదవ్ పేర్కొన్నారు. యూసుఫ్ గూడా డివిజన్ శ్రీకృాఎష్ణ నగర్ ప్రాంతాలలో ప్రచార కార్యక్రమం నిర్వహించారు. ఓట్ల కోసం, మరొకసారి ప్రజలను మోసం చేయడానికి బిఆర్ఎస్ వాళ్ళు వస్తున్నారని ప్రజలందరూ ఈ విషయాన్ని గమనించి వారికి బుద్ధి చెప్పాలని ప్రజలను కోరారు. రాష్ట్రాన్ని అప్పుల తెలంగాణ గా మార్చిన బిఆర్ఎస్ కి ప్రజలు బుద్ధి చెప్పాలని , కాంగ్రెస్ పార్టీ 6 గ్యారంటీల కార్డును ప్రజలకు వివరిస్తూ, బిఆర్ఎస్ ప్రభుత్వ వైఫల్యాలను ప్రజలకు వివరిస్తూ బీసీ బందు, మైనారిటీ బందు, పథకాలను బిఆర్ఎస్ బంధు లాగా బిఆర్ఎస్ నాయకులు,కార్యకర్తలకు ఇచ్చుకుంటున్నారని ఆరోపించారు వచ్చే ప్రభుత్వం కాంగ్రెస్ పార్టీ ఏర్పాటు చేస్తుందని, ధనిక రాష్ట్రంగా ఉన్న తెలంగాణ రాష్ట్రాన్ని కెసిఆర్ అప్పుల తెలంగాణగా చేసింద్రు అని, గత టిఆర్ఎస్



ప్రభుత్వం పేదలకు ఇండ్లు కట్టుకోవడానికి ఆరు లక్షల రూపాయలు ఇస్తామని ఒక్క రూపాయి కూడా ఇవ్వలేదని, పేదలందరికీ కాంగ్రెస్ హాయంలోనే న్యాయం జరిగిందని నవీన్ యాదవ్ గుర్తు చేశారు. పార్లమెంటు సభ్యురాలు సోనియా గాంధీ తెలంగాణ రాష్ట్ర ప్రజల కోసం విడుదల చేసినటువంటి 6 గ్యారెంటీలను కరపత్రం ద్వారా ప్రజలకు తెలియజేయడం జరిగింది. అవినీతి తో కూరుకు పోయిన బిఆర్ఎస్ ప్రజా ప్రతినిధులని గద్దె దించాల్సిన సమయం వచ్చిందని చెప్పారు. కార్యక్ర మంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉపేంద్ర రెడ్డి, ఇ ఎల్ ,రామయ్య, పలు డివిజన్ల అధ్యక్షులు ,యూత్ కాంగ్రెస్ నాయకులు, ఎన్ఎస్యుఐ నాయకులు కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తలు, బస్తీ వాసులు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## 6 గ్యారంటీలను అమలు పరిచేది కాంగ్రెస్ మాత్రమే

### అజహరుద్దీన్ కి మద్దతుగా శ్రీకృష్ణ నగర్‌లో ఇంటింటా ప్రచారం



జూబ్లీహిల్స్, మేజర్ న్యూస్: రాష్ట్ర అభివృాఎద్ధి కి, పేదప్రజల సంక్షేమానికి కాంగ్రెస్ పార్టీ 6 గ్యారంటీలను అమలు పరుస్తుందని యూసుఫ్ గూడా డివిజన్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కిషోర్, రంజిత్ రెడ్డి, లియాఖత్ అలీ ఖాన్, రామ్ లక్ష్మణ్ పేర్కొన్నారు. శుక్రవారం జూబ్లీహిల్స్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి అజహరుద్దీన్ కి మద్దతుగా యూసుఫ్ గూడా డివిజన్ శ్రీకృాఎష్ణ నగర్ బి బ్లాక్ , సి బ్లాక్ లో ఇంటింటా కాంగ్రెస్ ప్రచారం నిర్వహించారు. భారత క్రికెట్ మాజీ కెప్టెన్ అజహరుద్దీన్ ని జూబ్లీహిల్స్ నుంచి కాంగ్రెస్ అభ్యర్థి గా గెలిపించాలని కోరారు.

## వ్యక్తిగత క్రమశిక్షణతోనే మన లక్ష్యాన్ని చేరుకోవచ్చు




ఖైరతాబాద్ మేజర్ న్యూస్ :విద్యార్థులు వ్యక్తిగత క్రమశిక్షణ, సమయపాలన, పుస్తక పఠనం వంటి వాటిని అలవర్చుకుంటే ఉన్నత శిఖరాలను అధిరోహించగలుగుతారని యూనివర్సిటీ ఆఫ్ హైదరాబాద్ ప్రొఫెసర్ జిలానీ సూచించారు. ఆరోరా కాలేజీలో ఆలాప్ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ప్రసంగించారు. వివిధ రంగాలలో ఉన్నత శిఖరాల అధిరోహించిన వ్యక్తుల జీవిత చరిత్ర తెలుసుకోవడం ద్వారా ఎంతో ప్రేరణ లభిస్తుందని అన్నారు. విద్యార్థులు కేవలం పుస్తకాలకే పరిమితం కాకుండా సామాజిక అంశాల పట్ల అవగాహన కలిగి ఉండాలన్నారు. నైతిక విలువలతో కూడిన విద్య బుద్ధులను అందించడం ద్వారా మంచి సమాజ నిర్మాణం ఏర్పడుతుందని అన్నారు. ఈసందర్భంగా ఎంబీఏ, ఎంసీఏ రూపొందించిన డీవీడీని క్వానిట్ టెక్నో సాఫ్ట్ సీఈఓ అమర్నాథ్, కాలేజీ ప్రిన్సిపల్ ప్రధోష్ చంద్ర పట్నాయక్ లతో కలిసి ఆవిష్కరించారు. అనంతరం కార్యక్రమాల్లో భాగంగా నిర్వహించిన పోటీల్లో విజేతలుగా నిలిచిన విద్యార్థులకు బహుమతులను అందజేశారు.

## తొలగించిన 26 కులాలను బీసీ జాబితాలో చేర్చాలి

### తెలంగాణ తూర్పు కాపు వెల్ఫేర్ అసోసియేషన్ డిమాండ్



హిమాయత్ నగర్ మేజర్ న్యూస్ : బీఆర్ఎస్ ప్రభుత్వం 2014లో జీవో నెంబర్ 3 ద్వారా తెలంగాణలోని వెనకబడిన 26 కులాలను బీసీ జాబితాలో నుండి తొలగించి తమ కుటుంబాలకు అన్యాయం చేసిందని తెలంగాణ తూర్పు కాపు వెల్ఫేర్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు జల్లు హేమ సుందర్ రావు ఆవేదన చెందారు .ఈ మేరకు బషీర్బాగ్ ప్రెస్ క్లబ్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో కావు సంఘం ప్రధాన కార్యదర్శి తుమరాడ శ్రీనివాస్ నాయుడు, కార్యవర్గ సభ్యులు శేషాద్రి నాయుడుల తో కలిసి మాట్లాడారు. తొలగించిన 26 కులాలను బీసీ జాబితాలో ఏ పార్టీ చేర్చితే ,ఆ పార్టీకి రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో మద్దతు తెలువుతామని ప్రకటించారు. తూర్పు కావులు తెలంగాణలో 10 లక్షలు ఉంటే 26 కులాలకు చెందిన బీసీ వారు 30 లక్షల కొరకు ఉంటారని వెల్లడించారు తాము తెలంగాణలోని 45 నియోజకవర్గాలలో అభ్యర్థుల గెలువు ఓటములను నిర్ణయించే సత్తా తమకు ఉందని చెప్పారు. 2018 ఎన్నికలకు ముందు కేటీఆర్ కు తాము అనేకమార్లు వినతి పత్రాలు అందజేశామని తెలిపారు .ఆ సమయంలో తమ సమస్యను పరిష్కరిస్తామని హామీ ఇచ్చిన బీఆర్ఎస్ ప్రభుత్వం మాట తప్పిందని ఆక్రోశించారు. రాబోవు అసెంబ్లీ ఎన్నికల్లో తమ సమస్యను పరిష్కరించే పార్టీలకు మద్దతు ఇచ్చేందుకు నేడు మూసాపేటలో ఆత్మీయ సమ్మేళనం నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ సమ్మేళనంలో అన్ని పార్టీల నేతలు, కుల సంఘాల పెద్దలతో చర్చించి తమ భవిష్యత్ కార్యాచరణను ప్రకటిస్తామని వెల్లడించారు.

# సుధీర్ రెడ్డి కబ్జా బాగోతాన్ని బయటపెడతాం

- సుధీర్ రెడ్డి అవినీతి చిట్టా రెడీగా ఉంది... త్వరలోనే ప్రజల ముందు పెడతాం
- తన ఇంట్లో వంట మనిషికి, డ్రైవర్‌కు, ఫోటోగ్రాఫర్ కు, వాచ్ మెన్‌కు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు...
- కానీ నియోజకవర్గ ప్రజలకు మాత్రం దక్కని డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు
- ఎల్బీనగర్ బిజెపి ఎమ్మెల్యే అభ్యర్థి సామ రంగారెడ్డి
- చంపాపేట డివిజన్ కార్పొరేటర్ వంగా మధుసూదన్ రెడ్డి



దిల్ సుఖ్ నగర్, మేజర్ న్యూస్ : ఎల్ బీ నగర్ ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి అవినీతి బాగోతం పైన బీజేపీ ఎల్ బీ నగర్ కార్పొరేటర్లు, బీజేపీ ఎమ్మెల్యే అభ్యర్థి సామ రంగా రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా చంపాపేట్ డివిజన్ కార్పొరేటర్ వంగ మధు సూదన్ రెడ్డి మాట్లాడుతూ ప్రజా ప్రతినిధిగా ప్రజల కోసం అలోచించన చెయ్యాల్సిన ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి తన అవినీతి ఆకలితో కడుపు నింపుకోవడానికి చివరకు వంట మనిషి డ్రైవర్ ఫోటో గ్రాఫర్ వాచ్ మేన్ పేరు తో కూడా ప్రభుత్వ సొమ్మును మింగుతున్నాడని ఆరోపించారు . తన భీనామీలకు తన ఇంట్లో పని చేసే వాళ్లకు డబుల్ బేడ్రూమ్ వస్తాయి కానీ నియోజకవర్గంలో పేదలకు మాత్రం డబుల్ బేడ్రూమ్ లు రావన్నారు . మూసి రివర్ చేర్మెన్ గా తన ఆఫీస్ లో పని చెయ్యడానికి ప్రభుత్వం నుండి జీతాలు వాళ్ళ ఇంట్లో పని చేసే వారి మీదనే తీసుకుంటున్నాడని తెలిపారు . అత్తమామ పేరు మీద సీఎం రిలీఫ్ ఫండ్ 19లక్షలు జీతాల పేరు మీద లక్షల రూపాయలు స్వాహ చేశారన్నారు . త్వరలో సుదీర్ రెడ్డి ఖాబ్జాల బాగోతం కూడా బయట పెడ్తమని అన్నారు. ఇలాంటి ఎమ్మెల్యే ను ఎల్ బీ నగర్ ప్రజలు క్షమించరని అన్నారు. ఓటు ద్వారా తగిన బుద్ది చెప్పుతారని అన్నారు. బీజేపీ ఎల్ బీ నగర్ డివిజన్ లోని ప్రతి కార్పొరేటర్ రంగా రెడ్డి గెలువు కోసం పని చేస్తారని అన్నారు. ఒక ఖబ్జా కోరు అవినీతి పరుడు అధికారాన్ని స్వార్ధం కోసం కుటుంబం కోసం వాడుకునే వ్యక్తి తన చుట్టాలకు బినామీలకు పని వాళ్లకు కార్యకర్తలకు డబుల్ బేడ్రూమ్ ఇప్పించుకున్నాడని అన్నారు. అవి 8లక్షలకు అమ్ముకున్నారని అన్నారు. ఈ సందర్భంగా సామ రంగారెడ్డి గారు మాట్లాడుతూ సుదీర్ రెడ్డి అన్యాయాల చిట్టా రెడీగా ఉందని ప్రజా కోర్టులో దోషిగా నిలబెట్టి తీరుతం అన్నారు. సుదీర్ రెడ్డి బాధితులకు అండగా ఉంటాం వాళ్ళ బినామీల ఖబ్జా దోపిడీ బాగోతాన్ని బయట పెట్టితీరుతం అన్నారు. ప్రజలు బీజేపీ వైపు చూస్తున్నారు బీజేపీ పార్టీ ఏ అవినీతి పరుడిని వదలదన్నారు. ఖబ్జా దారులను అస్సలు వదలదని అన్నారు. అన్నింటిని మిత్తితో సహా కక్కిస్తాం అని ఎల్ బీ నగర్ ప్రజలకు అభివృఎద్ధి పరంగా అన్ని రకాలుగా బీజేపీ కార్పొరేటర్, ప్రజల ఆశీర్వాదంతో ఎమ్మెల్యే గా సామ రంగారెడ్డి కలసి కట్టుగా అభివృఎద్ధి పైన ద్రుష్టి పెడ్తం అని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయికోటి పవన్, కుమార్ కొప్పుల నర్సింహా రెడ్డి, వెంకటేశ్వర్ల రెడ్డి, సురేందర్ యాదవ్ బద్దం ప్రేమ్ మహేశ్వర్ రెడ్డి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వన్నల్లి శ్రీనివాస్ రెడ్డి అసెంబ్లీ కన్వీనర్ కొత్త రవీందర్ గౌడ్ పాల్గొన్నారు.

### కొల్లాపూర్ ఇండిపెండెంట్ ఎమ్మెల్యే అభ్యర్థి కర్నే శిరీషా అలియాస్

## బర్రెలక్కకు పోలీసు భద్రతను కల్పించాలంటూ హైకోర్టు ఆదేశం



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః తనకు, తన కుటుంబానికి ప్రాణహాని ఉందని,తమ కుటుంబానికి తగిన రక్షణ కల్పించాలంటూ కొల్లాపూర్ నియోజకవర్గంనుంచి ఇండిపెండెంట్ అభ్యర్థిగా ఎన్నికల్లో పోటీచేస్తున్న కర్నే శిరీషా అలియాస్ బర్రెలక్కా హైకోర్టును ఆశ్రయించి ంది. బర్రెలక్కా పిటిషన్‌ను స్వీకరించి,ఆమె పిటిషన్‌పై హైకోర్టు వాదనలు జరిగిన తర్వాత హైకోర్టు న్యాయస్థానం ఇండిపెండెంట్ ఏమ్మెల్యే అభ్యర్థి కర్నే శిరీషా అలియాస్ బర్రెలక్కాకు,ఆమె కుటుంబానికి ఏన్నికలు పూర్తి అయ్యేవరకు పూర్తిగా భద్రత కల్పించాలంటూ తెలంగాణ రాష్ట్ర హైకోర్టు శుక్రవారం రాష్ట్ర డి.జి.పి.,రాష్ట్ర ఏన్నికల కమీషన్‌కు ప్రత్యేకంగా ఆదేశాలు జారీ చేసింది. పోలీసులు కేవలం గుర్తింపు పొందిన పార్టీల అభ్యర్థులకే భద్రత కల్పిస్తే సరిపోదని, ఏన్నికల్లో పోటీ చేస్తున్న ఇండిపెండెంట్ అభ్యర్థుల్లో ఏవరికైనా ప్రాణహాని ఉంటే,వారికికూడ తప్పని సరిగ్గా భద్రత కల్పించవల్సిన బాధ్యత పోలీసు శాఖ,ఏన్నికల కమీషన్‌మీద ఉందంటూ హైకోర్టు ధర్మాసనం అభిప్రాయపడింది. పోలీసులు కేవలం వాహనాలను ఆపి,డబ్బులను చెకింగ్ చే స్తే సరిపోదని,ఏన్నికల్లో పోటీచేస్తున్న వారికి భద్రత కల్పించవల్సింది పోయి,భద్రతకోసం పోలీసులను ఆశ్రయిస్తే, వారికి భద్రత కల్పించడంలో నిర్లక్ష్యం వహించడం సరియైందికాదని, ఏమాత్రం ఇండిపెండెంట్లకు భద్రత కల్పించకపోతే,కేంద్ర పోలీసు బలగాలద్వారా వారికి తగిన భద్రతను కల్పించవల్సి ఉంటుందని హైకోర్టు ధర్మాసనం ప్రత్యేకంగా పోలీసు శాఖ,ఏన్నికల కమీషన్‌లమీద తీవ్ర ఆగ్రహాన్ని వ్యక్తంచేసినట్లు తెలిసింది. **బర్రెలక్కా అలియాస్ కర్నే శిరీషాకు హైకోర్టు భద్రత కల్పించడంపట్ల హర్షం వ్యక్తం.....** తనకు,తన కుటుంబానికి ప్రాణహాని ఉందంటూ భద్రతకోసం కర్నే శిరీషా రాష్ట్ర హైకోర్టును ఆశ్రయించింది. రాష్ట్ర హైకోర్టు ఆమె పిటిషన్‌కు వెంటనే స్పందించి,కర్నే శిరీషాకు,ఆమె కుటుంబానికి వెంటనే రక్షణ కల్పించాలంటూ సంచలనాత్మకమైన తీర్పును ఇవ్వడమేగాక,రాష్ట్ర డి.జి.పి.,రాష్ట్ర ఏన్నికల కమీషన్‌మీద తీవ్ర ఆగ్రహాన్ని వ్యక్తంచేసినందుకు తెలంగాణ,ఆంధ్రప్రదేశ్ రాష్ట్రా లకు చెందిన బర్రెలక్కా అభిమానులు,ఆత్మీ యులు, నిరుద్యోగు లు,కొల్లాపూర్ నియోజకవర్గం ప్రజలు, వివిధ స్వచ్ఛంధ సంస్థలు, స్వచ్ఛంధ సంస్థలవారు ప్రత్యేకంగా రాష్ట్ర హైకోర్టుకు ధన్యవాదాలు తెలుపు తున్నారు. శుక్రవారం నగరంలోని రాష్ట్ర హైకోర్టు ప్రాంగణంలో బర్రెలక్కాకు మద్దతు ఇస్తున్న న్యాయ వాదులు, నగరవాసులు ఆనందాన్ని వ్యక్తం చేశారు.

## కూడలిలో గల స్వామి ఆరాధనలో ఉప్పల్ ఎమ్మెల్యే అభ్యర్థి శ్రీ బండారి లక్ష్మారెడ్డి



కాప్రా, మేజర్‌న్యూస్ : శ్రీ మద్విరాట్ పోతులూరి వీర్రబహ్మేంద్రస్వామి 415వ జయంతి మహోత్సవం సందర్భంగా మీర్పేట్ హెచ్ బి కాలనీ డివిజన్ పరిధిలోని హెచ్ బీ కాలనీ ప్రధాన కూడలిలో గల స్వామీ విగ్రహానికి పూలమాలలు వేసి ఆరాధనలో పాల్గొన్న ఉప్పల్ ఎమ్మెల్యే అభ్యర్థి శ్రీ బండారి లక్ష్మారెడ్డి, కార్పొరేటర్ జెరిపోతుల ప్రభుదాస్, మాజీ కార్పొరేటర్ గుండారవు శ్రీనివాస్ రెడ్డి. కాప్రా సర్కిల్ విశ్వబ్రాహ్మణ సంఘం అధ్యక్షులు నూతలపాటి మల్లికార్జున చారి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమము నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ గొల్లురీ అంజయ్య, డివిజన్ మాజీ అధ్యక్షులు వంజరి ప్రవీణ్, ఛైర్మన్ ఆర్. లక్ష్మీనారా యణ గౌరవ అధ్యక్షులు శ్రీనివాస్ చారి, ప్రధాన కార్యదర్శి సమన్ని మురళి చారి, కోశాధికారి శ్యాంసుందర్, సలహాదారు ఎస్. సత్యనారాయణ, వెంకటాద్రి, యు. మల్లికార్జున చారి, బాలయ్య చారి, విష్ణు చారి, పాండు చారి, జ్ఞానేశ్వర్రావు సంఘ సభ్యులు బ్రహ్మంగారి భక్తులు మరియు స్థానిక నాయకులు యాది రెడ్డి, నవీన్ గౌడ్, వూస రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## మైనార్టీల సంక్షేమానికి కట్టుబడి ఉన్నాం

### -ఎన్నికల ప్రచారంలో మాగంటి



వెంగళరావునగర్, మేజర్‌న్యూస్: మైనార్టీ సోదరుల సంక్షేమానికి బీఆర్‌ఎస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని జూబ్లీహిల్స్ బీఆర్‌ఎస్ అభ్యర్థి మాగంటి గోపీనాథ్ పేర్కొన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా శుక్రవారం శ్రీనగర్ కాలనీలోని మసీద్-ఏ-హుస్సేనీ దగ్గర జుమ్మాలో పాల్గొని మైనార్టీ సోదరులతో ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా కేసీఆర్ ప్రవేశపెట్టిన మైనార్టీ పథకాల గురించి తెలియజేసి మ్యానిఫెస్టో కాపీలు అందజేశారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు అప్పూఖాన్, ప్రధాన కార్యదర్శి మధుయాదవ్, సోమాజిగూడ కార్పొరేటర్ వనం సంగీత యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్‌కు ఓటేస్తే డ్రైనేజ్‌లో వేసినట్టే

### : బీజేపీ అభ్యర్థి కూన శ్రీశైలం గౌడ్



జీడిమెట్ల మేజర్ న్యూస్ : పొరపాటున కాంగ్రెస్ కు ఓటేస్తే, అవన్నీ డ్రైనేజ్ లో వేసినట్టేనని, దయచేసి కాంగ్రెస్ ట్రాప్ లో పడొద్దని కోరుతున్నానని బీజేపీ అభ్యర్థి కూన శ్రీశైలం గౌడ్ అన్నారు. శుక్రవారం దుండిగల్ మున్సిపాలిటీ పరిధిలోని బహదూర్ పల్లి, ఇందిరమ్మ కాలనీ, బౌరంపేట్ లలో కుత్బుల్లాపూర్ బీజేపీ అభ్యర్థి కూన శ్రీశైలం గౌడ్ ఎన్నికల ప్రచారం చేపట్టారు. బీజేపీ ప్రచారానికి పెద్ద ఎత్తున ప్రజలు విచ్చేసి, కూన శ్రీశైలం గౌడ్ మద్దతుగా నిలిచారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదలకు ఇండ్లు, రేషన్ కార్డులు పెన్షన్లు ఇండ్ల పట్టాలు ఇప్పించే బాధ్యత తనదని తెలిపారు. కొంపల్లి నుండి దూలపల్లి, బహదూర్ పల్లి వరకు రోడ్డు పనులను యుద్ధప్రాదిపకన పూర్తి చేస్తామన్నారు. బోరంపేట్ లోని భూనిర్వాసితులకు అండగా ఉంటామన్నారు. నియోజకవర్గంలో కార్పొరేట్ ఆసుపత్రులకు దీటుగా 100 పడకల ఆసుపత్రిని ఏర్పాటు చేస్తామని అన్నారు. ప్రభుత్వ వ్యతిరేఖ ఓట్లన్నీ చీల్చేందుకు కాంగ్రెస్, బీఆర్ఎస్ లు కుట్రలు చేస్తున్నాయని అన్నారు. ఈనెల 30 తేదీన జరిగే ఎన్నికల్లో కమలం పువ్వు గుర్తుకు ఓటేసి తనను ఎమ్మెల్యేగా గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు మల్లేష్ యాదవ్, దాసరి శ్యామ్ రావ్, రాము గౌడ్, పీసరి కృఎష్ణా రెడ్డి, పిట్ల లక్ష్మణ్, శ్రీనివాస్, నర్సింహా చారి, జనసేన నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున ప్రజలు పాల్గొన్నారు.



,శృతిలయ ఆర్ట్స్ అకాడమీ ఆధ్వర్యంలో రవీంద్రభారతిలో సత్యసాయి జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి.కోలేటి దామోదర్ తెలంగాణ పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ ఛైర్మెన్,లంకా లక్ష్మీనారాయణ,సుధాకర్ గుప్తపా ల్గొన్నారు.పొత్తూరి రంగారావుకు కల్చరల్ ఐకాన్ పురస్కారాన్ని ప్రదానం చేసి ఘనంగా సత్కరించారు. గాయని శృతిలయ ఆమని, రాజన్ ఆధ్వర్యంలో సినీసంగీత విభావరి జరిగింది. **-ముషీరాబాద్/రవీంద్రభారతి,మేజర్‌న్యూస్**

# గాంధీని భారీ మెజార్టీతో గెలిపించుకుంటాం

## గాంధీకి మద్దతు ప్రకటించిన చందానగర్ డివిజన్ పలు కాలనీ వాసులు



చందానగర్,మేజర్ న్యూస్ : శేరిలింగంపల్లి నియోజకవర్గం బీఆర్ఎస్ అభ్యర్థి అరెకపూడి గాంధీకి చందానగర్ డివిజన్ లోని పలు కాలనీ వాసులు సంపూర్ణ మద్దతు ప్రకటించారు.. శుక్రవారం సమావేశమై తమ మద్దతు నిర్ణయాన్ని ప్రకటించారు.ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే అభ్యర్థి అరెకపూడి గాంధీ,కార్పొరేటర్ మంజుల రఘునాథ్ రెడ్డితో కలిసి పాల్గొన్నారు.అనంతరం ఆయన మాట్లాడుతూ .తనకు మద్దతు ప్రకటించిన కాలనీ వాసులకు ఆయన ధన్యవాదాలు తెలిపారు.శేరిలింగంపల్లి నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో రూ.9 వేల కోట్లతో అభివృద్ధి చేశామని అన్నారు. మరోసారి ఆశీర్వదించి భారీ మెజార్టీతో గెలిపించాలని గాంధీ కోరారు.దేశంలో ఎక్కడా లేని విధంగా రాష్ట్రాన్ని అన్ని విధాల అభివృఎద్ధి చేసిన సీఎం కేసీఆర్కు ప్రతి ఒక్కరు మద్దతుగా నిలిచి బీఆర్ఎస్ గెలువునకు కృఎషి చేయాలని అన్నారు.ప్రత్యేక రాష్ట్రం సిద్ధించిన అనంతరం సీఎం కేసీఆర్ ప్రణాళికా బద్ధంగా తెలంగాణను అభివృఎద్ధి చేసి.. దేశంలోనే అగ్రగామిగా నిలిపారని తెలిపారు. నేడు ఏ గ్రామంలో చూసినా సీసీ రోడ్లు, అంతర్గత డ్రైనేజీలు, వీధి దీపాలు, విశాలమైన లింకు రోడ్లు ఏర్పడ్డాయన్నారు. తెలంగాణ ప్రభుత్వం అందించిన ఇంటింటికీ తాగునీరు, రైతుబంధు, రైతు బీమా, ఆసరా పింఛన్లు, దళితబంధు, కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్, సీఎం రిలీఫ్ ఫండ్.. తదితర పథకాలతో ఇంటింటికీ లబ్ధి చేకూరిందని తెలిపారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, బీఆర్ఎస్ పార్టీ అనుబంధ సంఘాల ప్రతినిధులు, శ్రేయభిలాషులు ,అభిమానులు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# కాంగ్రెస్ సునామీలో బిఆర్ఎస్ గల్లంతు

● ప్రజాబలానికి-ధనబలానికి మధ్య జరుగుతున్న పోరాటం ● అల్లాపూర్ డివిజన్‌లో బండి రమేష్ పాదయాత్ర



అల్లాపూర్, మేజర్ న్యూస్ : కాంగ్రెస్ పార్టీ సునామీలో బీఆర్ఎస్ పార్టీ గల్లంతవుతుందని కూకట్‌పల్లి కాంగ్రెస్ అభ్యర్థి బండి రమేష్ అన్నారు. శుక్రవారం ఆయన అల్లాపూర్ డివిజన్‌లో కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ప్రచార పాదయాత్ర పాల్గొన్న బండి రమేష్ మాట్లాడుతూ ప్రజాస్వామ్య దేశంలో అధికారం ఎవరి సొత్తు కాదు అధికారాన్ని అడ్డుపెట్టుకొని కోందరు బలవంతులు ప్రజలను ఇబ్బందులు పెడుతూ అక్రమ కేసులు పెట్టడం చాలా బాధాకరం అన్నారు. చట్టాన్ని ఉపయోగించి అధికారుల దుర్వినియోగం చేస్తే భవిష్యత్తులో బారి మూల్యం చెల్లించుకోక తప్పదు అని హెచ్చరించారు. అదేవిధంగా కాంగ్రెస్ పార్టీ గెలువుకు పట్టం కట్టడం ఖాయం అని అన్నారు. ఈ పోరులో న్యాయమే గెలుస్తుంది అని అన్నారు. ప్రజాబలం ముందు ధనబలం ఎంత.. ఈ ఎన్నికలు న్యాయానికి అన్యాయానికి మధ్య జరుగుతున్న యుద్ధం.ఈ యుద్ధములో ప్రజలే గెలుస్తారు అని ఆశీస్తున్నాను అని తెలిపారు. తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చినందుకు ప్రజలకు విశ్వాసం ఉంది. కాంగ్రెస్ పార్టీ కీ ఓటు వేసి సోనియమ్మకు తెలంగాణ రాష్ట్రాన్ని గిఫ్ట్ ఇచ్చి ఋణం తీర్చుకుందామని ఆరాటపడుతుంటే ఓర్వలేక కొందరు అన్యాయంగా గుండాలతో అరాచకం చేస్తున్నారన్నారు. తెలంగాణ రాష్ట్రం కోసం చాలామంది ఉద్యమకారులు ప్రాణాలను కూడ లెక్కచేయక పోరాటం చేశారు కానీ తెలంగాణ వచ్చిన తరువాత మీ కుటుంబం మాత్రమే బాగుపడింది. మీ కుటుంబ పాలన ఈ రాష్ట్రంలో ఇంక చెల్లదు. కాంగ్రెస్ ప్రభుత్వం రాగానే మీరు చేసిన అక్రమాలని అవినీతిని బయటకు తీసి చరసాలకు పంపే బాధ్యత మేము తీసుకుంటాం అని అన్నారు ఈ సందర్భంగా సీనియర్ నాయకులు సయ్యద్ బబా, రేష్మా, జబ్బార్ ఖాన్, మోహిజ్, రాహుల్ భారతమ్మ తదితరులు పాల్గొన్నారు.



# సీఎం కేసీఆర్ పాలన రాష్ట్రానికి శ్రీరామ రక్ష : ఎమ్మెల్యే కేపీ వివేకానంద



జీడిమెట్ల మేజర్ న్యూస్ : అభివృద్ధి, సంక్షేమంలో రాష్ట్రం దూసుకుపోతున్నదని, సీఎం కేసీఆర్ పాలన దేశానికే ఆదర్శంగా నిలిచిందని, సీఎం కేసీఆర్ పాలన రాష్ట్రానికి శ్రీరామ రక్ష అని ఎమ్మెల్యే కేపీ వివేకానంద పేర్కొన్నారు. శుక్రవారం 132 - జీడిమెట్ల డివిజన్ స్ప్రింగ్ ఫీల్డ్ కాలనీలో ఎమ్మెల్యే కేపీ వివేకానంద ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కేపీ వివేకానంద మాట్లాడుతూ కుత్బుల్లాపూర్ లో గత తొమ్మిది ఏళ్ల కాలంలో ఏమి అభివృఎద్ధి జరిగిందని, ప్రశ్నించే ప్రతిపక్ష నాయకులకు నేడు కొంపల్లిలో శరవేగంగా జరుగుతున్న ఫ్లైఓవర్ నిర్మాణ పనులు కనిపించడం లేదా, బాచుపల్లి ఫ్లైఓవర్ నిర్మాణ పనులు కనిపించడం లేదా...? అని ప్రశ్నించారు. మీ ప్రతిపక్ష పార్టీలు 75 ఏళ్లలో తెలంగాణ ప్రాంతాన్ని ఎటువంటి అభివృఎద్ధి చేయకుండా, తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత సీఎం కేసీఆర్ మార్గదర్శకత్వంలో శరవేగంగా రాష్ట్రం అభివృఎద్ధి చెందుతుంటే, గత 75 సంవత్సర కాలంలో మీరు చేసింది ఏమిటో చెప్పుకోలేక బిఆర్ఎస్ పార్టీపైనే విమర్శలు చేస్తూ పగటివేషగాలలో ప్రజల మధ్యలో తిరుగుతున్నారని అన్నారు. నవంబర్ 30న జరిగే ఎన్నికల్లో ప్రజలు తిరిగి బిఆర్ఎస్ పార్టీకే పట్టం కడతారని అన్నారు. మనం సమస్యలను తీర్చి సంక్షేమం, అభివృఎద్ధి లక్ష్యంగా ముందుకు సాగే బిఆర్ఎస్ పార్టీని ముచ్చటగా మూడవసారి భారీ మెజార్టీతో హ్యాట్రిక్ విజయానందించాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో 132 డివిజన్ ఎన్నికల సమన్వయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలకు సేవచేయడానికి.. రాజకీయాల్లోకి వచ్చా

### ముమ్మారెడ్డి ప్రేమ్ కుమార్

### టీఆర్ఎస్ కాంగ్రెస్ పార్టీలో ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్రు



కూకట్ పల్లి మేజర్ న్యూస్, నాకు స్వార్థం లేదు ప్రజలకు సేవ చేయడానికి రాజకీయాల్లోకి వచ్చానని కూకట్పల్లి నియోజకవర్గం బిజెపి, జనసేన ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి ముమ్మారెడ్డి ప్రేమ్ కుమార్ అన్నారు. మియాపూర్ లోని నరెన్ గార్డెన్స్ లో బీజేపీ-జనసేన ఉమ్మడి సభా సమావేశానికి కేంద్ర మంత్రి ప్రకాష్ జవదేకర్, జనసేన అధ్యక్షులు పవన్ కళ్యాణ్ తో కలిసి , కూకట్ పల్లి నియోజకవర్గం బీజేపీ బలపరిచిన జనసేన అభ్యర్థి ముమ్మారెడ్డి ప్రేమ కుమార్ పాల్గొన్నారు . ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ పిఏసి అధ్యక్షుడు నాదెండ్ల మనోహర్ , బీజేపీ మేడ్చల్ జిల్లా (అర్బన్ ) అధ్యక్షులు పన్నాల హరీష్ రెడ్డి, కూకట్ పల్లి ఇంచార్జి మాధవరం కాంతారావు, అసెంబ్లీ కన్వీనర్ శ్రీకర్ రావు , రాష్ట్ర కార్య వర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వర రావు , శేరిలింగం పల్లి జనసేన బలపరచిన బీజేపీ అభ్యర్థి రవి కుమార్ యాదవ్ , జనసేన ప్రచార కార్యదర్శి సాగర్, ప్రోగ్రాం కమిటీ చైర్మన్ కళ్యాణం శ్రీనివాసరావు , తాడేపల్లి గూడెం జనసేన నాయకులు బొలిశెట్టి శ్రీనివాసరావు, కూకట్ పల్లి నియోజకవర్గం జనసేన డివిజన్ల అధ్యక్షులు , బీజేపీ డివిజన్ల అధ్యక్షులు, మహిళా నాయకులు , వీర మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# జూబ్లీహిల్స్‌లో మజ్లిస్ సత్తా చూపిస్తాం

### -ఎన్నికల్లో విజయం సాధిస్తాం



వెంగళరావునగర్, మేజర్‌న్యూస్: ఈ ఎన్నికల్లో జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో విజయం సాధించి తమ సత్తా ఏంటో చూపిస్తామని ఆలిండియా మజ్లిస్ ఇత్తేహాదుల్ ముస్లిమీన్ (ఏఐఎంఐఎం) పార్టీ అధినేత అసదుద్దీన్ ఓవైసీ పేర్కొన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా జూబ్లీహిల్స్ నియోజకవర్గంలోని షేక్‌పేట్ డివిజన్‌లో శుక్రవారం ఏర్పాటు చేసిన భహిరంగ సభకు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఓవైసీ మాట్లాడుతూ నియోజకవర్గంలో ముస్లిం ఓటర్లు పెద్ద ఎత్తున ఉన్నారని, వారి ఓటు బ్యాంకుతోపాటు వివిధ వర్గాల వారు కూడా తమ పార్టీ పట్ల ఆకర్షితులవుతున్నారన్నారు. అంతేగాక కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చేస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలకు విసుగెత్తి ప్రజలంతా నేడు మజ్లిస్ పార్టీని గెలిపించుకోవాలని చూస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. కార్యక్రమంలో జూబ్లీహిల్స్ మజ్లిన్ ఎమ్మెల్యే అభ్యర్థి రషీద్ ఫరాజుద్దీన్, జూబ్లీహిల్స్ ఇంచార్జ్ అన్వర్ సాదత్ తదితరులతోపాటు పెద్ద ఎత్తున మైనార్టీ యువత పాల్గొన్నారు.



నిబద్ధత చిత్తశుద్ధి గల వ్యక్తి ఇందారం కిషన్‌రావు వయోజవిద్య ఉపసంచాలకులుగా ఉమ్మడి వరంగల్‌లోపనిచేసారు. జిల్లా సాక్షరత ఉద్యమాన్ని అప్పటి ఉమ్మడి జిల్లాలోప్రజల్లోకి తీసుకువెళ్ళి వయోజవిద్య ఆవశ్యకతను చాటి చెప్పి ఎంతోమందిని అక్షరాస్యులుగా తీర్చిదిద్దారు. వయోజవవిద్య ఉద్యమాన్ని ముందుకు తీసుకువెళ్ళడంలో కీలక పాత్రపోసించారు.ఇందారం కిషన్‌రావు గురువారం మృతి చెందారని ఆయన కుమారుడు వర్ధమాన గాయకుడు సంజయ్ భరద్వాజ్. ఓ పత్రికాప్రకటనలో తెలిపారు. విద్యారంగానికి కిషన్‌రావు మరణం తీరని లోటని ఆయన పేర్కొన్నారు. **-ముషీరాబాద్,మేజర్‌న్యూస్**

# ఎలక్ట్రానిక్ వేస్ట్‌తో విలువైన లోహాలు

**-ఐటి శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ జయేష్ రంజన్ -ఐటి కారిడార్లో సెలెక్ట్ మొబెల్స్ ఈ -వేస్ట్ బిన్ ఏర్పాటు**




హైదరాబాద్, మేజర్ న్యూస్ : ఎలక్ట్రానిక్ వేస్ట్లో విలువైన లోహాలు ఉన్నాయని తెలంగాణ రాష్ట్ర ఐటి, పరిశ్రమల శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ జయేష్ రంజన్ అన్నారు. శుక్రవారం హైదరాబాద్లోని రహేజా ఐటి పార్క్ మైండ్స్పేస్లో ప్రముఖ మొబెల్ రిటెల్ చెయిన్ సెలెక్ట్ మొబెల్స్ ఈ-వేస్ట్ సేకరణ బిన్ను ఏర్పాటు చేసింది. ఈ సందర్భంగా జయేష్ రంజన్ హాజరై మాట్లాడుతూ.. స్టోర్ మోడల్లో మాత్రమే కాకుండా పబ్లిక్ ప్రాంతంలో ఈ-వేస్ట్ సేకరణ బిన్ను ఏర్పాటు చేయడం స్వాగతించాల్సిన విషయమన్నారు. ఈ-వేస్ట్లో అనేక వస్తువులు, పరికరాలు, రసాయనాలు చాలా విలువైనవి ఉన్నాయన్నారు. వాటిని వునర్విని యోగించుకోవాలని. లేకపోతే కొన్నీ విలువలను పోగొట్టుకుంటామన్నారు. ఈ-వేస్ట్ను జాగ్రత్తగా ఉపయోగించుకోలేకపోతే మానవాళికి, జంతుజీవం, ప్రకృతి విలువలకు హాని జరగనుందని హెచ్చరించారు. గతంలో కొన్ని మాసాల క్రితం సెలెక్ట్ సంస్థ మిషన్ ఇ'వేస్ట్ సమీకరణను ప్రారంభించిందని ఆయన గుర్తు చేశారు. ఇప్పుడు వరంగల్, విజయవాడ, తిరుపతి, గుంటూరు కూడా విస్తరించడం గొప్ప విషయమన్నారు. ప్రతీ ఐటి బిల్డింగ్లోనూ ఇలాంటివి ఏర్పాటు చేయాలని సూచించారు. సైబరాబాద్లో దాదావు 350పైనా ఐటి బిల్డింగ్లు ఉన్నాయని. వీటన్నిటిలోనూ క్రమంగా ఈ-వేస్ట్ బిన్లను ఏర్పాటు చేయాలని సూచించారు. ఆయా సంస్థలను మేము కూడా ప్రోత్సహిస్తామన్నారు. మిషన్ తరహాలో ఐటి కారిడార్లో ఈ-వేస్ట్ పట్ల అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. మైండ్స్పేస్లో దీన్ని ఏర్పాటు చేయడం అభినందనీయం. సామాజిక బాధ్యతతో ప్రణాళిక ప్రకారం దీన్ని మరింత విస్తరించాలని జయేష్ రంజన్ సూచించారు. ఈ కార్యక్రమంలో సెలెక్ట్ మొబెల్స్ సిఎండి వై గురు, ఎగ్జిక్యూటివ్ డెరెక్టర్ మురళి రేతినేని పాల్గొన్నారు.

రూ.10,000 వరకు డిస్కౌంట్.. ఈ-వేస్ట్ బిన్తో పాటు ఒక క్యూఆర్ కోడ్ ఉంటుంది. క్యూఆర్ కోడ్ను స్కాన్ చేసి మొబెల్ నెంబర్, వారి పేరును నమోదు చేయవలెను. ఈ వేస్ట్ యొక్క వివరాలను నమోదు చేయవలసి ఉంటుంది. వెంటనే వర్చ్యూవల్గా రూ.10,000 వరకు విలువ గల డిస్కౌంట్ కూపన్ పొందవచ్చు. ఆ డిస్కౌంట్ కూపన్ను దగ్గరలో ఉన్న సెలెక్ట్ మొబెల్ స్టోర్కు వెళ్లి ఏదెనా వస్తువు కొనుగోలుపై రిడీమ్ చేసుకోవచ్చని వై గురు తెలిపారు. మొబెల్ ఫోన్లు, ల్యాప్టాప్లు, వ్యక్తిగత ఎలక్ట్రాని క్ పరికరాలు, మౌస్, కీబోర్డ్ తదితర అనేక రకాల ఎలక్ట్రాని క్ పరికరాలను ఈ-వేస్ట్గా పరిగణిస్తామన్నారు. ఈ-వేస్ట్ నిర్మూలన దిశగా సెలెక్ట్ మొబెల్స్ ఈ-వేస్ట్ రంగంలోని మూడు ప్రముఖ సంస్థలతో కలిసి పని చేస్తుందని గురు వెల్లడిం చారు.

## వనస్థలిపురం హుడా కమ్యూనిటీ గ్రౌండ్‌లో ప్రారంభమైన ఇల్ ఇండియా హ్యాండ్‌లూమ్ అండ్ హ్యాండీ క్రాఫ్ట్ మేళా

**-చేనేత వస్త్రాలను ఆదరిద్దాం - కళాకారులకు చేయూతనిద్దాం -ఆల్ ఇండియా హ్యాండ్‌లూమ్ అండ్ హ్యాండీక్రాఫ్ట్ మేళా చైర్మన్ అక్బర్ అలీ, కార్యదర్శి గంగాధర్**



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃఎల్బీనగర్ నియోజకవర్గం వనస్థలిపురం గణేష్ టెంపుల్ – రైతు బ జార్ రోడ్డులో ఆల్ ఇండియా హ్యాండ్లూమ్ అండ్ హ్యాండీక్రాఫ్ట్ మేళా ఎగ్జిబిషన్ కమ్ సేల్ వస్త్ర ప్రియుల కోరిక మేరకు తిరిగి ప్రారంభమైంది. వస్త్ర ప్రియులు, హస్త కళల ఉత్పత్తులకు వినియోగదారుల నుంచి మంచి స్పందన వస్తుందని వినియోగదారులను ఆకట్టుకుంటున్న వస్త మేళాను వినియోగదారుల కోరిక మేరకు తిరిగి ప్రారంభించామని ఆల్ ఇండియా హ్యాండ్‌లూమ్ అండ్ హ్యాండీక్రాఫ్ట్ మేళా చైర్మన్ అక్బర్ అలీ, కార్యదర్శి గంగాధర్‌లు తెలిపారు. వస్త్ర ప్రియుల అబిరుచులకు అనుగుణంగా అందమైన చేనేత వస్త్రాలు, మారుతున్న ట్రెండ్‌కు అనుగుణంగా యువతకు నప్పే బ్రాండెడ్ దస్తులు వస్త్రమేళాలో అందుబాటులో ఉన్నాయని వారు తెలిపారు. ఎగ్జిబిషన్‌లో మంగళగిరి, ఉప్పాడ, వెంకటగిరి శారీస్, భాగల్‌పూర్ శారీస్, డిజైనర్ శారీస్, కాంతావర్క్ శారీస్, హ్యాండ్ బ్లాక్ ప్రింటెడ్ శారీస్, లినెన్ కాటన్ శారీస్, కలంకారీ శారీస్, బెంగాల్ కాటన్ శారీస్, లేడీస్ ఫ్యాన్సీ టాప్స్, వన్ గ్రామ్ గోల్డ్ జ్యువెల్లరీ, జైపూర్ బెడ్ షీట్స్, కొండపల్లి బొమ్మలు ఉత్పత్తి ధరలకే అందుబాటులో ఉన్నాయని నిర్వాహకులు తెలిపారు.



## జూబ్లీహిల్స్ సినీ, వ్యాపార ప్రముఖులతో దానం నాగేందర్ సమావేశం

**ఫిలిం నగర్ సొసైటీ కార్యదర్శి కాజా సూర్యనారాయణ ఆధ్వర్యంలో ఆత్మీయ సమావేశంలో దానం నాగేందర్ కి మద్దతు**



జూబ్లీహిల్స్, మేజర్ న్యూస్; ఫిలిం నగర్,జూబ్లీ హిల్స్ ప్రాంతాల్లోని సినీ .వ్యాపార ప్రముఖులతో ఫిలిం నగర్ సొసైటీ కార్యదర్శి కాజా సూర్యనారాయణ ఆధ్వర్యంలో ఆత్మీయ సమావేశం నిర్వహించారు. రానున్న ఎన్నికల్లో తనకు మద్దతు ఇవ్వాలని, ఖైరతాబాద్ బీ అర్ ఎస్ అభ్యర్థి దానం నాగేందర్ కోరారు . దీనికి ప్రముఖులు సానుకూలంగా స్పందించి బీ అర్ ఎస్ అభ్యర్థి దానం నాగేందర్ కు మద్దతు ఇస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఫిలిం నగర్ కల్చరల్ సొసైటీ అధ్యక్షుడు అదిశేష గిరిరావు, నిర్మాతలు కే ఎస్ రామారావు, అశోక్ కుమార్, ఎఫ్ఎన్సిసి కార్యదర్శి ముళ్ళపూడి మోహన్, కట్టా రాంబాబు. తదితరులు పాల్గొన్నారు

## కార్వాన్‌లో ఎన్నికల ప్రచారం నిర్వహించిన కార్వాన్ బి.జె.పి. ఎమ్మెల్యే అభ్యర్థి టి. అమర్‌సింగ్

సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః

కార్వాన్ బి.జె.పి. ఏమ్మెల్యే అభ్యర్థి టి. అమర్‌సింగ్ గురువారం నియోజకవర్గంలోని పలు బస్తీల్లో ఆయన పాదయాత్ర చేసి, స్థానికులనుకల్సి వచ్చే ఏన్నికల్లో కమలం పువ్వు గుర్తుకు ఓటువేసి గెలిపించాలని ఆయన అభ్యర్థించారు.



## కారు గుర్తుకు ఓటువేస్తే, కార్వాన్‌ను ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతాను - ఎమ్మెల్యే అభ్యర్థి మిత్ర కృష్ణ



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ఃకార్వాన్ నియోజకవర్గంలో నెలకున్న ప్రభుత్వ జూనియర్ కళాశాల,పురానాపూల్ చౌరస్తా వంతెన ఆధునీకరణ, గిర్మిపల్లి-అత్తాపూర్ వంతెన వేగవంతం,అన్ని వర్గాలకు శ్మశాన వాటికల నిర్మాణం,సర్కార్ ఆసుపత్రి,పరిశ్రమలు తదితర సమస్యలు పరిష్కారం కావాలంటే,కారు గుర్తుకు ఓటువేసి తనను గెలిపించాలని బి.ఆర్.ఎస్. కార్వాన్ ఏమ్మెల్యే అభ్యర్థి మిత్ర కృష్ణ బస్తీల్లో పాదయాత్రచేసి,ఇంటింటికివెళ్ళి స్థానికులనుకల్సి ఓట్లను అభ్యర్థించారు. సి.ఎం. కె.సిఆర్. రాష్ట్రాన్ని బంగారు తెలంగాణ దిశగా తీర్చిదిద్దుతున్నందున, నియోజకవర్గం ప్రజలు తమ విలువైన ఓటును కారు గుర్తుకు ఓటువేసి గెలిపించాలని ఆయన కోరారు.

## కార్వాన్ నియోజకవర్గంలో నెలకున్న సమస్యలు తీరాలంటే బి.జె.పి. పార్టీకే ఓటువేయండి-టి. అమర్‌సింగ్



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ఃకార్వాన్ నియోజకవర్గం ప్రజలు ఏదుర్కొంటున్న జియాగూడలో డంపింగ్ యార్డు,ఆధునీక స్లాటర్‌హౌజ్,శ్మశాన వాటిక,100 అడుగుల రోడ్డు అభివృద్ధి,వర్షపునీటి కాలువ,నూతన చేపల మార్కెట్,ఆధునీక ధోభి ఘాట్ నిర్మాణం,మంచినీటి ట్యాంకు,జూనియర్,డిగ్రీ కళాశాల,దేవాలయాల భూముల పరిరక్షణ,ప్రభుత్వ పాఠశాలలకు పక్కా భవనాలు,బస్తీ దవాఖానాలు,డ్రైనేజీ ఆధునీకరణ,పార్కుల అభివృద్ధి,చేనేత కార్మికుల గోడౌన్ పునః ప్రారంభంవంటి సమస్యలు పరిష్కరించాలంటే,అందుకు వచ్చే ఏన్నికల్లో కమలం పువ్వు గుర్తుకు ఓటువేసి తనను గెలిపిస్తే,అన్ని సమస్యలను పరిష్కరించేందుకు తాను పూర్తిగా కృషి చేస్తానని ఆయన స్థానికులనుకల్సి అభ్యర్థించారు.

## ప్రజాస్వామ్య తెలంగాణ కోసం కాంగ్రెస్ పార్టీకి మద్దతు పలుకుదాం

**-ఎల్బీనగర్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్ది మధుయాష్కిగౌడ్‌ను గెలిపించుకుందాం**

**-కాంగ్రెస్‌లో చేరిన సందర్భంగా మాజీ కౌన్సిలర్లు ఎస్. శ్రీనివాస్, ఉమా శ్రీనివాస్**



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃప్రజాస్వామ్య తెలంగాణ కోసం రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి మద్దతు పలుకుదామని, ఎల్బీనగర్ సమగ్రాభివృద్ధి కోసం ఎల్బీనగర్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్ది మదు యాష్కి గౌడ్‌ను గెలిపించుకుందామని మాజీ కౌన్సిలర్లు ఎస్. శ్రీనివాస్, ఉమా శ్రీనివాస్‌లు ఎల్బీనగర్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు. తెలంగాణ ప్రజల సంక్షేమం కోసం కాంగ్రెస్ పార్టీ రూపొందించిన ఆరు గ్యారంటీ పథకాలు ప్రజల అభివృద్ధికి ఎంతో తోడ్పాటు అందిస్తాయని వారు పేర్కొన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా వనస్థలిపురంలో గురువారం రాత్రి జరిగిన కాంగ్రెస్ పార్టీ కార్నర్ మీటింగ్ కార్యక్రమం సందర్భంగా టి. పిసిసి అద్యక్షుడు రేవంత్‌రెడ్డి సమక్షంలో ఎల్బీనగర్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్ది మధు యాష్కి గౌడ్ ఆధ్వర్యంలో మాజీ కౌన్సిలర్ ఎస్. శ్రీనివాస్, వనస్థలి మహిళా మండలి అధ్యక్షురాలు, మాజీ కౌన్సిలర్ ఉమా శ్రీనివాస్‌లు కాంగ్రెస్ పార్టీలో చేరారు. వనస్థలిపురం, బిఎన్‌రెడ్డినగర్ ప్రాంతాల్లో మాజీ కౌన్సిర్లు, వనస్థలి మహిళా మండలి అధ్యక్షురాలుగా వీరిద్దరు చేస్తున్న కార్యక్రమాలు ఎంతో హర్షణీయమని, మహిళల అభ్యున్నతి కోసం కుట్టుమిషన్ శిక్షణా కేంద్రాలు ఏర్పాటు చేసి ఎంతో మంది మహిళలకు జీవనోపాది అవకాశాలు కల్పించడంతో పాటు స్వయం సహాయక బృందాలను ఏర్పాటు చేసి మహిళలు స్వయం ఉపాధిని ఎంచుకొని ఉన్నతులుగా ఎదగడానికి దోహదపడ్డారని ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు తెలిపారు. మాజీ కౌన్సిలర్లు ఎస్. శ్రీనివాస్, ఉమా శ్రీనివాస్ దంపతులు కాంగ్రెస్ పార్టీలో చేరడం ద్వారా పార్టీకి మరింత బలం చేకూరిందని మధు యాష్కిగెలుపులో వీరిద్దరు భాగస్వాములు కావడం సంతోషదాయకమన్నారు.

## గోషామహల్ నియోజకవర్గంలో పాదయాత్ర చేసిన బి.ఆర్.ఎస్. అభ్యర్థి నందకిశోర్ వ్యాస్



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ఃగోషామహల్ నియోజకవర్గం బి.ఆర్.ఎస్. ఏమ్మెల్యే అభ్యర్థి నందకిశోర్ వ్యాస్ శుక్రవారం రహీంపురాలోని పలు బస్తీల్లో పాదయాత్రచేసి, ఇంటింటికివెళ్ళి నియోజకవర్గంలోని పలు ప్రాంతాల్లో పాదయాత్ర చేసి,స్థానికులనుకల్సి వచ్చే ఏన్నికల్లో కారు గుర్తుకే ఓటువేసి గెలిపించాలని ఆయన స్థానిక ప్రజలను అభ్యర్థించారు. బి.ఆర్.ఎస్. పార్టీని గెలిపిస్తే ప్రతి ఇంటికి కె.సి.ఆర్. భీమా,రైతు బంధు సహాయం పెంపు,మహిళా సమాఖ్యలకు సొంత భవనాలు,అగ్రవర్ణ పేదలకు రెసిడెన్షియల్ స్కూళ్లు,సౌభాగ్యలక్ష్మి,ఆసరా పెన్షన్ల సహాయం పెంపు,అన్నపూర్ణ పథకం,మైనార్టీలకు మరింత సంక్షేమం,అసైన్డ్ భూములపైఉండే ఆంక్షలు ఏత్తివేత,యువతకోసం జాబ్ క్యాలెండర్,దివ్యాంగులకు ఆసరా పెన్షన్లు,కె.సి.ఆర్.ఆరోగ్య రక్షా,రూ.400కే గ్యాస్ సిలిండర్,నగరంలో మరో లక్షమేరకు డబుల్ బెడ్ రూమ్‌లు,అనాథ పిల్లలకు ప్రత్యేక పాలసీలు బి.ఆర్.ఎస్. పార్టీ మేనిఫెస్టోఅని,ఈ మేని ఫెస్టోలో పేర్కొన్న అన్ని పరిష్కారం కావాలంటే బి.ఆర్.ఎస్. పార్టీనే గెలిపించాలని ఆయన కోరారు.

## నాంపల్లి నియోజకవర్గంలో ఎన్నికల ప్రచారం నిర్వహించిన బి.జె.పి.ఎమ్మెల్యే అభ్యర్థి రాహుల్ చంద్ర



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ఃనాంపల్లి నియోజకవర్గంలో గురువారం బి.జె.పి.ఏమ్మెల్యే అభ్యర్థి రాహుల్ చంద్ర పలు బస్తీల్లో పాదయాత్రచేసి, ఇంటింటికి వెళ్ళి కమలం పువ్వు గుర్తుకే ఓటువేసి తనను గెలిపించాలంటూ స్థానికులను ఆయన అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో బి.జె.పి. సీనియర్ రాష్ట్ర నాయకుడు దేవర శ్రీనివాస్, బి.జె.పి. నాంపల్లి నియోజకవర్గం కన్వీనర్ కొల్లూరు పవన్‌కుమార్ తదతరులు పాల్గొన్నారు.

## వారాసిగూడ-చార్మినార్-చాదర్‌ఘాట్-సైఫాబాద్-మంగళ్‌హాట్ పోలీస్ స్టేషన్ల పరిధిలో పోలీస్ ఫ్లాగ్ మార్చ్




సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ఃఅసెంబ్లీ ఏన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో గురువారం వారాసిగూడ,చార్మినార్,చాదర్‌ఘాట్,సైఫాబాద్,మంగళ్‌హాట్ పోలీస్ స్టేషన్ల పరిధిలో సంబంధిత పోలీసు ఉన్నతాధికారులు, ఏ.సి.పి.లు, సి.ఐ.లు, ఎస్.ఐ.లు,అదనపు పోలీసు బలగాలతో ప్రత్యేకంగా ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు.




జూబ్లీహిల్స్ నియోజకవర్గం బీఆర్ఎస్ అభ్యర్థి మాగంటి గోపీనాథ్ తరపున జవహర్‌నగర్‌లో బడీ మస్జిద్, చోటీ మస్జిద్ వద్ద ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న వెంగళరావునగర్ డివిజన్ కార్పొరేటర్ దేదీప్య విజయ్, పార్టీ నాయకులు. **వెంగళరావునగర్, మేజర్‌న్యూస్**

## శ్రీనగర్ కాలనీ డివిజన్‌లో దీపక్‌రెడ్డి ప్రచారానికి అనూహ్య స్పందన - జూబ్లీహిల్స్‌లో సుడిగాలి ప్రచారం



వెంగళరావునగర్, మేజర్‌న్యూస్: జూబ్లీహిల్స్ బీజేపీ అభ్యర్థి లంకల దీపక్‌రెడ్డికి శ్రీనగర్ కాలనీ డివిజన్‌లో శుక్రవారం జరిగిన ప్రచారంలో అనూహ్య స్పందన లభించింది. నియోజకవర్గంలో అన్ని డివిజన్లలో ఎన్నికల ప్రచారంలో ఆయనకు విశేష స్పందన వస్తోంది. పోలింగ్ తేదీకి సమయం సమీపిస్తుండడంతో నియోజకవర్గంలో దీపక్‌రెడ్డి శుక్రవారం సుడిగాలి ప్రచారం నిర్వహించారు. ఈ క్రమంలో నియోజకవర్గంలోని యూసుఫ్‌గూడ, శ్రీనగర్ కాలనీ డివిజన్‌లలో శుక్రవారం చేపట్టిన ప్రచారం సందర్భంగా స్థానికులు దీపక్‌రెడ్డికి ఘన స్వాగతం పలికి తమ మద్ధతు తెలియజేశారు. అంతేగాక ఎమ్మార్పీఎస్ తదితర సంఘాల నాయకులు దీపక్‌రెడ్డి వెంట ఉండి ముమ్మర ప్రచారం చేశారు. డివిజన్‌లోని అంబేద్కర్ నగర్, ఎల్లారెడ్డిగూడ, ఇమాంగూడ ప్రాంతాలతోపాటు శాలివాహననగర్, శ్రీకృష్ణదేవరాయనగర్ తదితర కాలనీల్లో మహిళలు హారతులు పట్టి స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో లంకల దీపక్‌రెడ్డితోపాటు జూబ్లీహిల్స్ అసెంబ్లీ సీనియర్ నాయకులు కుంబాల గంగరాజు, ప్రేమ్‌కుమార్, బంగారు ప్రశాంత్, నాయకులు కొండపల్లి చంద్రమోహన్, బరిగెల జ్ఞానేశ్వర్, పులిరామ్, బడుగు సతీష్, ప్రశాంత్ కుమార్, కృష్ణమూర్తి, చంద్రశేఖర్, ఫనిల్ కుమార్, మహిళా నేతలు స్వప్న, నాగమణి, కృష్ణవేణి, హరిణి, కుమారి, కవిత, భవాని, కనకదుర్గ, వీరితోపాటు ఎమ్మార్పీఎస్ నాయకులు పల్లె నర్సింగ్‌రావు, పెద్ద ఎత్తున మహిళలు, యువకులు, కార్యకర్తలు తదితరులు ఈ ప్రచార కార్యక్రమంలో పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ పార్టీ ప్రజా వ్యతిరేక విధానాలు అవలంబిస్తుంది : కొలన్ హన్మంత్ రెడ్డి



కొంపల్లి మేజర్ న్యూస్ : బీఆర్ఎస్ పార్టీ ప్రజా వ్యతిరేక విధానాలు అవలంబిస్తుందని, అన్ని వర్గాల ప్రజలకు మేలు చేసే విధంగా కాంగ్రెస్ పార్టీ డిక్లరేషన్ ప్రకటించింది అని, ప్రజలకు సేవ చేయడానికి తనను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కొలన్ హన్మంత్ రెడ్డి కోరారు. శుక్రవారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గం కొంపల్లి గార్డెన్ సొసైటీ అపార్ట్మెంట్స్ వారి విజ్ఞప్తి మేరకు కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కొలన్ హన్మంత్ రెడ్డి హాజరై వారు ఎదుర్కొంటున్న సమస్యలను శ్రద్దగా విని రాబోయే కాంగ్రెస్ ప్రభుత్వంలో మీ సమస్యలు అన్నింటినీ తాను పరిష్కరిస్తానని హామీ ఇవ్వడంతో వారు సంపూర్ణ మద్దత్తు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జ్యోష్నా శివారెడ్డి, సుదర్శన్ రెడ్డి, ప్రశాంత్ గౌడ్, సురేందర్ రెడ్డి, షిరాజ్ హాజియాని (గార్డెన్ హౌసింగ్ సొసైటీ కన్వీనర్), కరీం అజనీ (ప్రెసిడెంట్ కౌన్సిల్ ఫర్ సెకబాద్), అమీన్ రౌజానీ (కో-కన్వీనర్- జిహెచ్ఎస్) హుస్సేన్ మర్చంట్ (ఎగ్జిక్యూటివ్ సెక్రటరీ)తో పాటు 2000 మంది అపార్ట్మెంట్ వాసులు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఎం.డి.లైన్స్‌లోని జీషన్ హోటల్ ప్రాంతంలో నిర్వహించిన బహిరంగ సభలో పాల్గొన్న కార్వాన్ ఎమ్మెల్యే కౌసర్‌మోహియుద్దీన్




సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ఃకార్వాన్ ఏమ్మెల్యే కౌసర్‌మోహియుద్దీన్ ఎం.డి.లైన్స్‌లోని జీషన్ హోటల్‌వద్ద ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ముఖ్య అతిథిగా విచ్చేసి ప్రసంగించారు. తనకు రెండు సార్లు స్థానిక ఏమ్మెల్యేగా గెలిపిస్తే, నియోజకవర్గం ప్రజలు ఏదుర్కొంటున్న ప్రధాన సమస్యలను పరిష్కరించడం జరిగిందని, తాను మరోసారి గెలవాలంటే పతంగ్ గుర్తుకు ఓటువేసి తాను గెలిపించాలని ఆయన స్థానిక ప్రజలను అభ్యర్థించారు. ఇప్పటికే నియోజకవర్గంలో ఎం.పి. అసదుద్దీన్ ఓవైసి ఎం.పి. ఫండ్ నిధులతోపాటు ఏమ్మెల్యే నిధులు, బల్దియా,జలమండలిల తరపున వందలాది కోట్ల రూపాయలతో పలు అభివృద్ధి పనులు చేపట్టడం జరిగిందని ఆయన గుర్తు చేశారు.

## జియాగూడ డివిజన్‌లో ఎన్నికల పాదయాత్రను నిర్వహించిన కార్వాన్ ఎమ్మెల్యే అభ్యర్థి మిత్ర కృష్ణ



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ఃబి.ఆర్.ఎస్. కార్వాన్ నియోజకవర్గం ఏమ్మెల్యే అభ్యర్థి మిత్ర కృష్ణ జియాగూడ డివిజన్‌లోని బల్దియా కాలనీని పలు బస్తీల్లో పాదయాత్ర నిర్వహించి ఏన్నికల ప్రచారం నిర్వహించి,స్థానికుల ఇళ్ళకు వెళ్ళి కారు గుర్తుకే ఓటువేసి గెలిపించాలని ఆయన అభ్యర్థించారు. బల్దియా కాలనీలో డబుల్ బెడ్ రూమ్‌లను నిర్మించిన ఘనత కేవలం సి.ఎం. కె.సి.ఆర్.కే దక్కిందని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో పార్టీ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## గోషామహల్‌లో ఏన్నికల ప్రచారం నిర్వహించిన కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి ఎం. సునీతారావు



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ఃగోషామహల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఏమ్మెల్యే అభ్యర్థి ఎం. సునీతారావు నియోజకవర్గంలోని పలు బస్తీల్లో పాదయాత్రచేసి,ఇంటింటికివెళ్ళి ఓటర్లనుకల్సి హస్తం గుర్తుకే ఓటువేసి తనను గెలిపించాలని ఆమె స్థానిక ప్రజలను అభ్యర్థించారు.

# బిఆర్ఎస్ ప్రజల్లో విశ్వసనీయత కోల్పోయింది

## కొలన్ హన్మంత్ రెడ్డి





నిజాంపేట్ మేజర్ న్యూస్ : బిఆర్ఎస్ ప్రభుత్వం ప్రజల్లో విశ్వసనీయత కోల్పోయిందని, కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన ఆరు గ్యారెంటీలతో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాబోతుందని కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ఎమ్మెల్యే అభ్యర్థి కొలన్ హన్మంత్ రెడ్డి పేర్కొన్నారు. హన్మంత్ రెడ్డికి మోదీ స్పెండర్ అపార్ట్మెంట్ వాసుల మద్దతు కుత్బుల్లాపూర్ నియోజకవర్గం 125 డివిజన్ మోదీ స్పెండర్ అపార్ట్మెంట్ వారి విజ్ఞప్తి మేరకు కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కొలన్ హన్మంత్ రెడ్డి హాజరై వారు ఎదుర్కొంటున్న సమస్యలను శ్రద్ధగా విని రాబోయే కాంగ్రెస్ ప్రభుత్వంలో సమస్యలన్నింటినీ తాను పరిష్కరిస్తానని హామీ ఇవ్వడంతో వారు సంపూర్ణ మద్దత్తు తెలియజేశారు. **కొలన్ హన్మంత్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలోకి చేరికలు ..** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం బహదూర్ పల్లి ఇందిరమ్మ కాలనీకి చెందిన మైసిగారి శ్రీనివాస్, కుమార్ యాదవ్, రాహుల్ దుద్దు ఆధ్వర్యంలో నాగరాజు, వెంకట్, ఉదయ్, సాయి, అక్షయ్, మోసిల్, సన్నీ, కురేశ్, విజయ్, సుమన్ తో పాటు వారి మిత్రబృాఎందం కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కొలన్ హన్మంత్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. **హన్మంత్ రెడ్డికే మా మద్దతు..** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం 130 డివిజన్ అపురూప కాలనీ కమిటీ హాల్ వద్ద జరిగిన సమావేశంలో పాల్గొన్న కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కొలన్ హన్మంత్ రెడ్డి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా కాలనీ వాసులు తమ సంపూర్ణ మద్దతు తెలియజేస్తూ కొలన్ హన్మంత్ రెడ్డిని ఘనంగా సత్కరించారు.



# అవినీతి ప్రభుత్వాన్ని గద్దె దింపాలి

## -మాజీమంత్రి తుమ్మల పిలుపు



వెంగళరావునగర్, మేజర్న్యూస్: రాష్ట్రంలో రాజ్యమేలుతున్న అవినీతి బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని గద్దె దింపి, కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తేవాలని ఆ పార్టీ నాయకులు, మాజీ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పిలుపునిచ్చారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా జూబ్లీహిల్స్ నియోజకవర్గంలోని వెంగళరావునగర్ డివిజన్ వెస్ట్ శ్రీనివాస్ నగర్ కమ్యూనిటీ హాలులో గురువారం రాత్రి ఏర్పాటు చేసిన సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా తుమ్మల మాట్లాడుతూ రాష్ట్రంలో అధికారంలో ఉన్న బీఆర్ఎస్ ప్రభుత్వం అన్ని రంగాల్లో అవినీతికి పాల్పడుతోందని, కేసీఆర్ నాయకత్వంలో ఆయన వారసులు, పార్టీ వర్గాలు అక్రమాలకు పాల్పడుతున్నారని ఆరోపించారు. కాళేశ్వరం తదితర కట్టడాల్లో లక్షలాది కోట్ల రూపాయల ప్రజాధనాన్ని అప్పనంగా మింగేశారని ఆవేదన వ్యక్తం చేశారు. అంతేగాక నిధులు, నియామకాల్లో కూడా అన్యాయం చేశారని తెలిపారు. వాస్తవానికి కాంగ్రెస్ పార్టీ ద్వారానే నిజమైన అభివృద్ధి జరుగుతుందని, గతంలో ఎన్టీరామారావు హయాంలో పేద ప్రజలకు ఎంతో మేలు జరిగిందన్నారు. ఆ పార్టీ నుంచే వచ్చిన వ్యక్తి నేడు జూబ్లీహిల్స్లో అధికారంలో ఉండి కూడా ఎన్టీఆర్ విగ్రహాన్ని ఇక్కడ పెట్టడానికి కూడా ఒప్పుకోవడం లేదని వాపోయారు. ఈ తరుణంలో అజారుద్దీన్ను ఈ ఎన్నికల్లో గెలిపించి అటువంటి బీఆర్ఎస్ నాయకులకు తగిన జవాబు చెప్పాలన్నారు. అజారుద్దీన్ గెలిస్తే ఈ నియోజకవర్గానికి దేశంలోనే గొప్ప పేరు వస్తుందన్నారు. కార్యక్రమంలో పార్టీ అభ్యర్థి అజహరుద్దీన్, పార్టీ నాయకులు వి.నవీన్ యాదవ్, సీఎన్ రెడ్డి, కోటేశ్వరరావు తదితరులతోపాటు పెద్ద ఎత్తున కాంగ్రెస్ కార్యకర్తలు, స్థానికులు పాల్గొన్నారు.

# ఖురేషి కాన్ఫరెన్స్ ఆర్గనైజేషన్ నగర అధ్యక్షునిగా మహ్మద్ రహీం ఖురేషి



రహ్మత్నగర్ , మేజర్ న్యూస్.. ఖురేషి కాన్ఫరెన్స్ ఆర్గనైజేషన్ గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షునిగా రహ్మత్నగర్ డివిజన్కు చెందిన మహ్మద్ రహీం ఖురేషి నియమితులయ్యారు. ఆర్గనైజేషన్ జాతీయ అధ్యక్షులు సానోబార్ అలీ ఖురేషి చేతుల మీదుగా రహీం నియాకపత్రాన్ని అందుకున్నారు. ఈ మేరకు జూబ్లీహిల్స్ నియోజకవర్గం ఇండిపెండెంట్ ఎమ్మెల్యే అభ్యర్ధిగా పోటీచేసిన సయ్యద్ మీరాజ్ అలీ శ్రీరాంనగర్లో ని తన కార్యాలయంలో శుక్రవారం రహీంను ఘనంగా సత్కరించి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా రహీం మాట్లాడుతూ సంవత్సరాలుగా నేను ప్రజలకు అందజేస్తున్న సామాజిక సేవలను గుర్తుంచి నగర అధ్యక్షునిగా ఎంపిక చేసినందుకు ఆర్గనైజేషన్ అధ్యక్ష్యులు, కమిటీ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ రోజునుండి తన భాత్యతలు ఇంకా పెరిగాయి, అవకాశం ఉన్నంత వరకు ఖురేషి ఆర్గనైజేషన్ బలోపేతానికి కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో యండి.వాజిద్ ఖురేషి , జావిద్ ఖురేషి , ఖాదర్ ఖురేషి , ఖయ్యూమ్ ఖురేషి తదితరులు పాల్గొన్నారు.

# సంక్షేమం కొనసాగాలంటే కారు గుర్తుకు ఓటేయ్యాలి

## కౌన్సిలర్ బుచ్చి రెడ్డి



దుండిగల్ మేజర్ న్యూస్ : రాష్ట్రంలో సీఎం కేసీఆర్ చేపట్టిన సంక్షేమ పథకాలు ప్రధానంగా సాగుకు 24గంటల ఉచిత విద్యుత, రైతు బంధు, రైతు బీమా, కల్యాణలక్ష్మి, షాదీముబారక్, దళితబంధు పథకాలు దేశంలోని ఏరాష్ట్రంలోనూ అమలు కావడంలేదని, ఈ సంక్షేమలను ఇలాగే కొనసాగించుకోవాలంటే మళ్లీ బిఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి రావాలని, అందుకు మనం చేయాల్సిందల్లా ఈనెల 30వ తేదీన జరిగే ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటు వేసి, ఎమ్మెల్యే వివేకానందను అత్యధిక మెజార్టీ గెలిపించాలని కౌన్సిలర్ బుచ్చి రెడ్డి ప్రజలకు పిలువునిచ్చారు. శుక్రవారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి ఎమ్మెల్యే కె. పి. వివేకానంద మద్దతుగా దుండిగల్ మున్సిపాలిటీ బౌరంపేట ఇందిరమ్మ కాలనీ 19వ వార్డులో కౌన్సిలర్ బుచ్చి రెడ్డి ఇంటింటా ప్రచారం నిర్వహిస్తూ కాలనీలో చేపట్టిన పలు అభివృాఎద్ధి కార్యక్రమాలను వివరించడం జరిగింది. కారు గుర్తుకు ఓటు వేసి వివేకానందని భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు కాలనీవాసులు పాల్గొన్నారు.

# పేదల పక్షాన ఉంటా.. హస్తం గుర్తుకు ఓటు వేసి గెలిపించండి

## హనుమంత్ రెడ్డి



నిజాంపేట్ మేజర్ న్యూస్ : ఈ ఎన్నికల్లో హస్తం గుర్తుకు ఓటేసి తనను గెలిపిస్తే పేదల పక్షాన ఉంటానని, ప్రజా సమస్యలను పరిష్కరించుకుంటూ, నియోజకవర్గ అభివృాఎద్ధికి పాటుపడుతానని కాంగ్రెస్ పార్టీ కొలను హనుమంత్ రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం కొంపల్లి మున్సిపాలిటీలోని రెండో వార్డ్ లో కొంపల్లి మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బైరి ప్రశాంత్ గౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో కాంగ్రెస్ పార్టీ కొలను హనుమంత్ రెడ్డి పాల్గొన్నారు. అనంతరం ముస్లిం మత పెద్దలను కాంగ్రెస్ పార్టీ కొలను హనుమంత్ రెడ్డి కలిసి వారి యొక్క మద్దతును కోరారు. హస్తం గుర్తుకు ఓటు వేసి తనను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కొంపల్లి మాజీ సర్పంచ్ జెమి దేవేందర్, మాజీ కో ఆప్షన్ సభ్యుడు షేక్ ఇబ్రహీం, అంజి ముదిరాజ్, శీను ముదిరాజ్, తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ రాజ్యం కోసం హస్తం గుర్తుకు ఓటెయ్యాలి

## కె.పి. విశాల్గౌడ్



జీడిమెట్ల మేజర్ న్యూస్ : ఇందిరమ్మ రాజ్యం కోసం మీరందరూ హస్తం గుర్తుకు ఓటు వేసి మీ హనుమంతరెడ్డిని గెలిపించాలని కె.పి. విశాల్గౌడ్ కోరారు. శుక్రవారం 132 జీడిమెట్ల డివిజన్ పరిధిలోని మోడీ బిల్డర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశానికి ముఖ్య అతిథిగా కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు కె.పి. విశాల్గౌడ్ విచ్చేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు కె.పి. విశాల్గౌడ్ మాట్లాడుతూ గతంలో వర్షాకాలంలో వరదలు వచ్చినప్పుడు మోడీ బిల్డర్స్ నీటమునిగేదని, ఉన్నతాధికారులతో మాట్లాడి కాలువకు రిటెనింగ్ వాల్ నిర్మాణం, సిసి రోడ్డు నిర్మాణం చేయించామన్నారు. ఈ సందర్భంగా అసోసియేషన్ సభ్యులు కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి హనుమంతరెడ్డిని గెలిపించాలని తీర్మానం చేశామన్నారు. ఈ కార్యక్రమంలో కాలనీ వాసులు సమ్మిరెడ్డి, శంకర్రావు, బుచ్చిబాబు, శంకర్రెడ్డి, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికల ప్రచారంలో దూసుకుపోతున్న కొల్లాపూర్ ఇండిపెండెంట్ అభ్యర్థి బర్రెలక్క కర్నే శిరీషా

- కొల్లాపూర్‌లో బర్కెలక్కను గెలిపించి ప్రజాస్వామ్యాన్ని కాపాడుతారా! ప్రజాస్వామ్యాన్ని ఓడిస్తారా!!
- విజిల్ శబ్దంతో దద్దరిల్లిపోతున్న కొల్లాపూర్ నియోజకవర్గం
- యావత్తు దేశం చూపు కొల్లాపూర్ ఏన్నికలమీదే.....



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః అది మహబూబ్‌నగర్ ఉమ్మడి జిల్లాలోని కొల్లాపూర్ నియోజకవర్గం. ఈ కొల్లాపూర్ నియోజక వర్గంకు గత ఐదు దశాబ్దాలుగానే మామిడి పండ్ల ఉత్పత్తికి,తియ్యని పండ్లకు ఎంతో పేరుగాంచిన ప్రాంతం. అంతేగాక ఈ నియోజకవర్గంలోనే సింగోటం ప్రాంతంకూడ సంతకు ఎంతో పేరు ఉంది. గతంలో కొల్లాపూర్ నియోజకవర్గంలోని ప్రాంతాలు అన్నలు సంచరించే ప్రధాన ప్రాంతాలుగా ఎంతో పేరుగాంచింది. గతంలో ఈ నియోజకవర్గంలోని సింగోటం సంతకుకూడ ఎంతో పేరు ఉంది. ఇలాంటి నియోజకవర్గంనుంచి చదువుకున్న ఓ నిరుద్యోగి,నిరుద్యోగుల తరపున ఏన్నికల్లో పోటీచేసేందుకు ఆకస్మాత్తుగా తగిన నిర్ణయం తీసుకున్న కర్నే శిరీషా అలియాస్ బర్రెలక్కా ఇండిపెండెంట్ అభ్యర్థిగా ఏన్నికలబరిలో నిలవడంతో, ఇక్కడినుంచి ఏన్నికల్లో పోటీచేస్తున్న ప్రధాన పార్టీల అభ్యర్థుల అనుచరులు బర్రెలక్కాను బెదిరింపులకు గురిచేయడం,ఆమె తమ్ముడిమీద దాడికి పాల్పడడం,భయందోళనకు గురిచేయడంవంటి సంఘటనలు చోటుచేసుకున్నాయి. దీంతో బర్రెలక్కా తన గోడును సోషల్ మీడియాకు చెప్పుకుంది. ఇంకేముంది సోషల్ మీడియా ఆమెను అక్కున చేర్చుకుని,ఆమెకు పూర్తిగా అండగా నిలిచింది. దీంతో ఒక్కసారిగా బర్రెలక్కా పేరు,ప్రతిష్టలు కేవలం కొల్లాపూర్‌వరకుకాదుసుమా తెలుగు రాష్ట్రాలు దాటి,భారతదేశంతోపాటు విదేశాలకుసైతం పాకిపోయింది. నిరుద్యోగి అయిన బర్రెలక్కా చేస్తున్న పోరాటానికి తాముసైతం అండగా నిలుస్తామంటూ ఒక్కొక్కరు వానర సైన్యంగా వివిధ ప్రాంతాలనుంచి తమ తమ వాహనాల్లో కొల్లాపూర్‌కు బయలుదేరారు. అంతేగాక అక్కడే ఉండి, బర్రెలక్కాతోకల్సి ఏన్నికల ప్రచారంలో పాల్గొని నియోజకవర్గం ప్రజలతోకల్సి ఓటర్లను ఓదార్చి,త్వరలో జరిగే ఏన్నికల్లో విజిల్ గుర్తుకే ఓటువేసి గెలిపించాలంటూ అభ్యర్థిస్తున్నారు. "ఇంతింతై వటుడింతింతై" అనే చందంగా బర్రెలక్కాకు మద్దతు ఇచ్చేవారి సంఖ్య దావానలలంగా పెరిగిపోయింది. సోషల్ మీడియా,యూ ట్యూబ్, నిరుద్యోగులు,ఆత్మీయులు,అంతర్జాతీయ,జాతీయ,రాష్ట్ర లాయర్లు,మాజీ మంత్రి,మాజీ ఐ.ఏ.ఎస్.,ఐ.పి.ఎస్. అధికారులు,సినీ ప్రముఖులు,మీడియా ,సినీ,సెలబ్రిటీలు ,కుల సంఘాలు, స్వచ్ఛంధ సంస్థలు,వ్యాపారులు, మహిళలు,యువతి,యువకులు,వివిధ రంగాల కళాకారులు తదితరులు తరలివచ్చి బర్రెలక్కాకు బ్రహ్మరథం పట్టారు. ప్రస్తుతం కొల్లాపూర్ నియోజకవర్గం అంతా విజిల్ శబ్దంతో మారుమ్రోగుతుంది. కొల్లాపూర్‌లో మానవతావాదులను రంగంలోకి దింపిన ఘనతమాత్రం బర్రెలక్కాకే దక్కింది. భారతదేశం ప్రజాస్వామ్య దేశం అని భారత రాజ్యాంగంలో లిఖించబడింది. అయితే గత ఐదు దశాబ్దాలుగా ప్రజాస్వామ్య దేశంలో ఓటుకు ఎంతో విలువ ఉనప్పటికి, అప్పట్లోనే రాజకీయ పార్టీలు ఓటర్లకు చిన్నపాటి తాయిలాలు చూయించి,ఓట్లును దండుకునేవారు. అయితే రాను రాను ఈ తాయిలాలు ఏస్థాయికి ఏదిగిందటే..... ఒక్క ఓటుకు ఏకంగా పదివేలవరకుకూడ డిమాండ్ వచ్చిన సంఘటనలు గతంలో చోటుచేసుకున్నట్లు తీవ్ర విమర్శలు వినవచ్చాయి. ప్రతిసారి జరిగే ఏన్నికల్లో ఏన్నికల కమీషన్, ఓటర్లకు ఓటు విలువను తెలుసుకో,మీ ఓటును పూర్తిగా సద్వినియోగం చేసుకోమంటూ ప్రజల్లో తగిన చైతన్యంను తీసుకువచ్చేవారు. అయితే ఈ చైతన్యంను ఓటర్లు పెద్దగా పట్టించుకోకుండ,ఏవరు ఓటుకు డబ్బు,మద్యం ఇస్తారో,వారికే తమ విలువైన ఓటును వేస్తామనడం,అంతేగాక,తాయిలాలు ఇచ్చేవారు,ఓటర్లతో భగవంతుడిమీద, ఓటర్ తల్లిదండ్రులమీద,గ్రామ దేవతల సాక్షిగా ప్రమాణం చేయించి, వారికి తాయిలాలు ఇచ్చి,వారి ఓట్లను దండుకుని,ఏన్నికల్లో నెగ్గేవారు. అంతేగాక మరికొన్ని పార్టీల నేతలు ఏకంగా ఒక ప్రాంతంలోనున్న ఓటర్ల పేర్లను తమకు అనుకూలంగానున్న ప్రాంతంలోని పోలింగ్ బూత్‌లలోకి అక్రమంగా నమోదు చేయించడం, చచ్చి పోయిన ఓటర్లు,ఇతర ప్రాంతాలకు వలసగా వెళ్ళిన వారి పేర్లతోకూడ దొంగ ఓట్లను వేసికూడ ఏన్నికల్లో నెగ్గే సంఘటనలుకూడ చోటుచేసుకున్నాయి. ఇలాంటి సంఘటనలు గత కొన్ని దశాబ్దాలుగా ఏన్నికల సమయంలో చోటుచేసుకుంటున్నాయన్నది జగమెరిగిన సత్యం. మొత్తానికి తెలుగు రాష్ట్రాల్లో ఏన్నికలు వచ్చాయంటేచాలు ఒక ఇందులో కొంత మందికి పండుగే అవుతుంది. తెలంగాణ,ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో ఓటు విలువను డబ్బు,మద్యంకు,ఇతర తాయిలాలకు తాకట్టుపెట్టి, ఓటు విలువను అవహేళన చేస్తున్నారు. ఈవిషయం గురించి ఏన్నికల కమీషన్ అధికారులకు తెలిసినా తమకేమిపట్టనట్లుగా వ్యవహారిస్తుందనే విమర్శలు స్థానిక ప్రజల్లో తీవ్ర విమర్శలు వస్తున్నాయి. అదే ఉత్తరాది రాష్ట్రాల్లో ఓటుకు ఇంత భారీగా ఆఫర్లు ఉండవు. ఎం.పి. పదవికి పోటీచేసే అభ్యర్థి కేవలం ఓ కోటినుంచి పది కోట్లలోపు ఖర్చు పెడితే అదే చాలా భారమని ఉత్తరాది పార్టీకి చెందిన నేతలు చెబుతారు. అదే ఏమ్మెల్యే పదవికి అయితే ఒకటినుంచి రెండు కోట్లు ఖర్చు చేస్తే ఏన్నికల్లో గెలవచ్చుంటున్నారు. ఇక తెలంగాణ రాష్ట్రంలో అయితే డబ్బును నీళ్ళలాగే ఏమ్మెల్యే సీటుకోసం కోట్ల రూపాయలను కుమ్మరిస్తున్నారు. ఇక శివారు ప్రాంతాల్లో వ్యవసాయ భూములకు అధికంగా ధర పలుకుతుండడంతో, ఇక్కడి ప్రాంతంనుంచి ఏమ్మెల్యే పదవికోసం పోటీచేసే అభ్యర్థులు పోటాపోటీగా సుమారు 10కోట్లనుంచి 50 కోట్లవరకు,పోటీ అతి భయంకరంగా ఉంటే,100కోట్లవరకుసైతం డబ్బులు ఖర్చు చేసేందుకు ప్రధాన పార్టీల అభ్యర్థులు వెనుకడుగు వేయడంలేదు. దీనికితోడు ఏన్నికల్లో ఓ పార్టీకి చెందిన అభ్యర్థులు గెలుస్తారో,వీటిమీదకూడ బెట్టింగ్‌లుకూడ భారీ ఏత్తున కొనసాగుతుంటాయి.

### కొల్లాపూర్‌లో ప్రజాస్వామ్యానికి పట్టం కట్టి-బర్రెలక్కా అలియాస్ కర్నే శిరీషాను గెలిపిస్తారా..... ఓడిస్తారా.....?

మహబూబ్‌నగర్ ఉమ్మడి జిల్లాలోని కొల్లాపూర్ నియోజకవర్గంనుంచి నిరుద్యోగి అయిన కర్నే శిరీషా అలియాస్ బర్రెలక్కా ఇండిపెండెంట్ అభ్యర్థిగా ఏన్నికల్లో పోటీ చేస్తున్న విషయం యావత్తు దేశానికి తెలిసిందే. ఏంత చదివిన ప్రభుత్వ ఉద్యోగం రాదంటూ,కనీసం బర్రెలు తెచ్చుకుని పాలు అమ్ముకుంటైనా బ్రతుకుదాం అనే ఆలోచననుంచి ,ఏకంగా ఇండిపెండెంట్ అభ్యర్థిగా ఏన్నికల్లో పోటీ చేసేందుకు ఆరంగేట్రం చేసిన బర్రెలక్కా అలియాస్ కర్నే శిరీషాకు ఓటువేసి, ప్రజాస్వామ్యం-ఓటు విలువను కాపాడుతారా! లేకపోతే తమ ఓటును డబ్బు,మద్యంకు,తాయిలా ప్రలోభాలకులోనై ఆమెను ఓడించి, కొల్లాపూర్ పేరు,ప్రతిష్టలను మంటగలుపుతారా! అనే ప్రశ్న యావత్తు దేశమంతటా వినవస్తోంది. దేశంలో ఇంకా మానవత్వం కొంతమేరకు బతికే ఉందనడానికి సాక్ష్యం బర్రెలక్కా అలియాస్ కర్నే శిరీషాయే.

## ఉచిత విద్యా నిరుద్యోగులకు ఉద్యోగం కల్పిచడమే విద్యార్థుల రాజకీయపార్టీ లక్ష్యం : నర్రా సుఖేందర్ రెడ్డి



రాష్ట్రంలోని విద్యార్థులందరికి ఉచిత విద్యా, నిరుద్యోగులకు ఉద్యోగాలు కల్పిచడం, ఉచిత వైద్యం అందించడమే లక్ష్యంగా విద్యార్థుల రాజకీయ పార్టీ ఏర్పాటు చేసినట్టు ఉప్పల్ నియోజకవర్గం విద్యార్దుల రాజకీయపార్టీ అభ్యర్థి నర్రా సుఖేందర్ రెడ్డి తెలిపారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ విద్యార్థుల, నిరుద్యోగుల సమస్యలు ప్రభుత్వ దృాఎష్టికి తీసుకువచ్చి పరిక్షరామే ధ్యేయంగా రాష్ట్ర వ్యాప్తంగా విద్యార్థుల రాజకీయపార్టీ 65 స్థానాల్లో పోటీ చేస్తున్నమని ఆయన తెలిపారు. తమ పార్టీ అధికారంలో వచ్చిన మోదటి రోజే నుంచే రెండు లక్షల ఆరవై వేల ఉద్యోగాలు, ప్రతి రైతుకు నెలకు మూడు వేల రూపాయల నగదు బదిలీ, రైతులు పండించిన పంటలకు మర్కెట్లో గిట్టుబాటు ధర కల్పిచడం, నిరుద్యోగులకు ఉపాది కోసం పరిశ్రమల స్థాపన వంటి ఎన్నో పధకాలతో విద్యార్థుల రాజకీయపార్టీ ముందుకు వచ్చిందని అన్నారు. అలాగే తనకు ఉప్పల్ నియోజకవర్గంలో విశేష స్పందన వస్తుందని యువత, విద్యార్థులు, నిరుద్యోగులందరు తమవెంటే నడుస్తున్నరని తెలిపారు. విద్యార్ధి, నిరుద్యోగుల సమస్యలు పరిక్షరం అయ్యే వరకు తమ పార్టీ పోరాడుతుందని సుఖేందర్ రెడ్డి తెలిపారు. శుక్రవారం మీర్పేట్ హెచిబి కాలనీ డివిజన్ పరిధిలోని క్రిష్ణనగర్ కాలనీలో పార్టీ నాయకులు, విద్యార్థులతో కలసి ఇంటింటి ప్రచారం నిర్వహించి బ్యాటుర్తుకు ఓటువేయాలని కరారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, యువకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.




అడిక్‌మెట్ వడ్డెరబస్తీ వాసులు ముషీరాబాద్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ముఠాగోపాల్‌కు సంపూర్ణ మద్దతు తెలిపారు. రానున్నది బీఆర్ఎస్ ప్రభుత్వమేనని ఎమ్మెల్యే ముఠాగోపాల్ అన్నారు- **ముషీరాబాద్,మేజర్‌న్యూస్**

## టోలిచౌకిలోని పార్టీ కార్యాలయంలో పాల్గొని ప్రసంగించిన కార్వాన్ ఎమ్మెల్యే కౌసర్‌మోహియుద్దీన్



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః కార్వాన్ ఏమ్మెల్యే కౌసర్‌మోహియుద్దీన్ శుక్రవారం టోలిచౌకిలోని యూసుఫ్ టెక్రీ మసీద్ ప్రాంగణంలోగల నియోజకవర్గం కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏన్నికల్లో పార్టీ నేతలు,బస్తీ సంఘాలవారు,పార్టీ కార్యకర్తలందరు సమిష్టిగాకల్సి,ఏన్నికల్లో కార్వాన్‌లో మజ్లీస్ పార్టీ గెలుపుకు పాటుపడాలని ఆయన కోరారు.

## ఉస్మానియా ఆసుపత్రిలో వరల్డ్ ఆంటీబయోటిక్స్ ఆవేర్‌నెస్ వీక్ ర్యాలీని ప్రారంభించిన డా. బి. నాగేందర్



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః ప్రపంచ యాంటిబయోటిక్స్ అవగాహన వీక్ ర్యాలీని శుక్రవారం ఉస్మానియా ఆసుపత్రి ప్రాంగణంలో ఆసుపత్రి సూపరింటెండెంట్ డా. బి. నాగేందర్ లాంఛనంగా ప్రారంభించారు. ఈ వీక్ ర్యాలీలో ఆసుపత్రి ఆర్.ఎం.ఓ.,మైక్రోబయోలాజీ శాఖ,విద్యార్థులు,పారామెడికల్ సిబ్బంది,ఇతర సిబ్బంది పాల్గొని జెండా పట్టుకుని ర్యాలీ నిర్వహించారు.



విశ్వకర్మ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ట్యాంక్‌బండ్‌పై శ్రీమద్విరాట్‌పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి 415వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. తెలంగాణ సాహిత్య అకాడమీ ఛైర్మెన్ జూలూరుగౌరీశంకర్,తంగెళ్ళపల్లి రమేశ్ యూఎస్ఏ,పొలాస గురుమూర్తి యూకే,విశ్వకమర్మఫౌండేషన్ సభ్యులు-సంకోజు రాఘవేందర్,కన్నెకంటి వెంకటరమణ,చింతోజు మాధవరావు, కొలనూరు శ్రీనివాసాచారి,తాడూరి శ్రీనివాసాచారి,డా.నరేందర్,జితేందర్,రామ్మోహన్ రావు తదితరులు పాల్గొన్నారు. **-ముషీరాబాద్,మేజర్‌న్యూస్**

# కెసిఆర్ ప్రభుత్వం పూర్తిగా అవినీతిమయం

## -టిఆర్ఎస్ బిజెపి రెండు ఒకటే అప్రమత్తంగా ఉండాలి : కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి బండి రమేష్



కూకట్ పల్లి మేజర్ న్యూస్, కెసిఆర్ ప్రభుత్వం అవినీతిమయంలో కూర్కపోయిందని కూకట్ పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి బండి రమేష్ అన్నారు. కూకట్ పల్లి నియోజకవర్గం పతేనగర్ డివిజన్ లో బిఆర్ఎస్ పార్టీ నుండి 80 మంది - రాజు, సూరజ్ ఆధ్వర్యంలో బండి రమేష్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. సందర్భంగా వారికి బండి రమేష్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్త పార్టీలోకి ఆహ్వానించారు.అనంతరం బండి రమేష్ మాట్లాడుతూ కూకట్ పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ ప్రచార పర్వం ఊపందుకుంది అని అన్నారు. కాంగ్రెస్ పార్టీ సంక్షేమ పథకాల మేనిఫెస్టోను, కాంగ్రెస్ పార్టీ అగ్ర నేతలు ప్రకటించిన రైతు డిక్లరేషన్, యూత్ డిక్లరేషన్, 26 కులాల డిక్లరేషన్,ఎస్సీ, ఎస్టీ డిక్లరేషన్ లను ప్రజలకు వివరించడంతో పాటు, సోనియమ్మ ప్రకటించిన ఆరు గ్యారెంటీ పథకాలను ప్రజలకు వివరిస్తూ ముందుకు సాగుతున్నారు. బీఆర్ఎస్ పాలకులు ప్రజా సేవకులు కాదని ప్రజా ద్రోహులని వివరించారు. కాంగ్రెస్ రాజ్యంతోనే పేదల సంక్షేమం సాధ్యమని చెప్పారు. బీఆర్ఎస్ మోసపూరిత వాగ్దానాలను నమ్మవద్దని, ఈసారి ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని బంపర్ మెజారిటీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఇంటింటా తిరుగుతూ కాంగ్రెస్ అధికారంలోకి వస్తే కలిగే ప్రయోజనాల గురించి ప్రజలకు వివరించారు. బీఆర్ఎస్ పాలనలో నియోజకవర్గానికి చేసిందేమీ లేదని విమర్శలు గుప్పించారు. ఏమీ చేయలేని అసమర్థులు మళ్లీ ప్రజలను మోసం చేయడానికి వస్తున్నారని జాగ్రత్తగా ఉండాలని అన్నారు. ప్రజలంతా కాంగ్రెస్ వైపే ఉన్నారని తనను భారీ మెజారిటీతో గెలిపించడం ఖాయమని విశ్వాసం వ్యక్తం చేశారు. మరోవైపు పథకాలతో కూకట్ పల్లి కాంగ్రెస్ జెండా ఎగరవేయడమే లక్ష్యంగా డివిజన్ లోని సీనియర్ నాయకులు ఇంటింటికి తిరుగుతూ ఓటు వేయాలని అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో బత్తుల శివకుమార్ , రమేష్, శ్రీనివాస్ కుమార్, రాహుల్, ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

## రహ్మత్ నగర్‌లో ఎఐఎంఐఎం అభ్యర్థి మహ్మద్ రషీద్ ఫరాజ్ ప్రచారం



హైదరాబాద్ , మేజర్ న్యూస్ ; అన్ని రంగాలలో జూబ్లీహిల్స్ ని అభివృఎద్ధి చేస్తానని ఎఐఎంఐఎం జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే అభ్యర్థి మహ్మద్ రషీద్ ఫరాజ్ పేర్కొన్నారు. ఎఐఎంఐఎం జూబ్లీహిల్స్ ఎమ్మెల్యేఅభ్యర్థి మహ్మద్ రషీద్ ఫరాజ్ ఎన్నికల పాదయాత్ర లో భాగంగా జూబ్లీహిల్స్ నియోజకవర్గం లో రహ్మత్ నగర్ డివిజన్లోని పరిసర కాలనీలు లో ఎన్నికల ఇంచార్జి అన్వర్ సాదత్ సాహబ్ తో కలిసి నిర్వహించారు. కార్యక్రమం లో మాజీ కార్పొరేటర్ నర్సింగ్ రావు, సులేమాన్, ఎఐఎంఐఎం ప్రైమరీ యూనిట్ సభ్యులు, క్రియాశీల సభ్యులు శ్రేయోభిలాషులు హాజరయ్యారు. 30 నవంబర్ 2023న ఎఐఎంఐఎం కి అనుకూలంగా విలువైన ఓటు వేయాలని ఓటర్లకు విజ్ఞప్తి

# పదేండ్లలో గుర్తుకు రాని సొంతూరు ఎన్నికలపుడే గుర్తుకు వచ్చిందా

## -లంబాడ పొలిటికల్ జెఎసి అధ్యక్షుడు మల్లేష్‌నాయక్ -గిరిజన విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షులు శీను నాయక్

వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃపదేండ్ల రాజకీయాల్లో ఎంపిగా కొనసాగిన సమయంలో గుర్తుకు రాని సొంతూరు ప్రస్తుతం జరుగుతున్న ఎన్నికల సందర్భంగానైనా యాష్కికి గుర్తుకు రావడం సంతోషదాయకమని లంబాడి పొలిటికల్ జెఎసి రాష్ట్ర అధ్యక్షుడు మల్లేష్‌నాయక్, గిరిజన విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షులు శీను నాయక్ అన్నారు. పదేండ్లు అధికారంలో ఉండి పార్టీ అధినాయకత్వంలో కీలకంగా ఉండి కూడా సొంత ప్రాంతానికి ఏమీ చేయని వారు ఇపుడు ఏమి చేస్తారని ప్రశ్నించారు. కనీసం ప్రతిపక్షంలో ఉన్నప్పుడైనా నిజామాబాద్ ప్రజల పక్షాన ఏనాడైనా ప్రశ్నించావా అని, పదేండ్లలో ఎప్పుడూ హయత్‌నగర్ సొంతూరు అని, ఎల్బీనగర్ నా సొంత నియోజకవర్గం అని ఎక్కడైనా చెప్పారా అని వారు ప్రశ్నించారు. 2020-21 సంవత్సరంలో ఎల్బీనగర్ నియోజకవర్గంలో భారీ వర్షాల వల్ల వరదలతో ఈ ప్రాంత ప్రజలు అల్లాడుతుంటే ఆనాడు ఎందుకు సొంతూరు గుర్తుకు రాలేన్నారు. నాడు లేని వరుసలు నేడు ఎలా గుర్తుకు వచ్చాయని లేని ప్రేమను నేడు ఎన్నికల సమయంలో గుర్తుకు తెచ్చుకోవడం కేవలం పదువుల కోసమేనని వారు విమర్శించారు. ఓటును నోటు కేసులో ఉన్న రేవంత్‌రెడ్డి కొడంగల్‌లో ఓడిపోతె రాజకీయ సన్యాసం తీసుకుంటాననిచెప్పి మాల్కాజ్‌గిరికి వచ్చి ఎంపిగా గెలిచాడని, గెలిచిన నాటి నుండి ఎల్బీనగర్ నియోజకవర్గానికి ఒక్క రూపాయి కూడా కెటాయించింది లేదని ఇక్కడున్న ప్రజలు కరోనాతో బాధపడినా, వరదలు వచ్చినా ఇబ్బందులు వచ్చినా చూసింది లేదన్నారు, కాంగ్రెస్ నాయకులకు కేవలం



ఎన్నికల సమయంలోనే ప్రజలు గుర్తుకు వస్తాయని వారు విమర్శించారు. ప్రజా సమస్యలు పట్టించుకోకుండా కేవలం పదవుల కోసం స్థానికుల మంటు పోటీ చేస్తున్న కాంగ్రెస్, బిజెపి అభ్యర్థులకు తగిన బుద్ధి చెప్పాలని, నిరంతరం ఎల్బీనగర్ ప్రజల సంక్షేమం కోసం ఈ ప్రాంత అభివృద్ధి కోసం కృషి చేసిన అభివృద్ధి ప్రదాతను మాత్రమే గెలిపించుకోవాల్సిన బాధ్యత ఎల్బీనగర్ ప్రజల పై ఉందని ఈ సందర్భంగా మల్లేష్ నాయక్, శీను నాయక్‌లు విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో లంబాడ హక్కుల పోరాట సమితి ఉపాధ్యక్షులు బన్సలాల్ నాయక్, గజ్జల విద్యార్థి సంఘం రాష్ట్ర కార్యదర్శి మురళినాయక్ పాల్గొన్నారు.

## మెగా క్రిస్మస్ కార్నివాల్ పోస్టర్‌ను ఆవిష్కరించిన ఆర్జీవీ

### యువతుల భద్రత కోసం... మిషన్ భద్రత 2024కు రూపకల్పన



హైదరాబాద్,మేజర్ న్యూస్ : యాపిల్ హోమ్ రియల్ నీడ్ ఇండియా ఫౌండేషన్ డిసెంబర్ 11 ,12 తేదీల్లో నార్సింగిలోని ఓం కన్వెన్షన్ లాన్స్లో మెగా క్రిస్మస్ కార్నివాల్ సీజన్ 2ని రెండు రోజుల పాటు నిర్వహిస్తోంది. చిత్ర నిర్మాత, రచయిత, దర్శకుడు రామ్ గోపాల్ వర్మ (ఆర్జీవీ) శుక్రవారం క్రిస్మస్ కార్నివాల్ పోస్టర్ను ఆవిష్కరించారు. అదే విధంగా మిషన్ భద్రత 2024ని కూడా ఆర్జీవి తో పాటు టెక్స్టైల్ డిజైనర్ లైఫ్ స్టైల్ కన్సల్టెంట్ రవిత మేయర్ తదితరులు యాపిల్ హోమ్ రియల్ నీడ్ ఇండియా ఫౌండేషన్ వ్యవస్థాపకురాలు డాక్టర్ నీలిమ ఆర్య సమక్షంలో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా యాపిల్ హోమ్ రియల్ నీడ్ ఇండియా ఫౌండేషన్ వ్యవస్థాపకురాలు డాక్టర్ నీలిమ ఆర్య మాట్లాడుతూ అంటువ్యాధులు బాహ్య గాయం నుంచి వారిని రక్షించడానికి అమ్మాయిలకు ఇన్నర్ వేర్ చాలా ముఖ్యమైన అంశమనీ, ఎదుగుతున్న వయస్సులో, అంతర్గత దుస్తులు ధరించడం ద్వారా తమను తాము రక్షించుకోవడం కూడా ఒక పరిశుభ్రమైన అలవాటుగా మారుతుందన్నారు. 3 నుంచి 13 సంవత్సరాల మధ్య వయస్సు గల 2 లక్షల మంది ఆడపిల్లలకు ఇన్నర్ వేర్ అందించడానికి తాము మిషన్ భద్రత 2024ని ప్రారంభించామనీ, ఇందుకు గాను నిధుల సేకరణలో క్రిస్మస్ కార్నివాల్ 2023, ఓ భాగమని వెల్లడించారు. ఆకర్షణీయంగా...క్రిస్మస్ కార్నివాల్...శాంటా ఫోటో బూత్, క్రిస్మస్ విలేజ్, షాపింగ్ ఫుడ్ స్టాల్స్, గేమ్లు, లైవ్ మ్యూజిక్ బ్యాండ్లు, స్టాండప్ కామెడీ ల నేపథ్యంలో ప్రముఖుల సందర్శనతో ఈ కార్నివాల్ ఆకట్టుకుంటుంది. చివరి రోజైన 12వ తేదీన జరిగే సాంప్రదాయ కేక్ మిక్స్ వేడుక హైలైట్గా నిలుస్తుంది. పలు ఈవెంట్లతో హాలీవుడ్ స్టైల్ న్యూయార్క్ క్రిస్మస్ అనుభూతిని కార్నివాల్ అందిస్తుంది. అతిథుల కోసం పసందైన విందు సొగసైన నృఎత్యాలు. ప్రముఖ డీజె పాన్ ఇండియా స్టాండ్అప్ కమెడియన్ రోహిత్ స్వైన్తో పాటుగా హైదరాబాద్ టాప్ బ్యాండ్లు జామర్స్ డెక్కన్ ప్రాజెక్టు సందడి చేయనున్నారు.

## ప్రపంచ తెలుగు సాహిత్య - కళా ఉత్సవాలు



కర్మన్ ఘాట్, మేజర్ న్యూస్ : అంతర్జాతీయ ప్రమాణాల సంస్థ (ఐ.ఎస్.ఓ) గుర్తింపు పొందిన అంతర్జాతీయ సాహిత్య, సాంస్కృఎతిక, సామాజికసేవా సంస్థ శ్రీశ్రీ కళావేదిక ఆధ్వర్యంలో శ్రీశ్రీ కళావేదిక చైర్మన్ కత్తిమండ ప్రతాప్ సారధ్యంలో 2023 డిసెంబర్ 16,17 తేదీలలో పశ్చిమగోదావరిజిల్లా, తాడేపల్లిగూడెం నందు - బుద్ధాల కన్వెన్షన్ హాలులో 24 గంటలపాటు నాన్స్టాప్ నిర్వహించే ప్రపంచ తెలుగు సాహిత్య కళా ఉత్సవాలు కార్యక్రమ నిర్వహణ ప్రధాన కమిటీలో మిమ్ములను నియమిస్తున్నామని తెలియచేయడానికి సంతోషిస్తున్నాము. ప్రపంచ తెలుగు కవిత్వం, సాహిత్యం మరియు కళారంగం చరిత్రలో ఈ కార్యక్రమం పలు వరల్డ్ రికార్డ్లను కైవసం చేసుకోనుంది. ఈ బృఎహత్తర సాహిత్య, కళాఉత్సవంలో. ఎర్ర సతీష్ (హైదరాబాద్)ప్రోగ్రాం ఆర్గనైజింగ్ డైరెక్టర్,గరిమెళ్ళ రాజేందప్రసాద్ (హైదరాబాద్) -ఆర్గనైజింగ్ ప్రధాన కార్యదర్శి, మాకే బాలార్జున సత్యనారాయణారు (అమలాపురం) -ఆర్గనైజింగ్ కార్యదర్శి,శ్రీహరికోటి (ఏలూరు),గుంటి పిచ్చయ్య గారు (సూర్యాపేట),ఆర్గనైజింగ్ కార్యదర్శి,కల్చరల్ కార్యదర్శికె రామరాతి,కొల్లి రమావతి,పగ్రం కన్వీనర్ - ప్రపంచ తెలుగు సాహిత్య కళాఉత్సవాలు. జాతీయ కన్వీనర్ - శ్రీశ్రీకళావేదిక అంతర్జాతీయ సమన్వయకర్త- శ్రీశ్రీ కళావేదిక విజయవంతం చేయాలని కత్తిమండ ప్రతాప్ కోరారు.

## గోషామహల్ ప్రజల ఆదరణతో బి.ఆర్.ఎస్. పార్టీ జెండాను ఎగురవేసి ఘన విజయం సాధిస్తా- నందకిశోర్ వ్యాస్



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ఃగోషామహల్ నియోజకవర్గంలో ఉత్తరాది ప్రజలు,ఇతర అన్ని వర్గాల ప్రజలు ఏదుర్కొంటున్న సమస్యలన్ని పరిష్కారం కావాలంటే,త్వరలో జరిగే ఏన్నికల్లో బి.ఆర్.ఎస్. పార్టీ గుర్తు అయిన కారు గుర్తుకు తమ విలువైన ఓటువేసి తనను భారీ మెజారిటీతో గెలిపించాలని బి.ఆర్.ఎస్. గోషామహల్ నియోజకవర్గం ఏమ్మెల్యే అభ్యర్థి నందకిశోర్ వ్యాస్ ఇంటింటికివెళ్ళి స్థానికులనుకల్సి అభ్యర్థించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గోషామహల్‌నుంచి ఒక్కసారి తనను నియోజకవర్గం రూపురేఖలు మార్చివేస్తానని,బి.జె.పి.పార్టీకి రెండు సార్లు అవకాశం ఇచ్చిన,నియోజకవర్గంలో సమస్యలు తాండవిస్తున్నాయని,ఒకసారి తనను గెలిపిస్తే, స్థానిక సమస్యలన్ని పరిష్కరించే బాధ్యత తనదేనని ఆయన స్థానికులకు తగిన భరోసా ఇచ్చారు.

## బేగంబజార్ డివిజన్‌లో ఎన్నికల ప్రచారం నిర్వహించిన గోషామహల్ ఎమ్మెల్యే రాజాసింగ్



సిటీబ్యూరో, మేజర్‌న్యూస్ః గోషామహల్ నియోజకవర్గం ఏమ్మెల్యే టి. రాజాసింగ్ బేగంబజార్ డివిజన్‌లో స్థానిక మహిళలతోకల్సి పలు బస్తీల్లో పాదయాత్రచేసి, స్థానికులనుకల్సి వచ్చే ఏన్నికల్లో కమలం పువ్వు గుర్తుకే ఓటువేసి తనను మూడోసారి ఏన్నికల్లో హ్యాట్రిక్ రికార్డును సాధించేందుకు తగినవిధంగా సహకరించాలని ఆయన కోరారు.